ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-8-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 198 పేజీలు: 8 వెల: 6.50



తెరచుకున్న శబరిమలై ఆలయం
గాజా పౌరులకు వీసాలు నిలిపివేసిన యుఎస్
5లో




ఆదివారం న్యూఢిల్లీలో ప్రాజెక్టులు ప్రారంభించి, నిర్మాణ రంగ కార్మికులతో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

## వికసిత్ భారత్‌కు 'ఢిల్లీ' ఒక నమూనా

### రూ. 11వేల కోట్ల ప్రాజెక్టులు ప్రారంభించాం

### దేశంలో మొట్టమొదటి 8 లేన్ల ఎక్స్‌ప్రెస్‌వేలు: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** దేశరాజధాని ప్రాంతం, రాజధాని నగరం చుట్టూ బిజెపి పాలన కొనసాగుతోందని, దీన్ని చూసే కొందరు ఓర్వలేకపోతున్నారని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. బిజెపి భారీ ఎత్తున చేపట్టిన అభివృద్ధిని చూసి వారికి వణుకు ప్రారంభం అయిందన్నారు. మనకే ఢిల్లీ ప్రజల ఆశీర్వాదాలు ఉన్నాయని చూపిస్తుందని కొందరు దీన్ని తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. వారంతా ప్రజలకుదూరంగా ఉన్నారన్నారు. నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లో దాదాపు రూ.11 వేల కోట్ల విలువైన రెండు కీలకమైన జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతికి అంకితం చేశారు. వీటిలో ఢిల్లీ సెక్షన్ లోని ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ 2 ఉన్నాయి. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఢిల్లీ, హర్యానా ముఖ్యమంత్రులు రేఖ గుప్తా, నయాబ్‌సింగ్ సైనీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని ముండ్కాలో రోడ్ షో నిర్వహించారు. ఢిల్లీకి ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ కనెక్టివిటీ లభించనున్నది. >>2

# వర్షపు నీరు రిజర్వాయర్లకు మళ్లింపు

## జలవనరుల సంరక్షణతోనే భూగర్భ జలాల పెంపు

### వచ్చే 10,15 రోజుల్లోగా చెరువులకు, కాల్వలకు, చెక్ డ్యామ్‌లకు మరమ్మత్తులు!: సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఆగస్టు 17, ప్రభాతవార్తప్రతినిధి:** నీటి వనరులను పూర్తి స్థాయిలో సంరక్షించినప్పుడే భూగర్భ జలాలు పెరుగుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. రాష్ట్రంలో సాగు నీటి సంఘాల నిర్వహణపై సిఎం చంద్రబాబు తరచు సంబంధిత శాఖాధికారులతో ఇంటరాక్ట్ అవుతున్నారు,అందులో భాగంగా సమర్ధ నీటి నిర్వహణాంశంపై ముఖ్యమంత్రి పలు ఆదేశాలు జారీ చేస్తున్నారు. సిఎంఒ అందించిన సమాచారాన్ని అనుసరించి. వర్ష కాలంలో పడే నీటిని చెరువుల్లో నింపాలని సిఎం చంద్రబాబు అన్నారు. వెంటనే కాల్వల్లో పూడిక తీయాలన్నారు. పంట కాల్వల నిర్వహణ సరిగా ఉండాలి, వరద నీటి పారుదలకు ఇబ్బంది లేకుండా కాల్వల నిర్వహణ చేపట్టాలి. చెరువులు, కాల్వలను ఏర్పాటు చేసుకోవడం ఎంత ముఖ్యమో.. నిర్వహారణ చేపట్టడమూ అంతే ముఖ్యం. గత ప్రభుత్వంలో కనీసం షట్టర్లు, గేట్ల నిర్వహణ కూడా సరిగా చేయలేదు. కాంట్రాక్టర్లు వాటిని సరి చేయడానికి ముందుకు రాలేదు. అలాంటి పరిస్థితి ఎప్పుడూ ఉండకూడదు. షట్టర్ల రిపేర్లు అనే మాటే ఉండకూడదు. అన్ని చెరువులు, లాకులు, కాల్వలు చెక్ చేసుకోవాలి. అవి సరిగా పని చేస్తున్నాయా లేదా అనేది కూడా చూడాలి. నీటి నిర్వహణపై జిల్లాల వారీగా రేటింగ్స్ ఇస్తాం. ఇరిగేషన్ శాఖలోని ఇంజనీరింగ్ వ్యవస్థను రీఆర్గనైజ్ చేస్తాం." అని చంద్రబాబు స్పష్టం చేశారు.

రాష్ట్రంలో 1000 టిఎంసిలు సర్ఫేస్ వాటర్ ఉండాలి... భూగర్భ జలాలు పెరగాలి. భూమిని జలాశయంగా మార్చుకోవాలి. భూగర్భ జలాలు లేకుంటే.. వేయి అడుగులలోతు నుంచి నీటిని తోడుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. దీని వల్ల మంచినీటి అవసరనాలకు ఉపయోగపడని ఫ్లోరైడ్ నీరు వచ్చే ప్రమాదం ఉంది. అలాగే నీటిని తోడేందుకు ఎక్కువ విద్యుత్ వినియోగం కూడా అవుతుంది. సాగునీటి సంఘాలు భూగర్భ జలాలను పెంచే బాధ్యతనూతీసుకోవాలి. రాష్ట్రంలో మొత్తంగా 40 లక్షల ఎకరాల బోర్ వెల్స్ మీద ఆధారపడ్డాయి. రాష్ట్రంలోని 19 లక్షల బోర్లు ఉంటే.. వాటి కోసం రూ. 8250 కోట్లు విద్యుత్ ఖర్చు పెట్టాల్సి వస్తుంది. భూగర్భజలాలను సమర్ధవంతంగా వినియోగించుకుంటే ఇందులో 50 శాతం ఖర్చును తగ్గించుకోవచ్చు.

వర్షాకాలంలో ముందు భూగర్భ జలాలు మూడు మీటర్ల లోతున అందుబాటులో ఉండాలి. వర్షాకాలం తర్వాత ఎనిమిది మీటర్లకు తగ్గకుండా చూడాలి. ఈ విధంగా నీటిని సమర్ధవంతంగా నిర్వహించుకుంటే కరవు నివారణ అనేదే ఉండదు. సాగు నీటి సంఘాలు అంటే నీటిని తీసుకోవడమే కాదు.. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు వంటి అంశాల పైనా సాగునీటి సంఘాలు బాధ్యత తీసుకోవాలి. నదీ తీర ప్రాంతంలో ఉన్న కొన్ని జిల్లాల్లో భూగర్భ జలాలపై దృష్టి పెట్టడం లేదు. తూర్పు గోదావరి, ఏలూరు, ప్రకాశం వంటి జిల్లాల్లో భూగర్భ జలాలు మరింత పెరగాలి. రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో నీటిని నిల్వ చేసుకోగలిగాం. రిజర్వాయర్లు, బ్యారేజీల్లో మొత్తంగా కలిపి 82.29 శాతం మేర నింపుకోగలిగాం. ఎగువన నుంచి వస్తున్న వరదతో పాటు.. రాష్ట్రంలో పడుతున్న వర్షపు నీటిని సమర్ధంగా రిజర్వాయర్లకు మళ్లించడంలో ప్రభుత్వం విజయవంతమైంది. హంద్రీనీవా ద్వారా రాయలసీమలో ప్రాజెక్టులు నింపాం. ఇకపై వెలుగోడు, ఉత్తరాంధ్ర, గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్టులపై దృష్టి సారిస్తాం. నీటిని ఒడిసిపట్టి ప్రాజెక్టులను ఏ విధంగా నింపామో.. ఇదే విధంగా గ్రామాల్లోని >>2



## కేంద్ర మంత్రులతో నారా లోకేష్ భేటీ

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులపై సంబంధిత కేంద్ర మంత్రులతో చర్చించేందుకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈరోజు రాత్రి ఢిల్లీ వెళ్లనున్నారు. మంత్రి లోకేష్ సోమవారం ఈమేరకు పలువురు కేంద్రమంత్రులతో భేటీ కానున్నారు. రాష్ట్రంలో కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే పలుమార్లు కేంద్ర మంత్రులతో భేటీఅయిన లోకేష్ రాష్ట్ర ప్రయోజనాలకోసం నిరంతరంశ్రమిస్తున్నారు. మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రానికి కొత్త ప్రాజెక్టుల రాకతోపాటు వేగవంతంగా >>2

## నేడు ఢిల్లీకి సిఎం

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు రాత్రికి ఢిల్లీ వెళ్లనున్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంలోని పలు కీలక శాఖలకు చెందిన మంత్రులతో రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై కూడ చర్చించే ఛాన్స్ ఉందని సమాచారం. కాగా, ఈ రోజు జరుగుతున్న బిజెపి పార్లమెంటరీ బోర్డు సమావేశంలోనే ఉపరాష్ట్రపతి అభ్యర్థి పేరును భారతీయ జనతా పార్టీ ఖరారు చేయనుంది. ఆ తర్వాత ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఈ నెల 21వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్డీయే పాలిత రాష్ట్రాల సిఎంలు,ఉప ముఖ్యమంత్రులు, అలాగే కీలక నేతలు హాజరు కానున్నారు. ఇక,ఉప రాష్ట్రపతి అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి ముందుగా 20వ తేదీన ఎన్డీయే నేతల భేటీ జరుగనుంది. ఆ సమావేశంలో కూడ సిఎం చంద్రబాబు పాల్గొననున్నారు.

## రూ. 85 కోట్లతో ఫుడ్ టెస్టింగ్ కేంద్రాలు

### 5 రాష్ట్ర స్థాయి పరీక్షా కేంద్రాలు: మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల ఆరోగ్యదాయక జీవనానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయిలో సుమారు రూ.86 కోట్లతో 5 ఆహార నాణ్యతా పరీక్షా కేంద్రాల్ని సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఆ మేరకు మంత్రి తన కార్యాలయం ద్వారా ఒకప్రకటన విడుదల చేసారు. ఒక్కో కేంద్రం ఏర్పాటుకు సుమారు రూ. 20 కోట్ల వరకు ఖర్చుపెడుతున్నామని చెప్పారు.

ఈ కేంద్రాల్లో సమకూరే అత్యాధునిక యంత్ర పరికరాల ద్వారా ఆహార పదార్థాల నమూనాలను పరీక్షిస్తారని చెప్పారు. వీటిల్లో తిరుమల, విశాఖలలోని ల్యాబొరేటరీ నమూనాల పరీక్షలు మరో నెల రోజుల్లో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ)తో కుదిరిన ఒప్పందం మేరకు ఈ కేంద్రాల ఏర్పాటు జరుగుతోందన్నారు.తిరుమల భక్తుల కోసం ప్రత్యేక రాష్ట్ర స్థాయి ల్యాబొరేటరీ అందుబాటులోకి వస్తుందన్నారు. శ్రీవారి భక్తుల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయంగా తిరుమలలో స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీ ఏర్పాటు పనులు తుది దశకు చేరుకున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. వచ్చే నెలాఖరునాటికి ఈ ల్యాబొరెటరీని వినియోగానికి సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలో కల్తీ నెయ్యి ఘటన వల్ల భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు.

ఈ నేపథ్యంలో తిరుమలలో ప్రత్యేకంగా రాష్ట్ర స్థాయి ల్యాబొరేటరీని ఏర్పాటుచేసేందుకు నిర్ణయం జరిగిందన్నారు. ఎఫ్ఎస్ఎస్ఎఐతో కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి తిరుమలలో ల్యాబొరేటరీ ఏర్పాట్ల పనుల్ని గత ఏప్రిల్ నుంచి ప్రారంభించినట్లు చెప్పారు. తిరుమలలోని పిండి మిల్లు వద్ద అక్కడి అధికారులు అందజేసిన భవనాన్ని (12,000 చదరపు అడుగులు) ల్యాబొరేటరీ ఏర్పాటుకు అనుగుణంగా మారుస్తున్నట్లు తెలిపారు. సుమారు రూ.19 కోట్ల వ్యయం చేసే ఆహార నమూల పరీక్షలు చేసేందుకు గాను యంత్ర పరికరాలను ల్యాబొరెటరీలో సమకూరుస్తున్నామని చెప్పారు. ఈ ల్యాబొరెటరీలో అన్ని రకాల ఆహార పదార్థాల నమూనాలను పరీక్షిస్తారన్నారు. 24 గంటల పాటు ఈ ల్యాబబొరెటరీ పనిచేసేలా అవసరమైన సిబ్బంది అందుబాటులో ఉంటారని వెల్లడించారు. దేశవిదేశాల నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా ఈ కేంద్రం పనిచేస్తుందని మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు ఆహార పదార్థాల నాణ్యతా >>2



## ఉపరాష్ట్రపతి ఎన్డీయే అభ్యర్థిగా సిపి రాధాకృష్ణన్

### ఖరారుచేసిన బిజెపి పార్లమెంటరీ బోర్డు సమావేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** భారత ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీయే పక్షాల తరపున మహారాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్‌ను ఎంపికచేసారు. ఆదివారం జరిగిన బిజెపి పార్లమెంటరీ బోర్డు సమావేశంలో సుదీర్ఘ చర్చల అనంతరం రాధాకృష్ణన్‌పేరును ఖరారు చేసారు. బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా రాధాకృష్ణన్ పేరును అధికారికంగా ప్రకటించారు. 1957 మే 4న జన్మించిన సిపి రాధాకృష్ణన్ తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానంనుంచి రెండుసార్లు బిజెపి తరపున ఎంపిగా ఎన్నికయ్యారు. తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా కూడా పనిచేసారు. 2016 నుంచి 2019వరకూ ఆల్ ఇండియా కాయిర్‌బోర్డు ఛైర్మన్‌గా సేవలందించారు. తమిళనాడు బిజెపి సీనియర్ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. 2023 ఫిబ్రవరి 18 నుంచి జార్ఖండ్ గవర్నర్‌గా బాధ్యతలుచేపట్టారు. గతంలో తెలంగాణతోపాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా ఆయన అదనపు బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా కొనసాగుతున్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎంపికచేసే అధికారాన్ని ఎన్డీయే పక్షాలు ప్రధాని నరేంద్రమోడీ, బిజెపి అధ్యక్షుడు జెపినడ్డాకు అప్పగించిన సంగతి తెలిసిందే. ఈనెల21వ తేదీ నామినేషన్ల దాఖలుకు చివరితేదీ. ఎన్డీయే పదవికి ఎవరెవరు వస్తారా అన్న ఉత్కంఠలో ఇంతకాల నడిచిన అధికార కూటమి సభ్యుల ఉత్కంఠకు తెరపడింది. రేసులో జమ్ముకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా వంటి ప్రముఖులపేర్లు తెరపైకి వచ్చాయి. తెలంగాణ గవర్నర్‌గా పనిచేసిన తమిళిసై సౌందరరాజన్ 2024 మార్చి 18న రాజీనామాచేయడంతో తెలంగాణ గవర్నర్‌గా సిపిరాధాకృష్ణన్ అదనపు బాధ్యతలు చేపట్టారు. ఆసమయంలో పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న సిపిరాధాకృష్ణన్ తెలంగాణ గవర్నర్‌గా కూడాపనిచేసారు. 2024 జూలై 31వరకూ తెలంగాణ గవర్నర్‌గా పనిచేసారు.

2024 ఆగస్టు 6వరకూ పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గాపనిచేసినతర్వాత మహారాష్ట్ర గవర్నర్‌గా నియమితులయ్యారు. ఉపరాష్ట్రపతి ఎంపికలో బిజెపి ఎన్డీయే కూటమి సమతుల్యతను పాటించింది. రాష్ట్రపతి ముర్ము ఒడిశా వాసి కాగా రాధాకృష్ణన్ దక్షిణాది వాసి. కాగా ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక సెప్టెంబరు 9న జరగనున్నది. ఆగస్టు 22వ తేదీతో నామినేషన్ల ఉపసంహారణ గడువు కూడా ముగుస్తుంది. ఇపుడు ఇండియా కూటమి అభ్యర్థి ఎవరన్నది ఆపార్టీ సమిష్టి నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

## ఐటీ కంపెనీలను ఆకర్షించేలా టెక్‌హబ్స్ పాలసీ - ఉత్తర్వులు జారీ

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి ప్రముఖ ఐటీ కంపెనీలను ఆకర్షించేలా ఏపి ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్ హబ్స్ (ఎల్ఐఎఫ్‌టీ) పాలసీ (4.0)ని ప్రకటిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఫార్చ్యూన్-500,ఫార్చ్యూన్-500 యూరప్,ఫార్చ్యూన్ గ్లోబల్-500,ఫార్చూ ్యన్-1,000,ఫోర్బ్స్ గ్లోబల్-2000లో గత మూడేళ్ళలో ర్యాంకింగ్ పొందిన సంస్థలు ఐటి, ఐటిఇఎస్,గ్లోబల్ కేపబుల్ సెంటర్స్(జిసిసిల) ఏర్పాటుకు రాయితీతో భూములు కేటాయిస్తారు. ఒక బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ ఉండాలనే నిబంధన విధించారు. వీటికి రాష్ట్రంలో ఎక్కడైనా నామ మాత్ర ధరకింద ఎకరా 99 పైసలకు కేటాయిస్తారు. ఐటి,ఐటిఇఎస్‌లు ఏర్పాటు చేయాలనుకునే సంస్థలు మూడేళ్లలో కనీసం 3వేల మందికి ఉపాధి కల్పించాలని పాలసీలో పేర్కొన్నారు.



## 22న త్రైపాక్షిక భేటీ

### ఒకే వేదికపైకి పుతిన్, ట్రంప్, జెలెన్‌స్కీ

**వాషింగ్టన్, ఆగస్టు 17:** ఉక్రెయిన్‌లో యుద్ధానికి ముగింపు పలికే అంశంపై చర్చించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇటీవల అలాస్కాలో భేటీ అయ్యారు. అనంతరం త్రైపాక్షిక సమావేశం గురించి ట్రంప్, జెలెన్‌స్కీ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురు అధ్యక్షుల మధ్య త్రైపాక్షిక సమావేశం ఆగస్టు 22న ఏర్పాటు చేయాలని ట్రంప్ యోచిస్తున్నట్లు ట్రూత్‌లో పోస్టుచేసారు. పుతిన్‌తో సమావేశం అనంతరం ఈ విషయాన్ని ట్రంప్ యూరోపియన్ యూనియన్ నాయకులతో చెప్పినట్లు సమాచారం. >>2

## కూంబింగ్ టీమ్ అదుపులో మావోయిస్టు

### కూంబింగ్ బలగాలపై కాల్పులకు ప్రయత్నించిన మావోయిస్టు అరెస్ట్

### 303 తుపాకీ,9ఎంఎం పిస్తోల్, సామాగ్రి స్వాధీనం: ఎస్పీ అమిత్ బర్దర్



ఆదివారం మీడియాతో ఎస్పీ అమిత్ బర్దర్

**పాడేరు, ఆగస్ట్ 17, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం కిల్లంకోట పంచాయతీ, చింతగుప్ప పరిసర ప్రాంతాల్లో శనివారం కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీస్‌బలగాలపై మావోయిస్టులు కాల్పులు జరిపేందుకు ప్రయత్నించి నఘటన ప్రదేశం నుండి తప్పించుకొని కొంతమంది మావోయిస్టులు పారిపోయే ప్రయత్నించగా అందులో ఒక మావోయిస్టును అదుపులోకి తీసుకుని ఆ మావోయిస్టు వద్ద లభ్యమైన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు.ఆదివారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వివరాలను వెల్లడించారు. అల్లూరి జిల్లా జి.మాడుగుల మండలం కిల్లంకోట పంచాయతీ, చింతగుప్ప పరిసర ప్రాంతాల్లో కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసు బలగాలపై మావోయిస్టులు కాల్పులు జరిపేందుకు ప్రయత్నించి అక్కడ నుండి తప్పించుకొని పారిపోయే ప్రయత్నంలో బలగాలు చాకచక్యంగా ఒక మావోయిస్టును అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

పోలీస్ బలగాలు అదుపులోకి తీసుకున్న మావోయిస్టు ఒడిశా రాష్ట్రంకోరాపుట్ జిల్లా భాలియాపుట్టు గ్రామానికి చెందిన చైతో (ఆలియాస్ నరేష్, సంతు) గుర్తించినట్టు ఎస్పీ తెలిపారు. మావోయిస్టు చైతో (ఆలియాస్ నరేష్, సంతు) 2011లో జననాట్య మండలి బృందంలో నరేష్ విప్లవాలకు ఆకర్షితుడై 15 సంవత్సరాలకే మావోయిస్టు పార్టీ సభ్యత్వం పొందాడన్నారు. మావోయిస్టు దళంలో చేరి 2017లో కట్ ఆఫ్ బోయిపరిగూడ మావోయిస్టు దళ కమెండర్‌గా బాధ్యతలు చేపట్టిన నరేష్ ప్రస్తుతం డిసిఎం మెంబర్ మరియు పెదబయలు కోరుకొండ ఏరియా కమిటీ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టి మావోయిస్టు కార్యకలాపాలు చేస్తున్నాడని మావోయిస్టు చైతో 8 ఎన్కౌంటర్లో పాల్గొన్నాడని ఎస్పీపేర్కొన్నారు. అదుపులో తీసుకున్న మావోయిస్టు చైతో వద్ద 9 ఎమ్ఎమ్ పిస్టల్,9 ఎమ్ఎమ్ లైవ్ అమ్మునిషన్ 04,303 రైఫిల్‌మ్యాగజైన్, 01,303 >>2

## 'ఉగ్ర' గ్రూపు సభ్యుడి అరెస్టు

### జిల్లా ఎస్‌పి వి.రత్న



**శ్రీ సత్య సాయి జిల్లా, ఆగస్టు 17, ప్రభాతవార్త ప్రతినిధి :** నిషేధిత ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న వాట్సాప్ గ్రూపుల్లో చురుకుగా పాల్గొని, జిహాదీ సిద్ధాంతాలకు సంబంధించిన ప్రచార పుస్తకాలను ఉంచుకున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న తెలియజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం ఎస్పీ మీడియా సమావేశంలో ధర్మవరం ఇంచార్జ్ డిఎస్పీ నరసింగప్పతో కలిసి ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్‌కు రాబడిన సమాచారం మేరకు ఈనెల 16వ తేదీన ఉదయం 05:00 గంటలకు, ధర్మవరం ఇంచార్జి డిఎస్‌పి ఎ.నరసింగప్ప, స్థానిక పోలీస్ >>2

## పోలీసులపై గంజాయి స్మగ్లర్ దాడి

### రెండు రౌండ్లు కాల్పులు జరిపిన సిఐ

### భయంతో లొంగిపోయిన స్మగ్లర్



ఆదివారం మీడియాకు వివరాలు అందజేస్తున్న ఈగల్ టీం ఐజి ఆర్‌కె రవికృష్ణ

**నెల్లూరు క్రైం, ఆగస్టు 17, ప్రభాతవార్త:** గంజాయి స్మగ్లర్లు రోజురోజుకీ బరితెగిస్తున్నారు. గతంలో నెల్లూరు పరిధిలో జాతీయ రహదారిపై గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న వాహనాన్ని అడ్డుకున్న డిఎస్పీని వాహనంతో గుద్ది తప్పించుకునే ప్రయత్నం చేసిన ఘటన మరువక ముందే మరోసారి అదే స్థాయిలో స్మగ్లర్లు బరితెగించారు. అయితే స్థానిక సిఐ సాంబశివరావు తక్షణమే స్పందించి ఫైరింగ్ చేపట్టడంతో స్మగ్లర్‌చేతులు పైకెత్తి పోలీసులకు సరెండర్ కావడంతప్ప మరోగత్యంతరం లేకపోయింది. ఈ సంఘటనకు సంబం >>2



బీహార్‌లోని ససారాంలో ఆదివారం జరిగిన ఓటర్ అధికార్ యాత్రలో ప్రసంగిస్తున్న రాహుల్ గాంధీ

# ఫుడ్ టెస్టింగ్ కేంద్రాలు

>> పరీక్షల నిమిత్తం పొరుగు రాష్ట్రాలకు నమూనాలు పంపిస్తున్నారన్నారు. సిబ్బందికి నమూనాల పరీక్షలపై ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. తిరుమల ఆహార పదార్థాల తయారీకి దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చే నిత్యావసర వస్తువులు(పాలు, పెరుగు వగైరా) నమూనాలను ఈ కేంద్రంలో పరీక్షించి నాణ్యత ఉన్నట్లు నిర్ధారణ జరిగిన తర్వాతే వాటిని వినియోగిస్తారని చెప్పారు. విశాఖపట్నంలోని రాష్ట్ర స్థాయి ఫుడ్ ల్యాబొరేటరీ కూడా వచ్చే నెలలో ప్రారంభం కానుందని, ఇందులో అవసరమైన అన్ని రకాల యంత్రపరికరాల్ని అందుబాటులోకి తీసుకొచ్చే పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. గుంటూరు జీజీహెచ్‌లో అలాగే తిరుపతిలో రాష్ట్ర స్థాయి ఫుడ్ ల్యాబొరేటరీలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. కర్నూలులో ఇప్పటికే ప్రాంతీయ ఫుడ్ ల్యాబొరేటరీ ఉందన్నారు. దీని స్థాయిని పెంచి కొత్తగా భవనాన్ని నిర్మిస్తామని చెప్పారు. దీనికోసం స్థలాన్వేషణ జరుగుతోందన్నారు. ఈ ప్రక్రియ పూర్తయితే కాంట్రాక్టర్లు పనులు మొదలు పెడతారని చెప్పారు. ఒంగోలు, ఏలూరులో ఉన్న పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీలను ఉన్నతీకరిస్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ఇప్పటికే నడుస్తున్న ల్యాబుల్లో సుమారు రూ.13 కోట్ల వ్యయంతో అత్యాధునిక పరికరాల్ని సమకూరుస్తున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించి పరికరాల కొనుగోలుకు పర్చేజింగ్ ఆర్డర్ కూడా ఇచ్చామని మంత్రి చెప్పారు.



జర్మనీ రాజధాని బెర్లిన్‌లో ఆదివారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించిన ప్రవాస భారతీయులు

# 22న త్రైపాక్షిక భేటీ

>> ఇదిలా ఉంటే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సోమవారం ట్రంప్‌తో భేటీ కానున్నారు. ఈ సమావేశానికి యూరోపియన్ దేశాల నాయకులను కూడా ట్రంప్ ఆహ్వానించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ మాట్లాడుతూ.. ట్రంప్, జెలెన్‌స్కీల మధ్య సోమవారం సమావేశం జరుగుతుందని, ఆ తర్వాత ముగ్గురు నేతల మధ్య త్రైపాక్షిక సమావేశం జరిగే అవకాశం ఉందని అన్నారు. యుద్ధం ముగింపుపై సోమవారం కీలక ప్రకటన వెలువడుతుందని భావిస్తున్నట్లు చెప్పారు. కాగా ఉక్రెయిన్‌తో యుద్ధం గురించి ఇటీవల అలాస్కా వేదికగా ట్రంప్, పుతిన్‌లు భేటీ అయ్యి రెండున్నర గంటలకుపైగా చర్చించారు. అయినప్పటికీ ఎలాంటి ఒప్పందానికి రాలేదు. అయితే చర్చలు సానుకూలంగా జరిగాయని సమావేశం అనంతరం ఇరువురు నేతలు ప్రకటించారు. ట్రంప్ మాట్లాడుతూ.. ఒప్పందంపై నిర్ణయం జెలెన్‌స్కీ చేతుల్లోనే ఉందన్నారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు తనతో ఫోన్‌లో మాట్లాడినట్లు ఉక్రెయిన్ అధినేత తెలిపారు. త్రైపాక్షిక సమావేశంపై ట్రంప్ చేసిన ప్రతిపాదనకు తాను మద్దతిస్తున్నట్లు జెలెన్‌స్కీ వెల్లడించారు. కీలక అంశాలపై చర్చించుకోవడానికి అది మంచి వేదిక అవుతుందన్నారు. పరిస్థితులను చక్కదిద్దే బలం అమెరికాకు ఉందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. శాంతి ఒప్పందంపై ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలుస్తున్న యూరోపియన్ నాయకులకు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలిపారు. అయితే సోమవారం ట్రంప్, జెలెన్‌స్కీ సమావేశం నేపథ్యంలో ఐరోపా నేతలు అప్రమత్తమయ్యారు. గతంలో అమెరికా అధ్యక్షుడితో సమావేశమైన జెలెన్‌స్కీకి చేదు అనుభవం ఎదురైన విషయం తెలిసిందే. అలాంటి ఘటన పునరావృతం కాకుండా ఉండేందుకు ట్రంప్‌తో స్నేహపూర్వకంగా మెలిగే ఫిన్‌లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌ను, ఇతరులను ఉక్రెయిన్ అధ్యక్షుడికి సాయంగా వాషింగ్టన్‌కు పంపుతున్నట్లు యూరప్ దౌత్యవేత్తలు తెలిపారు. ఇరువురి మధ్య ఘర్షణ పునరావృతం కాకుండా చర్చలు సజావుగా జరిగేలా వారు చూసుకోనున్నట్లు సమాచారం. నాటో సెక్రెటరీ జనరల్ కూడా ఈ సమావేశంలో పాల్గొనే అవకాశం ఉందని ఉక్రెయిన్ వర్గాలు చెపుతున్నాయి.

# నారా లోకేష్ భేటీ

>> అనుమతులు మంజూరవుతున్నాయి. దేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు దీటుగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపేందుకు లోకేష్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. రేపటి పర్యటనలో రాష్ట్రానికి ఇటీవల సెమీకండక్టర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలుపుతారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర రోడ్డు రవాణా, రహదార్ల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి, ఓడరేవులు, జలరవాణాశాఖ మంత్రి సర్బానంద్ సోనోవాల్, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్‌గోయల్, విదేశాంగ మంత్రి జైశంకర్‌తో మంత్రి లోకేష్ సమావేశమవుతారు. ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వంతరఫున వివిధ ప్రతిపాదనలను కేంద్రమంత్రులకు అందజేస్తారు.

# రిజర్వాయర్లకు మళ్లింపు

>> చెరువులను కూడా నీటితో నింపుకోవాలి. సాగు నీటి కాల్వలను, పంట కాల్వలను పరిరక్షించుకోవాలి. చెరువులు, కాల్వలను పరిరక్షించే పనుల్లో సాగు నీటి సంఘాలు భాగస్వామ్యం కావాలి. రైతుల భాగస్వామ్యం కోసమే సాగునీటి సంఘాలు పెట్టాం. కృష్ణా, గోదావరి నదుల్లో పెద్ద ఎత్తున నీరు సముద్రంలోకి వెళ్లింది. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నా.. వరదలు వస్తున్నా.. కొన్ని ప్రాంతాల్లో ఇంకా వర్షాభావ పరిస్థితులున్నాయి. రాష్ట్రంలో 17 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఈ పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టునూ ఒడిసి పట్టుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి నీరు చేరేలా చూడాలి. ప్రతి ఎకరాకు నీరు అందించేలా నీటి నిర్వహణ చేసుకోవాలి. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పూర్తిగా నింపుకోవాలి. రాష్ట్రంలో మొత్తంగా 38 వేల మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా భారీ ఎత్తున నీటిని నిల్వ చేసుకోవచ్చు. రైతుల కోసం, నీటి నిర్వహణ, పరిరక్షణ కోసం సాగునీటి సంఘాల వ్యవస్థను ఏర్పాటు చేశాం. దీన్ని అదే స్ఫూర్తితో సాగునీటి సంఘాలు పని చేయాలి." అని సూచించారు. రాష్ట్రంలో చెరువులు, కాల్వలు, చెక్ డ్యాముల పరిస్థితిని సాగు నీటి సంఘాలు పరిశీలించాలి. సాగునీటి సంఘాలకు ఆయకట్టు ప్రాంతాలే కాకుండా.. క్యాచ్మెంట్ ఏరియా బాధ్యతలను అప్పగిస్తాం. నీటి వనరుల సంరక్షణ నిమిత్తం ఏమైనా చర్యలు తీసుకోవాల్సి వస్తే.. అధికారులతో సమన్వయం చేసుకోవాలి. వచ్చే 10 15 రోజుల్లోగా చెరువలకు, కాల్వలకు,చెక్ డ్యాములకు మరమ్మత్తులు చేయాల్సి వస్తే త్వరితగతిన పూర్తి చేయాలి అని సూచించారు.

# 'మిగులు' వాటాలు తేలాకే కొత్త ప్రాజెక్టులు

## బనకచర్ల ప్రాజెక్టుపై తేల్చాల్సింది కేంద్రమే!

## తెలంగాణ డి.సిఎం భట్టి విక్రమార్క



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు17:** గోదావరినదిపైఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించాలనుకుంటున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. మిగులు జలాల్లో తెలుగు రాష్ట్రాల వాటాలు తేలిన తర్వాతే గోదావరిపై ఎలాంటి కొత్త ప్రాజెక్టులు నిర్మించినా అది చట్టబద్ధంగా, న్యాయంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నీటి వాటాలను నిర్ధారించాల్సిన పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. ఆదివారం 'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖపట్నంకు వెళ్లిన భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించారు. నదీ జలాల కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. మా రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తయి, నీటి కేటాయింపులు జరిగిన తర్వాతే మిగులు జలాల అంశంపై ఒక స్పష్టత వస్తుందని ఆయన వివరించారు. రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం, ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్, దేవాదుల వంటి గోదావరిపై మేం చేపట్టిన ప్రాజెక్టులు పూర్తికాలేదు. మా ప్రాజెక్టుల నిర్మాణం తర్వాత వాటాలుతేల్చి మిగిలిన వాటిని సమృద్ధిగా వాడుకోవచ్చునని చెప్పారు. మా అవసరాలు తీరకుండా దిగువ ప్రాజెక్టులు నిర్మాణం జరిగితే ఆ తర్వాత కేటాయింపులు సమస్యలు ఎక్కువవుతాయి. సముద్రంలోకి వెళ్లే జలాల అని మాట్లాడటం అర్థం చేసుకోలేని అమాయకులు ఎవరు లేరు అని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పటిష్టంగా ఉంది. అసంతృప్తి అనేది కొందరు ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు, రేవంత్,రాహుల్ హాట్‌లైన్‌పై జగన్ వ్యాఖ్యలు వ్యక్తిగతమైన రాజకీయ ఆరోపణ, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి గా పార్టీ విధానాలు విశాలమైన ప్రయోజనాలతో ఉంటాయి తప్ప సంకుచితమైన మనస్తత్వంతో ఉండవు అని తెలిపారు. కాగా, ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును గట్టిగా సమర్థించారు. పోలవరం నుంచి వృథాగా సముద్రంలోకి పోయే గోదావరి వరద నీటిని బనకచర్లకు తరలించి రాయలసీమను అభివృద్ధి చేయాలనేది తమ లక్ష్యమని చెప్పారు. దిగువ రాష్ట్రంగా వరదల వల్ల తాము నష్టపోతున్నామని, అలాంటి వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరాలు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుతో ఏ రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం జరగదని భరోసా ఇచ్చారు.

# సభ్యుడి అరెస్టు

>> సిబ్బందితో కలిసి డి.నెం.20/511 వద్ద గల ఇంటిని రైడ్‌సెర్చ్, తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో కొత్వాల్ నూర్ మహమ్మద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలియజేశారు. అతను పాకిస్థాన్‌లోని బ్యాన్ చేసిన ఉగ్రవాద సంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్న అనేక వాట్సాప్ గ్రూపుల్లో సభ్యత్వం కలిగి ఉన్నట్లు అంగీకరించడం జరిగిందన్నారు. ఈ గ్రూపుల్లో ఉగ్రవాద భావజాలం, దేశ వ్యతిరేక ప్రచారం, జిహాదీ ప్రేరేపణ జరుగుతున్నట్లు వెల్లడైందన్నారు. అతని వద్దనుండి ఒక మొబైల్ ఫోన్, జిహాదీ భావజాలం, ఉగ్రవాద సంస్థల ప్రచారం ఉన్న నిషేధిత సాహిత్యం గల ఒక పుస్తకాన్ని స్వాదీనంలోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు ధర్మవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్.170/2025 అండర్ సెక్షన్ 152, 196 (1)(ఏ), 196 (2) ఆర్/డబ్ల్యూ 3(5) బి.ఎన్.ఎస్ మరియు సెక్షన్ 13, 38, 39 అన్ లా ఫుల్ ఆక్టివిటీ (ప్రివెన్షన్)యాక్ట్ 1967 ప్రకారం నమోదు చేసి, ముద్దాయిని అరెస్ట్ చేసి కదిరి కోర్టులో హాజరపరచగా జడ్జి 14 రోజులు రిమాండుకు ఆదేశించడంతో కడప సెంట్రల్ జైలుకు ముద్దాయిని తరలించడం జరిగిందన్నారు.

# గంజాయి స్మగ్లర్ దాడి

>> ధించిన వివరాలను ఈగల్ టీం ఐజి ఆర్‌కే. రవికృష్ణ ఆదివారం నెల్లూరు నగర శివార్లలో సంఘటన జరిగిన ప్రదేశంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు.. గంజాయిని సమూలంగా నిర్మూలించాలనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం మేరకు ఎక్కడికక్కడ గంజాయి స్మగ్లర్ల పై ఈగల్ టీంతో పాటు స్థానిక పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ క్రమంలో తూర్పుగోదావరి జిల్లా నుండి నెల్లూరులోని గంజాయి విక్రేతలకు గంజాయిని అందించేందుకు కొందరు కారులో బయలుదేరి వస్తున్నట్లు సమాచారం అందడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాలాజీ నగర్ సిఐ సాంబశివరావు, స్టేషన్ సిబ్బందితోపాటు ఈగల్ టీం సిబ్బందితో జాతీయ రహదారి పెన్నా వంతెన వద్ద నిఘా ఉంచారు. మారుతి స్విఫ్ట్ కారులో స్మగ్లర్ రావడాన్ని గమనించి కారును సిఐ తన సిబ్బందితో కలిసి వెంబడించారు. స్థానిక ఎస్విజిఎస్ కళాశాల సమీపంలో ఉన్న అమ్మకం దారులకు గంజాయిని స్మగ్లర్ అందించే క్రమంలో సిఐ తమ వాహనాన్ని స్మగ్లర్ వాహనానికి అడ్డుగా పెట్టే ప్రయత్నం చేశారు. ఒక్కసారిగా పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో దిక్కుతోచని స్మగ్లర్ తన వాహనంతో పోలీసు వాహనాన్ని గుద్దడంతోపాటు అడ్డువచ్చిన కానిస్టేబుల్‌ని కూడా తొక్కించే ప్రయత్నంచేశారు. అతన్ని నియంత్రించే ప్రయత్నం చేసిన కానిస్టేబుల్ ఫిరోజ్ కు ఈ సంఘటనలో ఈ గాయాలయ్యాయి. వెంటనే తేరుకున్న సిఐ తన సర్వీసు పిస్టల్‌తో రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. దీంతో భయాందోళనకు గురైన స్మగ్లర్ పోలీసులకు లొంగిపోయాడు. రాజమండ్రి ప్రాంతానికి చెందిన బీరక ప్రకాష్ అలియాస్ సూర్యప్రకాష్ గత కొన్ని ఏళ్లుగా గంజాయి స్మగ్లింగ్ చేయడమే వృత్తిగా పెట్టుకున్నాడు. పలుసార్లు జైలుకు వెళ్లినప్పటికీ అతని ప్రవర్తనలో ఎటువంటి మార్పు లేదు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి నెల్లూరు జిల్లాలోని పలు స్టేషన్లలో అతనిపై కేసులు నమోదై ఉన్నాయి. ఈ క్రమంలోనే ఆదివారం కూడా స్మగ్లింగ్ చేస్తూ బాలాజీ నగర్ పోలీసులకు చిక్కాడు. ముద్దాయి వద్ద నుండి 22 కిలోల గంజాయి, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. గాయపడిన కానిస్టేబుల్‌ను చికిత్సనిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.స్మగ్లర్‌ను పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన డిఎస్పీ సింధు ప్రియ, సిఐ సాంబశివరావు, ఇతర సిబ్బందిని ఈగల్‌టీం ఐజి రవికృష్ణ, జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ అభినందించారు.

# షిండే పాల్గొన్న వేడుకలో కుప్పకూలిన వేదిక

**థాణె, ఆగస్టు 17:** శ్రీకృష్ణుడి జన్మదినం సందర్భంగా మహారాష్ట్రలో దహి హాండి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం జన్మాష్టమి సందర్భంగా మహారాష్ట్రలోని అనేక ప్రాంతాల్లో ఈ సంప్రదాయ వేడుకలు జోరుగా జరిగాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే థానే సహా ఇతర ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. కానీ, గన్సోలిలో జరిగిన ఒక ఈవెంట్‌లో ఊహించని సంఘటన ఒకటి జరిగింది. షిండే వేదికపై నుంచి దిగుతుండగా, ఉత్సాహంతో ఉన్న కార్యకర్తలు ఒక్కసారిగా వేదికపైకి ఎక్కారు. దీంతో అధిక బరువు వల్ల వేదిక అకస్మాత్తుగా కూలిపోయింది. ఆ క్షణంలో అక్కడ ఉన్న జనం మధ్య గందరగోళం నెలకొంది. అయితే, షిండేని వెంటనే సురక్షిత ప్రదేశానికి తీసుకెళ్లారు. ఈ సంఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. ఈ ఘటనకు సంబంధించిన చిత్రాలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ముంబై, థానేలలో జరిగిన అనేక దహిహాండి ఈవెంట్‌లలో పాల్గొన్నారు. వీరిద్దరూ తమ శ్రీ ఖాతాల్లో ఈ వేడుకలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను షేర్ చేశారు. ఈ ఉత్సవాల్లో యువత ఉత్సాహంతో పాల్గొన్నారు. షిండే, థానేలోని మాజీ శివసేన ఎమ్మెల్యే రవీంద్ర ఫటక్ నేతృత్వంలో సంకల్ప్ ప్రతిష్ఠాన్ ఆధ్వర్యంలో జరిగిన ఒక ప్రతిష్ఠాత్మక దహిహాండి వేడుకలో పాల్గొన్నారు.

# వికసిత్ భారత్‌కు 'ఢిల్లీ' ఒక నమూనా

>> కొత్త ఎక్స్‌ప్రెస్‌వే నుంచి ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందనున్నది. ఈ సందర్భంగా బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ ఈ రోడ్ల ప్రయాణాన్ని సులభతరం చేయడంతో పాటు ఎన్‌సీఆర్ అభివృద్ధికి కొత్త ఊపునిస్తాయని పేర్కొన్నారు. ఎక్స్‌ప్రెస్‌వే పేరు ద్వారక అని ఈ కార్యక్రమం జరుగుతున్న ప్రదేశం రోహిణి అని, జన్మాష్టమి ఆనందం అని, యాదృచ్ఛికంగా ద్వారకాధీశ భూమి నుంచి వచ్చానని మోడీ పేర్కొన్నారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నేడు దేశ రాజధాని ఢిల్లీ దేశంలో జరుగుతున్న అభివృద్ధి విప్లవాన్ని చూస్తోంది. కొద్దిసేపటి క్రితం ఢిల్లీ ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్‌తో అనుసంధానంతో ఢిల్లీ, గురుగ్రామ్, ఎన్‌సీఆర్ ప్రజల సౌకర్యాన్ని పెంచుతుందని.. ప్రతి ఒక్కరి సమయం ఆదా అవుతుందన్నారు. మన వ్యాపారులు, వ్యాపారవేత్తలు, రైతులు ప్రత్యేక ప్రయోజనాలను పొందబోతుందన్నారు. ప్రపంచం భారతదేశాన్ని చూసినప్పుడు.. మూల్యాంకనం చేసిన సమయంలో మొదటి దృష్టి మన రాజధాని ఢిల్లీపై పడుతుందన్నారు. మనం ఢిల్లీని అభివృద్ధి నమూనాగా మార్చాలని పిలుపునిచ్చారు. ఢిల్లీని గొప్ప నగరంగా మార్చడానికి మనం చేపట్టిన పని నిరంతరం కొనసాగుతోందన్నారు. నేటికీ మనమందరం దీనికి సాక్షులమని.. అది ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ అయినా ఈ రెండు రోడ్లు అద్భుతంగా నిర్మించినట్లు పేర్కొన్నారు. పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే తర్వాత ఇప్పుడు అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ ఢిల్లీకి చాలా సహాయపడుతుందన్నారు. అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్‌కు మరో ప్రత్యేకత ఉందని ఇది ఢిల్లీని చెత్త నుంచి విముక్తి చేయడంలో సహాయపడుతుందన్నారు. అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్‌ను తయారు చేయడంలో లక్షల టన్నుల చెత్తను ఉపయోగించారని వ్యర్థ పదార్థాలను రోడ్డు తయారీలో ఉపయోగించారన్నారు. రేఖ గుప్తా నాయకత్వంలోని ఢిల్లీ బిజెపి ప్రభుత్వం యమునను శుభ్రపరిచే పనిలో నిరంతరం నిమగ్నమై ఉండడంపై సంతోషంగా ఉన్నానని ప్రధాని మోదీ అన్నారు. ఈ సమయంలో యమునా నది నుంచి 16 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించారని ఢిల్లీలో చాలా తక్కువ సమయంలో 650 దేవి ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభమయ్యాయన్నారు. భవిష్యత్తులో ఈ ఎలక్ట్రిక్ బస్సులు సుమారు 2వేల సంఖ్యను దాటుతాయని,. గ్రీన్ ఢిల్లీ - క్లీన్ ఢిల్లీ మంత్రాన్ని మరింత బలపరుస్తుందన్నారు. దేశంలోనే మొదటి ఎనిమిది లైన్ల అర్బన్ ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్‌వే అయిన ఈ ప్రాజెక్టు ఢిల్లీగురుగ్రామ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. 10.1 కిలోమీటర్ల మార్గాన్ని రూ.5,360 కోట్లతో నిర్మించారు.

ఈ మార్గం యశోభూమి, ఢిల్లీ మెట్రో బ్లూ, ఆరెంజ్ లైన్లకు, రాబోయే బిజ్వాసన్ రైల్వే స్టేషన్‌కు అనుసంధానిస్తుంది. గతేడాది మార్చిలో ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేలోని 19 కిలోమీటర్ల హర్యానా విభాగాన్ని ప్రధాని ప్రారంభించారు. తాజాగా ఢిల్లీ విభాగం సైతం అందుబాటులోకి వచ్చింది. దాంతో గురుగ్రామ్ నుంచి ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు కేవలం 20 నిమిషాల్లో చేసే అవకాశం ఉంటుంది. ఇక రూ.5,580 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు ఢిల్లీకి మూడో రింగ్ రోడ్‌గా పని చేయనున్నది. ఢిల్లీ, సోనిపట్, బహదూర్‌గఢ్ వంటి నగరాలను కలుపుతోంది. అలీపూర్ నుంచి డిచాన్ కలాన్ వరకు నిర్మించారు. నిర్మాణానికి ఘాజీపూర్ ల్యాండ్‌ఫిల్ నుండి సేకరించిన రెండు మిలియన్ టన్నుల వ్యర్థాలను ఉపయోగించడం విశేషం.

# కూంబింగ్ టీమ్ అదుపులో మావోయిస్టు

>> లైవ్ అమ్మునిషన్ 023 కిట్ బ్యాగులు,విప్లవ సాహిత్యాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ అమిత్ బర్దర్‌తెలియజేసారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మావోయిజం అనేది ఒక నిషేధిత సిద్ధాంతమని దానిని విడిచిపెట్టి మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోవాలని ఎస్పీ పిలుపు నిచ్చారు. స్వచ్ఛందంగా లొంగిపోయిన మావోయిస్టులపై ఎటువంటి కేసులు నమోదు చేయకుండా ప్రభుత్వ పునరావాసం కల్పించడంజరుగుతుందని ఎస్పీ హామీ ఇచ్చారు. ఎవరైనా మావోయిస్టులకు ఆశ్రయం ఇచ్చిన వారికి సహాయ సహకారాలు అందించిన వారిపై సంఘ విద్రోహ చర్యలకు పాల్పడుతున్నారని కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ అమిత్ బర్దర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో పాడేరు పోలీస్ ఇన్స్పెక్టర్ దీనబంధు పాల్గొన్నారు. జి.మాడుల మండలం కిల్లంకోట పరిసరాల్లో మావోయిస్టుల కదలికలు నేపథ్యంలో పోలీసులు అప్రమత్తం అయ్యారు.కూంబింగ్ వెళుతున్న పోలీస్ బలగాలపై మావోయిస్టులు కాల్పులకు ప్రయత్నించగా వాటిని చాకచక్యంగా బలగాలు అప్రమత్తం వ్యవహరించి ఒక మావోయిస్టును అదుపులోకి తీసుకోవడంతో పాటు తుపాకీలు స్వాదీనం చేసుకున్నారు.ఈ ఘటనకు పాల్పడిన మావోయిస్టులు ఎంతమంది ఉన్నారో సమాచారం లేకపోయినా మళ్లీ మావోయిస్టులు కదలికలు ఈ ప్రాంతంలో కనిపిస్తుండటంతో పోలీస్ యంత్రాంగంలోనే కాకుండా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ కదనం ప్రకారం అరెస్ట్ అయిన మావోయిస్టు చైతో కిల్లంకోట ప్రాంతంలో ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టులు వచ్చే అవకాశాలు ఉన్న దృష్ట్యా క్లిల్లకోట ప్రాంతంలో స్థానిక గిరిజనుల సహకారంతో మావోయిస్టుల సమావేశం నిర్వహించడానికి ముందస్తుగా గిరిజనుల సహకారం తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలిసిందని ఎస్పీ తెలిపారు.దీంతో కిల్లంకోట ప్రాంతాన్ని బలగాలు ప్రత్యేక దృష్టి సారించనున్నారు.ఇదిలా ఉండగా పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు సొంత గ్రామం కిల్లంకోట కావడంపై పోలీసులు మరింత అప్రమత్తం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## వారం - వర్జ్యం

18-08-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
దశమి సా.5.24
మృగశిర రా.2.06
వర్జ్యం : ఉ.10.10-11.42
దు.ము.12.38-1.29, 2) మ.3.10-సా.4.01
శుభసమయం: ఉ.9.20-9.50,సా.6.30-7.15
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** బాధ్యతలు సమర్థవంతంగా నెరవేరుస్తారు. నూతన పరిచయాలు పెరుగుతాయి.

**వృషభం :** కొత్త పెట్టుబడులకు అనుకూల సమయం. ఆస్తి తగాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**మిథునం:** రాజకీయ, పారిశ్రామిక రంగాలవారికి విదేశీపర్యటనలు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కర్కాటకం :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. వాహనాలు కొనుగోలుచేస్తారు.

**సింహం:** ఆర్థికంగా నిలదొక్కుకుంటారు. ఇళ్లకు సంబంధించిన నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కన్య :** కొత్త కార్యక్రమాలు చేపట్టి సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు.

**తుల :** ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం. ఉద్యోగ, వ్యాపారాలలో పట్టుదలతో ముందుకు సాగుతారు.

**వృశ్చికం:** నూతన కార్యక్రమాలు చేపట్టినా సంతృప్తికరంగా సాగవు. వస్తు లాభం.

**ధనుస్సు:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మకరం:** ఆస్తి వివాదాలు పరిష్కారమవుతాయి. భాగస్వామ్య వ్యాపారులలో స్వల్ప లాభాలు పొందుతారు.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహకరంగా ఉంటాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**మీనం :** కొత్త పెట్టుబడులకు తగిన సహాయం లభిస్తుంది. ఇంటాబయటా మీదే పైచేయిగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 24గంటల్లో వాయుగుండం

## మూడు రోజుల పాటు భారీ వర్షాలు

**విజయవాడ, ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ ఒడిశా,ఉత్తరాంధ్ర తీరప్రాంతంపై అల్పపీడనం కొనసాగుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ అల్పపీడనం మరో 24 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని, ఈ నెల 19న దక్షిణ ఒడిశా ఉత్తరాంధ్ర మధ్య తీర ప్రాంతాన్ని దాటవచ్చని వాతావరణ కేంద్రం డైరెక్టర్ భారతి సవ్వడి తెలిపారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇప్పటికే విశాఖపట్నం, అనకాపల్లి, బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, పశ్చిమ గోదావరి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణ, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు ప్రకటించారు. అదే సమయంలో, కర్నూలు, అనంతపురం, వైఎస్సార్ కడప, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఐఎండి సూచనల ప్రకారం దక్షిణ ఛత్తీస్‌గఢ్, దాని పరిసర ప్రాంతాలలో అల్పపీడనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. సోమవారం నాటికి వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలోమరోక అల్పపీడనం.. ఏర్పడే అవకాశం ఉందన్నారు. వీటి ప్రభావంతో రానున్న మూడు రోజులపాటు కోస్తాలో చెదురుమదురుగా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.రాయలసీమలో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మంగళవారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచించారు... భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు చెట్లక్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోను పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదన్నారు. ఇప్పటికే ప్రభావిత జిల్లాల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు ప్రఖర్ జైన్ వెల్లడించారు.

# ఇంజినీరింగ్‌లో భారీగా సీట్లు ఖాళీ

## కన్వీనర్ కోటాలో మిగిలిపోయినవే 22.27%

## ఉన్న సీట్లు 1.53 లక్షలు, సీటుకు అర్హులైన వారు 1.28 లక్షలు

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇంజనీరింగ్ సీట్లు నాలుగో వంతు ఖాళీగా ఉండిపోనున్నాయి. కన్వీనర్ కోటాలో విద్యార్థుల కంటే సీట్లే అధికంగా ఉండటంతో 34,298 సీట్లు మిగిలిపోయాయి. విశ్వవిద్యాలయాల్లోనూ 1,381 సీట్లు ఖాళీగా ఉన్నాయి. యాజమాన్య కోటా కలిపితే ఈ సంఖ్య మరింత భారీగా పెరుగుతుంది.ప్రభుత్వ కన్వీనర్ కోటా సీట్లకు సాంకేతిక విద్యా శాఖ రెండు విడతలుగా ఇ-కౌన్సిలింగ్ నిర్వహించింది. రెండు విడతలు పూర్తయిన తర్వాత చూస్తే...ప్రైవేటు కళాశాలల్లో ఏకంగా 31,811 సీట్లలో ఎవరూ చేరలేదు. ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లోనూ 1,126 సీట్లు మిగిలాయి. కౌన్సిలింగ్‌కు రిజిష్టర్ చేసుకున్న విద్యార్థుల కంటే సీట్లే అధికంగా ఉన్నాయి. ఇఏపి సెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులు 1,84,248 మంది ఉండగా...వీరిలో కన్వీనర్ కోటాలో చేరేందుకు రిజిష్టర్ చేసుకున్న వారు 1,29,012 మంది. వీరిలో అర్హత సాధించిన వారు 1,28,712 మంది...కానీ ప్రైవేటు వర్సిటీలు,కళాశాలలు,ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో కలిపి కన్వీనర్ కోటా కింద 1,53,964 సీట్లు అందుబాటులో ఉన్నాయి. కౌన్సిలింగ్‌కు అర్హత సాధించిన వారందరికీ సీట్లు కేటాయించినా 25 వేలకు పైగా మిగిలే పరిస్థితి. కొంత మంది అభ్యర్థులు కోరుకున్న కళాశాలల్లో సీట్లు పొందకపోవడంతో మిగులు సంఖ్య మరింత పెరిగింది. ప్రైవేటు కళాశాలల్లో కన్వీనర్ కోటా కింద 70% కాగా యాజమాన్య కోటా 30% ఉంటుంది. ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో ఇది 35%,65%గా ఉంది. యాజమాన్య కోటా సీట్లలోనూ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్(సిఎస్ఈ) మినహా మిగతా బ్రాంచిల్లో సీట్లు భారీగా మిగిలాయి. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఎఐసిటిఇ) సీట్లు,కొత్త కళాశాలల మంజూరుపై స్టే నిషేధం ఎత్తివేసింది. మౌలిక సదుపాయాలు చూపిస్తే సీట్లు మంజూరు చేస్తోంది.డీమ్డ్ విశ్వవిద్యాలయాల్లో వంద శాతం సీట్లను యాజమాన్యమే భర్తీ చేసుకుంటోంది. ఎఐసిటిఇ డీమ్డ్ టు బీ వర్సిటీలకు కొత్త అనుమతులు ఇస్తోంది. చాలా మంది వీటిలోనూ ప్రవేశాలు పొందుతున్నారు. ఆయా వర్సిటీలు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించుకుంటున్నాయి. సిఎస్ఇ బ్రాంచికి డిమాండ్ ఉండటంతో ఇప్పుడు అన్ని విద్యా సంస్థల్లోనూ ఈ సీట్లే అధికంగా ఉన్నాయి.ఈ ఎపి సెట్‌లో టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు స్థానికంగా ప్రవేశాలు పొందడం లేదు. ఎన్ఐటి,ఐఐటి,ట్రిపుల్‌ఐటిలు లేదా ఇతర రాష్ట్రాల్లోని పేరొందిన వర్సిటీలు, కళాశాలల్లో చేరుతున్నారు. ఈఏపిసెట్‌లో 200 లోపు ర్యాంకుల్లో ఇద్దరు,టాప్-500 ర్యాంకుల్లో 12 మంది మాత్రమే కౌన్సిలింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం.

# ఉగ్రవాద మద్దతుదారులపై కఠిన చర్యలు

## ప్రశాంతతను చెడగొట్టే కుట్రలను సహించమని మంత్రి సత్యకుమార్ హెచ్చరిక



**ధర్మవరం,ఆగస్టు17 ప్రభాతవార్త:** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రవాద అనుమానితుల అరెస్టు ఘటనపై పత్రికల్లో వచ్చిన కథనాలను పరిశీలించి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందించారు. కేంద్ర నిఘా సంస్థల ఆధారాలు, స్థానిక పోలీసుల అప్రమత్తతతో ఈ అరెస్టులు జరిగినట్టు తెలిపారు. ఉగ్రవాద సంబంధాలున్న అనుమానితుడి అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కుట్ర కోణం ఉన్న అవకాశాన్ని విస్మరించలేమని పేర్కొంటూ, ధర్మవరంలో ప్రశాంతతను చెడగొట్టే అలజడులు సృష్టించాలనే ప్రయత్నాలు జరుగుతున్నట్టు ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మవరం శాంతియుత వాతావరణాన్ని భంగపరచే యత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉగ్రవాద మద్దతుదారులపై కఠిన చర్యలు తీసుకుంటాయని. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, అలజడులకు తావివ్వకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు అధికారిక నిఘా సంస్థల నివేదికల ద్వారా త్వరలో వెలుగులోకి వస్తాయని. అప్పటి వరకు ఊహాగానాలకు తావివ్వకుండా, సహనంతో ఉండాలని ప్రజ్నలదరినీ కోరారు. అంతేకాక, ధర్మవరం ప్రజల భద్రత, సమాజంలో శాంతివాతావరణాన్ని కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన బాధ్యత అన్నారు మంత్రి యాదవ్.

# డిజిటల్ మీడియాలో పర్యాటక ప్రాంతాల విస్తృత ప్రచారం

## పర్యాటకులను ఆకట్టుకునేలా ఎపిటిడిసి చర్యలు

**విజయవాడ.ఆగస్టు17ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం లోని పర్యాటక,చారిత్రక,వారసత్వ సందకు ప్రతీకగా నిలిచిన ప్రదేశాల వైపు పర్యాటకులను ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) ప్రత్యేక చర్యలు చేపట్టింది. డిజిటల్ మాధ్యమాల్లో ప్రచారం చేస్తూ అంత ర్జాతీయ పర్యాటకులనూ ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల ప్రత్యేక తలపై వేర్వేరుగా రూపొందించి వీడియోలతో ప్రచారం చేస్తోంది. వీటిని అందరూ లైక్,షేర్ చేసి మన ప్రాంతాల ప్రత్యేకతను ప్రపంచానికి చాటి చెప్పాలని ఏపీటీడీసీ ఒక ప్రకటనలో కోరింది. కృష్ణాజిల్లా మచిలీపట్నం సమీపం లోని పెడన కలంకారీ ప్రత్యేకతను వివరిస్తూ రూపొందించిన వీడియోలో సహజ రంగులతో కూడిన అద్దకం,భారతీయ హస్తకళల్లో ప్రాచీన మైన కలంకారీ చిత్రకళను,కళాకారుల నైపుణ్యాన్ని వివరించింది. బాపట్ల జిల్లా లోని భట్టిప్రోలు బౌద్ధస్తూపం నిర్మాణం క్రీ.పూ.3వ శతాబ్దంలో జరిగిందని తెలుగులో లభ్యమైన తొలి శాసనబంగా ఇక్కడి శాసనాలకు పేరుందని మరో వీడియోలో పేర్కొంది. అలనాడు వాణిజ్య, విద్యా కేంద్రంగా విరాజిల్లిన భట్టిప్రోలును సందర్శిం చాలని కోరింది. గుంటూరు జిల్లా మంగళగిరిలో జాతీయస్థాయిలో పేరున్న మంగళగిరి చేనేత, ఫ్యాబ్రిక్ ఉత్పత్తుల గొప్పతనాన్ని...పానకాల లక్ష్మీ నర్సింహస్వామి దేవాలయ ప్రాశస్త్యాన్ని ఓ వీడియోలో వివరించింది. చీరల అల్లిక,నిజాం డిజైన్ బోర్డర్,నాణ్యమైన రంగుల అద్దకం తదితర అంశాలు ఇందులో పొందుపర్చింది. ఇక్కడి చేనేతకు జాతీయస్థాయిలో భౌగోళిక గుర్తింపు (జీఐ) దక్కిందని పేర్కొంది. మానవ కృషి,కళానైపుణ్యం కలిసి తయారయ్యే ఈ చీరలు వస్త్రాలు మాత్రమే కావని, జ్ఞాపకాలు, భావోద్వేగానికి ప్రతీకలని పేర్కొంది

గుంటూరు జిల్లా ఉండల్లి గుహల గొప్పతనం వివరిస్తూ ఉండవల్లిలో ఉలితో చెక్కిన గుహలను తప్పక సందర్శిం చాలని పర్యాటకులను మరో వీడి యోలో ఆహ్వానించింది. విజయవాడ సమీపం లోని ఈ ప్రాంతంలో విష్ణుకుండినుల కాలానికి చెందిన బ్రహ్మ,విష్ణు,మహేశ్వరుల ఆలయాలతో పాటు 20 అడుగుల ఏకశిల అనంత పద్మనా భస్వామి విగ్రహం ప్రత్యేక ఆకర్షణఅని పేర్కొంది. జాతీయ ప్రాముఖ్యత కల్గిన కేంద్ర రక్షిత స్మారక కట్టడాల్లో ఒకటని ఏపీటీడీసీ తెలిపింది.

# సాహిత్యరంగం బలహీనపడుతున్నప్పుడు నిబద్ధతగల సంస్థలు తప్పనిసరి

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** సాహిత్యరంగం బలహీనపడుతున్నప్పుడు నిబద్ధత గల సాహిత్య సంస్థలు తప్పనిసరిగా అవసరమవుతాయని వక్తలు అన్నారు. స్థానిక ఐఎన్ఏ హాలులో విశ్వసాహితీ కళావేదిక ఆవిర్భావ సభ జరిగింది. ఈ సభను బహుగ్రంథకర్త, కృష్ణాజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డా.జి.వి.పూర్ణచందు జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. అనంతరం పూర్ణచందు మాట్లాడుతూ సాహిత్యం ప్రవహించే నది అనుకుంటే ఆ నదిని పరిరక్షించే పచ్చని చెట్లు సాహితీ సంస్థలేనన్నారు.

డా గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ ఆధునిక సాహిత్యానికి మూలం ప్రాచీన సాహిత్యమేనని, ఈ తరం కవులు ప్రాచీన సాహిత్యాన్ని అధ్యయనం చేయాలన్నారు. నవమల్లెతీగ మాసపత్రిక సంపాదకుడు కలిమిశ్రీ మాట్లాడుతూ రాజకీయాలకంటే ముందు సాహిత్యరంగంలో ప్రజాస్వామ్యం అవసరమన్నారు.

స్వేచ్ఛాజీవు లైన కవులపై కొన్ని సంస్థల నిర్వాహకులు నిర్బంధం విధిస్తున్నారన్నారు. సాహిత్యరంగంలో ప్రజాస్వామ్య విలువలపై చర్చజరగాల్సిన అవసరముందన్నారు. సీనియర్ జర్నలిస్టు డా. విజయకుమార్ మాట్లాడుతూ కవులు లౌకికవా దులు కావాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన గోళ్ళ నారాయణరావు మాట్లాడుతూ సంస్థల మధ్య సమన్వయం వుండాలన్నారు. పరసంస్థ సహనం పాటించాలన్నారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకురాలు కొల్లి రమావతి మాట్లాడుతూ భాషాభివృద్ధి లక్ష్యంగా తాము విశ్వసా హితీ కళావేదికను ఏర్పాటు చేసామన్నారు. కవులకు,సాహిత్యవేత్తలు తమ సంస్థ అండగా ఉంటుందన్నారు. సంస్థ బాధ్యులు రంగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జరిగిన శతాధిక కవి సమ్మేళనంలో కవులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం సభకు డా.గజల్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలుగు భాషా వికాసానికి కృషి చేయాల్సిన బాధ్యత సాహిత్య సంస్థపై ఉంద న్నారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న కవుల్ని సత్కరించారు.


# ఏసీఏ అధ్యక్షుడిగా కేశినేని శివనాథ్

## కార్యదర్శిగా సానా సతీష్‌బాబు

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఏసీఏ అధ్యక్షుడిగా విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని),కార్యదర్శిగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు,కోశాధికారిగా దండమూరి శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శిగా బి.విజయ్‌కుమార్, కౌన్సిలర్‌గా గౌర్ విష్ణుతేజ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడి పదవికి నామినేషన్ వేసిన బండారు నర్సింహారావు సమర్పించిన ధృవీకరణ పత్రాల్లో వివరాలు సరిగ్గా లేకపోవడంతో తిరస్కరణకు గురైనట్లు రిటర్నింగ్ అధికారి నిమ్మగడ్డ సతీష్‌కుమార్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లి లోని విజయవాడ క్లబ్‌లో అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధికార ప్రతినిధి మ్యాంచో ఫెర్రర్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఎన్నికైన సభ్యులకు రమేష్‌కుమార్ ధృవీకరణ పత్రాలు అందచేశారు. వచ్చే నెలలో ఉపాధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహిస్తామని ఏసిఏ సభ్యులు తెలిపారు. ఈ కార్యవర్గం పదవీకాలం 2028 వరకు ఉంది. వైకాపా హయాం లోని ఎపెక్స్ కౌన్సిల్ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాజీనామా చేయడంతో మిగిలిన ఏడాది కాలానికి అప్పట్లో ఏసిఏ అధ్యక్షుడిగా కేశినేని శివనాథ్,కార్యదర్శిగా సానా సతీష్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ కార్యవర్గ పదవీకాలం ఇటీవల ముగియడంతో తాజాగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

# సంగోపాంగ శ్రీనివాస విశ్వశాంతి మహాయాగం

**తిరుమల, ఆగస్టు 17ప్రభాతవార్తప్రతినిధి:** లోకక్షేమం, ప్రజల ఐశ్వర్యం ఆయురారోగ్యం సంపదలు కాంక్షిస్తూ తిరుమల ధర్మగిరి వేంకటేశ్వర వేదవిజ్ఞానపీఠంలో సంగోపాంగ శ్రీనివాస విశ్వశాంతి మహాయాగం మొదలైంది. ఆదివారం సాయంత్రం వేదోక్తంగా ఈ యాగాన్ని 32మంది వేదపండితుల సమక్షంలో నిర్వహిస్తున్నారు. ఈ మహాయాగంలో వేదపారాయణం, సుందరకాండపారాయణం తదితర వైదిక క్రతువులు చేపడతారు. ఆగస్టు 20వతేదీ పూర్ణాహుతితో యాగం పరిసమాప్తమవుతుంది. నాలుగురోజులపాటు జరిగే ఈ యాగంలో ఆదివారం సాయంత్రం ఆచార్యవరణం, మేదినీ పూజ, మృత్సంగ్రహణం, అంకురార్పణ, వేదారంభం కార్యక్రమాలు వేదోక్తంగా నిర్వహించారు. ఈ యాగంలో టిటిడి అదనపు ఇఒచిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఎస్వీవేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కుప్పాశివసుబ్రమణ్యం అవధాని, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.





# సినిమాల్లో మహిళల పట్ల వివక్షను కట్టడి చేయాలి : మంత్రి లోకేష్

**విజయవాడ,ఆగస్టు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** సినిమాలు,సీరియళ్ళలో మహిళల పట్ల వివక్షను కట్టడి చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఏపీ మంత్రి నారా లోకేష్ తెలిపారు. లింగ వివక్ష,అవమానకరమైన సంభాషణలను నియంత్రించాలన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. మహిళల పట్ల గౌరవం నిజమైన నాగరికర సమాజానికి పునాది అని తెలిపారు. పిల్లలు చూసే విధంగా సినిమాలు సీరియళ్ళు రూపొందాలన్నారు. ఇంట్లో తెరపై చూసేదే వారు నేర్చుకునే అవకాశముందని వివరించారు. ప్రస్తుతం సినిమాల్లో,సీరియళ్ళ అనుచిత అంశాలతో కూడిన అంశాల్లో స్త్రీలను చేర్చడం వారిని కించపరిచే దిశలో వివక్ష చూపించడం సరికాదన్నారు.ఇటువంటి ప్రసారాలను నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు.

# క్వాంటం టెక్నాలజీస్‌పై శిక్షణ

## నేటి నుంచి సెప్టెంబర్ 11వ తేదీ వరకు శిక్షణ

## ఉన్నత విద్యామండలి చైర్మన్ కె మధుమూర్తి

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** క్వాంటం టెక్నాలజీస్‌పై అధ్యాపకులకు రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ ఇస్తున్నామని ఉన్నత విద్యామండలి చైర్మన్ కె మధుమూర్తి వెల్లడించారు. జైపూర్‌లోని మాలవ్య నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఎన్ఐటి), సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం(డిఎస్‌టి), ఐబిఎం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, మద్రాస్ ఐఐటీల సహకారంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18 నుంచి సెప్టెంబర్ 11వ తేది వరకు 20 రోజుల పాటు ఆన్‌లైన్‌లో 40 గంటలు జరుగుతుందని వెల్లడించారు. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్ర, కంప్యూటర్ సైన్స్, గణితం, లైఫ్ సెన్సెస్, ఆర్థిక శాస్త్రం, వాణిజ్యం, వ్యవసాయం, వైద్య శాస్త్రాలు, మత్స్య, ఉద్యానవన, ఫార్మాస్యూటికల్స్ వంటి బహుళ విభాగాల్లో 1000 మంది అధ్యాపకులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. 2026 ఏప్రిల్ వరకు దశల వారీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

# దసరా ఉత్సవాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 17, ప్రభాతవార్త:**దుర్గమ్మవారి ఆలయంలో 2025 దసరా ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించి సివి చారిటీస్‌లో రూపొందించిన క్యూలైన్ నమూనాను ఇఓ వికె శీనా నాయక్ ఆదివారం పరిశీలించారు. కొన్ని మార్పులను అధికారులకు సూచించారు.

అనంతరం మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 02 వరకు జరిగే దసరా ఉత్సవాలకు భక్తులకు మరిన్ని సదుపాయాలు కల్పించడానికి గతంకంటే మరింత మెరుగుగా, అధునాతనంగా దసరా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

**భక్తుల విరాళాలు:** దుర్గమ్మ వారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం తణుకుకు చెందిన కందుల లక్ష్మణ రావు, విజయవెంకట లక్ష్మిలు రు.1,00,116ల విరాళంగా అందించారు. దాతల కుమారుడు రామప్రసాద్, కోడలు ప్రభాచంద్ర, మనుమలు శ్రీయాన్స్ లక్ష్మణ అభిరాం, కుమార్తె లక్ష్మి సహస్రల పేరిట ఈ విరాళాన్ని ఇచ్చారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



దాతలకు దుర్గమ్మ వారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం



నమూనా క్యూలైన్లు పరిశీలిస్తున్న ఇఓ

# తిరుమలలో ఉట్లోత్సవం



**తిరుమల,ఆగస్టు17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఆదివారం సాయంత్రం గోకులాష్టమి పర్వదినం మరుసటిరోజు ఉట్లోత్సవం వేడుకగా జరిగింది.సాంప్రదాయంగా ఆనవాయితీ ప్రకారం మధ్యాహ్నం ఆలయం నుండి శ్రీమలయప్పస్వామి బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామి మరో తిరుచ్చిపై ఉత్సవమూర్తులను ఆలయానికి ఎదురుగా ఉన్న పెద్దజీయర్ మఠానికి మంగళవాయిద్యాల నడుమ వేంచేపు చేశారు.. ఇక్కడ వేదోక్తంగా ఆస్థానం చేపట్టారు. పెద్దజీయర్‌స్వామికి, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి పరివట్టంతో స్వామివారి దర్శనం కల్పించారు. అనంతరం ప్రసాద నివేదన చేసి భక్తులకు పంపిణీ చేశారు. అక్కడ నుండి బేడి ఆంజనేయస్వామి ఆలయం మీదుగా బయలుదేరిన మలయప్పస్వామి, శ్రీకృష్ణస్వామి ఆలయం ముందుకు వచ్చారు. ఇక్కడ హాథీరాంజీమఠం వారినుండి ప్రత్యేక పూజలు, నివేదనలు అందుకుని యువకులు ఉట్టికొట్ట డాన్ని పర్యవేక్షించారు. ఆలయం ఎదురుగా తోలుత ఉట్లోత్సవం ఉత్సాహంగా సాగింది. ఆ తరువాత వరుసగా దక్షిణమాఢవీధి, పడమరమాఢవీధి, ఉత్తరమాఢవీధుల్లో ఏర్పాటు చేసిన ఉట్లను యువత ఆద్యంతం కోలాహలంగా ఉట్లోత్సవంలో ఉట్టికొట్టి గోవిందనామస్మరణ చేశారు. చిరుజల్లులు పలకరించగా ఉట్లోత్సవం వైభవంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం దంపతులు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# 'శ్రీవాణి'కి ఐదింతలు డిమాండ్

## జారీచేసేది 800 టిక్కెట్లు, క్యూలో ఐదువేలమంది భక్తులు

**తిరుమల,ఆగస్టు 17ప్రభాతవార్తప్రతినిధి:** మూడు రోజులు వరుససెలవులు, వారాంతం రద్దీపెరగడంతో తిరుమలలో ఏరోజుకారోజు శ్రీవాణి బ్రేక్ దర్శనాలకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఆఫ్‌లైన్‌లో ప్రత్యేక కౌంటర్‌లలో 800 టిక్కెట్లు జారీచేస్తుండగా ఐదింతలు రెట్టింపయిన భక్తులు ఈ టిక్కెట్లకు ఐదువేల మంది వరకు క్యూలైన్లలో బారులుతీరి నిలబడు తున్నారు. ఆదివారం సాయంత్రం దర్శనానికి సంబంధించి శనివారం రాత్రి 9గంటల ప్రాంతంలో శ్రీవాణి టిక్కెట్లు జారీచేసే కౌంటర్ ప్రాంతంలో భక్తులు బారులు తీరారు. అయితే గత రాత్రి జరిగిన తోపులాట, రద్దీతో ఆదివారం ఉదయం 10గంటలకే భక్తులకు దర్శన టిక్కెట్లు జారీచేశారు. శనివారం రాత్రి క్యూలో ముందు గానే వచ్చిన భక్తులను విజిలెన్స్ సిబ్బంది ముందుగా సమాచారం అందించి అక్కడకు వెనక్కుపంపారు. దీంతో




ఆదివారం వేకువజామున 4గంటలనుండే భారీగా భక్తులు ఈ కౌంటర్‌వద్ద నిలబడ్డారు. ఓవైపు చిరుజల్లులు కురుస్తున్నా,విపరీతమైన చలిగాలులు వున్నా భక్తులు ఖాతర్‌చేయలేదు. తమకు ఆ దేవుని దర్శనం చేసుకుంటే చాలనే విశ్వాసం వ్యక్తం చేశారు. సాధారణరోజుల్లోకూడా శ్రీవాణికి విపరీతమైన డిమాండ్ ఉంది. పైగా ఉదయం టిక్కెట్లు జారీచేస్తే సాయంత్రం ఆలయంలోపల కులశేఖరపడివద్ద మొదటిగడప నుండి శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రశాంతంగా, కళ్లారా మరీ దగ్గరగా దర్శనం చేసుకునే భాగ్యం ఉండటంతో చాలావరకు భక్తులు ఈ దర్శనాలపై ఆధారపడుతున్నారు. టిటిడి అధికారులు ఈ టిక్కెట్లను పెంచాలని భక్తులు కోరుతున్నారు. సాదారణరోజుల్లోనూ 1,500మంది వరకు భక్తులు శ్రీవాణికోసం డిమాండ్ ఉంది. ఇక వారాంతం,ప్రత్యేక సెలవురోజుల్లో ఈ రద్దీ ఐదింతలు రెట్టింపవుతోంది. మరీ టిటిడి అధికారులు భక్తుల అవసరానికి ఎలా స్పందిస్తారనేది చూడాల్సిందే. రానున్న రోజుల్లో సామాన్య భక్తులు కూడా దేవదేవుడిని మరింత దగ్గరగా ప్రశాంతంగా దర్శనం చేసుకునే వీలుకలిగేలా శ్రీవాణి బ్రేక్ దర్శనాలపైనే ఆధారపడే సూచనలు లేకపోలేదు. ప్రస్తుతం రోజువారీగా 2వేలమంది భక్తులు శ్రీవాణి బ్రేక్ దర్శనం చేసుకుంటున్నారు.

# తిరుమల సమాచారం

## సెప్టెంబర్ 24నుండి శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు



**తిరుమల,ఆగస్టు 17 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతోంది. ఈ ఏడాది జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల కార్యాచరణను తిరుమల తిరుపతి దేవస్థానం ఖరారుచేసింది. ఈ ఏడాది ఒక బ్రహ్మోత్సవం మాత్రమే నిర్వహిస్తారు. వాహనసేవలను ఆలయమాఢవీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై, భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవలవీక్షణకు సౌకర్యాల కల్పనపై అన్నమయ్యభవనంలో ఇప్పటికే టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి అధ్యక్షతన ప్రాథమిక సమీక్ష నిర్వహించారు. సెప్టెంబర్ 24వతేదీ నుంచి అక్టోబర్ 2వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ముహూర్తం ఖరారుచేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని బ్రహ్మోత్సవాలను వైభవంగా విజయవంతంగా నిర్వహించే ఏర్పాట్లు చేపడుతామన్నారు. ఈ ఏడాది కూడా పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశముందని, ఇందుకు అనుగుణంగా పటిష్టంగా ఏర్పాట్లుచేయాలని అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దు చేయడం జరుగుతుంది. బ్రహ్మోత్సవాల్లో గరుడసేవ కు భక్తులు అశేషసంఖ్యలో విచ్చేసే అవకాశం ఉండటంతో విస్తృతంగా ఏర్పాట్లు చేపడతారు. సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దుచశారు. ప్రోటోకాల్ విఐపిలకు మాత్రమే బ్రేక్ దర్శనాలు మంజూరుచేస్తారు.

**సెప్టెంబర్ 24న సిఎం పట్టువస్త్రాలు:** ఈ ఏడాది సెప్టెంబర్‌లో మొదలయ్యే తిరుమలేశుని సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తొలిరోజు సెప్టెంబర్ 24వతేదీన ధ్వజారోహణంరోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాష్ట్రప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల్లో సెప్టెంబర్ 24వతేదీ రాత్రి తొలివాహనంగా పెద్దశేషవాహనం, సెప్టెంబర్ 28 గరుడసేవ, 31న స్వర్ణరథం, 1వతేదీ రథోత్సవం, 2న చక్రస్నానం జరుగుతాయి. పోలీసుల తో సమన్వయం చేసుకుని పటిష్టమైన భద్రత కల్పించేలా చూడనున్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలలో మాఢవీధుల్లో ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటుచేసి ,భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తారు.


## ఆన్‌లైన్‌లో నేటి నుండి నవంబర్‌నెల ఆర్జితసేవా టిక్కెట్లు

### 21న వర్చువల్ సేవా టిక్కెట్లు , 23న అంగప్రదక్షిణ టోకెన్లు

**తిరుమల, ఆగస్టు 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి రోజువారీ,వారాంతపు ఆర్జితసేవలకు సంబంధించి నవంబర్‌నెలకోటా టిక్కెట్లు సోమవారం ఉదయం నుండి టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఇందుకు టిటిడి ఐటి విభాగం అన్ని ఏర్పాట్లుచేసింది. కాగా నవంబర్ నెలనుండి శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాల టిక్కెట్ల దర్శన సమయం సాయంత్రం 4.30గంటలకు నిర్ణయించింది. ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన ఆన్‌లైన్‌విధానంలో భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పిస్తున్నారు. నేడు 18వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవా టిక్కెట్లు విడుదల చేస్తే 20వతేదీ ఉదయం 10గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు 20వతేదీ నుండి 22వతేదీ మధ్యాహ్నం 12గంటలలోపు సొమ్ముచెల్లించి టిక్కెట్లు మంజూరవుతాయి. 21వ తేదీ ఉదయం 10గంటలకు కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవల టిక్కెట్లను విడుదల చేయనుంది. 21న ఆన్‌లైన్‌లో వర్చువల్ సేవా టిక్కెట్లను మధ్యాహ్నం 3గంటలకు విడుదలవుతాయి. 23వతేదీ అంగప్రదక్షిణ టోకెన్లు ఉదయం 10గంటలకు , శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు కోటా రోజుకు 500 లెక్కన ఉదయం 23న 11గం టలకు విడుదల చేస్తారు. వృద్ధులు దివ్యాంగులు దర్శన కోటా ఆగస్టు 23న మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటా 25న ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. గదుల కోటాను మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులు ఆన్‌లైన్‌లో స్వామివారి దర్శన టిక్కె ట్లును 'టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఓవి.ఇన్'వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి.

## సెప్టెంబర్ 5నుండి తిరుచానూరు పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు

**తిరుమల,ఆగస్టు 17ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయంలో సెప్టెంబర్ 5వతేదీ శుక్రవారం నుండి 7వతేదీ ఆదివారం వరకు మూడురోజులు పవిత్రోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు సెప్టెంబర్ 2వతేదీ మంగళవారం సాయంత్రం విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం ,అంకురార్పణ చేపట్టనున్నారు. ఆలయంలో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలిసీతెలియక దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు మూడు రోజులపాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. సెప్టెంబర్ 5వతేదీ ప్రవిత్రప్రతిష్ట, 6న పవిత్ర సమర్పణ, 7వతేదీ పూర్ణాహుతి కార్యక్రమాలు జరగనున్నాయి. 750 రూపాయలు చెల్లించి పవిత్రోత్సవాలు టిక్కెట్ పొందే గృహస్థభక్తులకు 2లడ్డూలు, 2వడలు



బహుమానంగా అందజేస్తారు. ఆలయంలో పవిత్రోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 2న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, సెప్టెంబర్ 4న అంకురార్పణ సందర్భంగా అమ్మవారికి జరిగే తిరుప్పావడ, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, 5వతేదీ అభిషేకానంతరం దర్శనం, లక్ష్మీపూజ సేవలు రద్దుచేశారు. అలాగే సెప్టెంబర్ 5,6,7 తేదీల్లో మూడురోజులు కళ్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, వేద ఆశీర్వచనం, కుంకుమార్చన, ఊంజల్‌సేవలు టిటిడి రద్దు చేసింది.

## అందరికీ మంచి జరగాలని వేడుకున్నా



**తిరుమల,ఆగస్ట్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే అందరికీ మంచి జరుగుతుందని,ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు జార్ఖండ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అంబుజనాథ్ తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల ప్రారంభసమయంలో ఆలయం వద్దకు వచ్చిన జస్టిస్ అంబుజనాథ్‌కు ఆలయ అధికారులు స్వామి వారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న దర్శనానికి 40గంటలుపైనే..



**తిరుమల,ఆగస్టు 17 ప్రభాతవార్తప్రతినిధి:** మూడు రోజులు వరుససెలవులు, వారాంతం కలసి రావడంతో తిరుమల భక్తజనసంద్రంగా మారింది. ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా తరలివ స్తున్నారు. ఆదివారం ఉదయం కూడా యధావిధిగా భక్తుల లైన్లు ఆలయం వెలుపల ఐదుకిలోమీటర్లు చేరాయి. శిలాతోరణం వద్ద నుండి సామాన్యభక్తులు వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌కు చేరుకునే పరిస్థితి ఉంది. ఆదివారం ఉదయానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల క్యూలైన్లలో నిరీక్షిస్తున్నారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి 25గంటలు కంపార్టుమెంట్లలో ఉన్నవారికి కేటాయించగా, వెలుపల వున్న భక్తులకు 40గంటలుపైగానే నిరీక్షణ తప్పడం లేదు. ప్రత్యేక ప్రవేశ దర్శనానికి పదిగంట లపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. ఆదివారం సాయంత్రం వరకు 49వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. మరో 30వేలమందివరకు భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. శనివారం రాత్రివరకు 87,759 మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు. కానుకల రూపంలో హుండీ ఆదాయం 4.16కోట్లు చేకేరింది. గత 15రోజులు భక్తులు రద్దీ కొనసాగుతుండటంతో ఇప్పటివరకు 12.12లక్షలమంది భక్తులు ఈనెలలో స్వామివారిని దర్శించుకున్నారు. హుండీ ఆదాయం 63.24కోట్ల రూపాయలు లభించింది. సాధారణంగానే వారాంతం శని, ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. అయితే వరుసగా మూడురోజులు సెలవులతో దేశం నలుమూలలనుండి భక్తులు భారీగా తిరుమలకు చేరుకోవడంతో సామాన్య భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు శ్రీవారి సేవకులు నిరంతరాయంగా పాలు, కాఫీ, తాగు నీరు,అన్నప్రసాదాలు, అల్పాహారం అందిస్తున్నారు.

వార్త

జీవితాన్ని ఇచ్చిన తల్లిదండ్రులకు, జ్ఞానవంతునిగా చేసిన ఉపాధ్యాయులకు మించిన గౌరవించతగినవారు లేరని తెలుసుకో.

-తిరుక్కురళ్

# కాలుష్య కౌగిలిలో నగరాలు!

ఒర్లి ఒర్లి వారుపోతారు, వండుక తిని మనం పోదాం అన్నట్లుగా ఉంది కాలుష్య నియంత్రణ విషయంలో కొందరు అధికారులు, మరికొందరు పారిశ్రామికవేత్తలు వ్యవహరిస్తున్న తీరు. కాలకూట విషంగా మారుతున్న కాలుష్య విషవాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాల మీద చట్టాలు చేస్తున్నా, ఎందరిపైనో చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పుకుంటున్నా కాలుష్యకాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరుగుతుండడంఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కబెడుతూ జాప్యం చేస్తే కాలుష్య రక్కసి కాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలికాక తప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు కల్పించమని కోరుతూ కొందరు ఈ కలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణ మండలిని ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు. అయినా అవేమీ ఈ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ముఖ్యంగా నగరాల్లో కాలుష్యం అంతకంతకు పెరిగి ఇప్పుడు అది నగరాల పరిసర ప్రాంతాలకు కూడా విస్తరిస్తున్నది. ఈ కారణంగానే దేశరాజధాని ఢిల్లీలో పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. అక్కడ వాయు కాలుష్యం కారణంగా గాలి పీల్చితే పొగ అలవాటులేకపోయినా కేన్సర్ వచ్చే ప్రమాదం ఉందనే సంకేతాలు వెల్లడవుతున్నాయి. మరికొందరు ఢిల్లీ నివాసులు వర్ష, చలికాలాల్లో నగరాన్ని వదిలి రెండు,మూడు నెలల పాటు దూరంగా వెళ్లిపోతున్నారు. ఢిల్లీయే కాదు దేశంలో అనేక నగరాల్లో అదే పరిస్థితి. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగం నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి నగర జనాభా అదనంగా మూడువందల కోట్లకు పెరుగుతుందని అధికారుల అంచనా. భూభాగంపై నగరాల వైశాల్యం రెండు, మూడు శాతానికి మించకపోయినా కాలుష్యంలో మాత్రం అది ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే స్థాయిలోవిస్తరిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవై శాతం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉందంటే నగరాల ప్రాధాన్యత ఏమేరకు ఉందో చెప్పనవసరం లేదు. ప్రధానంగా వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం గ్రామీణ ప్రాంతాన్ని అతలాకుతలం చేస్తుండడంతో వలసలు పెరిగిపోయాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా పట్టణాల్లో, నగరాల్లో జనాభా యేడాది యేడాదికి ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. భారత దేశంలో అయితే పట్టణీకరణ అందుకోలేనంతగా పెరుగుతున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా ఇరవైఎనిమిదన్నర కోట్లకు ఉంటే ఇప్పుడది నలభై కోట్లకుపైగా పెరిగిపోయిందని చెబుతున్నారు. ఈ నగరాల్లో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా నిర్దిష్టమైన ప్రణాళిక ప్రకారం కనీస వసతులు కూడా కల్పించలేకపోతున్నారు. ఎన్నో పథకాలు చేపడుతున్నా అవి అవసరాలను తీర్చలేకపోతున్నాయి. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ కార్యక్రమం (జెఎన్ఎన్‌యుఆర్ఎం) కింద పట్టణ ప్రాంతాల్లో మరికొన్ని సౌకర్యాలు కల్పించి జీవనం కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నా పెరుగుతున్న అవసరాలను అవి అందుకోలేకపోతున్నాయి. భారత్‌లో గతంలో ఆరు మెట్రోనగరాలు చెన్నై, ఢిల్లీ, బెంగలూరు, కోల్‌కత్తా, హైదరాబాద్, ముంబయిలలో ఒక ప్రైవేట్ సంస్థ నిర్వహించిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి. విస్తరణ, తదితర అంశాల్లో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా చేపట్టడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావం ప్రజారోగ్యంపై చూపుతున్నదనేది ఆ నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా నగరాల్లో వాయు, నీటికాలుష్యంవల్ల పౌరుల ఊపిరితిత్తులకు తూట్లు పొడుతుస్తుందని హెచ్చరించారు. చెన్నై, కోల్‌కత్తా, ముంబాయిలలో వాహన కాలుష్యం తీవ్రంగా ఉంది. తర్వాత స్థానం పారిశ్రామిక కాలుష్యం. బెంగళూరులో పరిస్థితి మరొక రకంగా ఉంది. పరిశ్రమల కారణంగా అక్కడ వాయుకాలుష్యం తీవ్ర స్థాయికి చేరినట్లు ఆ సర్వేలో బయటపడింది. ఇక వాహనాలు, నీటి కాలుష్యంలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉంది. నిర్మాణరంగం వల్ల గాలిలో దుమ్ము, ధూళి చేరుతుండడంతో ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారింది. హైదరాబాద్ మహానగరంలో ఈవాయు కాలుష్యానికి నీటి కాలుష్యం కూడా తోడుకావడంతో పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. నగర శివార్లలోని పరిశ్రమల నుండి గాలిలోకి వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఅదుపు లేకుండాపోతున్నది. ఇక నీటి కాలుష్యం పరిస్థితి ఆందోళనకరంగా మారుతున్నది. నగరశివార్లలోని పరిశ్రమల నుండి విషపూరితమైన రసాయనిక కలుషిత జలాలు శుద్ధి చేయకుండా మూసీలో కలిసిపోతున్నాయి. వాస్తవానికి ఈ సమస్య ఇప్పటికిప్పుడు కొత్తగా పుట్టుకొచ్చిందికాదు. ప్రభుత్వ విధానాలు, కొందరు అధికారుల అవినీతి, అసమర్థత, అంతులేని నిర్లక్ష్యం కారణంగా రోజురోజుకు పెరిగిపోతున్నది. ఫలితంగా మూసీతోపాటు ఎన్నో చెరువులు, కుంటలు, కాలుష్యకాసారాలుగా మారిపోయాయి. కొన్ని చెరువులు అయితే చేపలు, ఇతర జలచరాలు ఏవీ జీవించలేని పరిస్థితి ఏర్పడింది. పశుపక్ష్యాదులతోపాటు మానవ జీవనం కూడా ప్రశ్నార్థకంగా మారే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇప్పటికైనా ఈ కాలుష్య నియంత్రణ విషయంలో పాలకులు చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే సరిపోదు. అవి త్రికరణశుద్ధిగా అమలుకు కృషి చేయాల్సిన అవసరం ఉంది.

నీది కాదని తెలిసిన దాన్ని కూడా నీదనుకోవడం నిజంగా నేరం.



ఠాగూర్

ఒక పనిని బాగా చేయడం మాత్రమే కాకుండా మరింత బాగా చేయాలన్న అదనపు కోరికను సామర్థ్యం అంటారు.



హెచ్. గిల్బర్ట్

## ప్రజావాక్కు



### కఠిన శిక్షలు వేగవంతం చేయాలి

ఈమధ్య ఇళ్ళల్లోకి దొంగలు యధేచ్ఛగా ప్రవేశించి ఇంట్లోని వారిని హింసించి బీరువాలను పగలగొట్టి దొరికినంత దోచుకుని పారిపోతున్నారు. ఇళ్లకు తాళాలు వేసి గుడికి వెళ్ళినా ఏదైనా ఊరికి వెళ్ళినా రెక్కీలు నిర్వహించి చటుక్కున వచ్చి ఏదోవిధంగా వారొచ్చిన పనిని నిర్విఘ్నంగా చేసుకుపోతున్నారు. ఆడవారి మెడలో చైన్ స్నాచింగ్‌లు నిత్యకృత్యం అయిపోతున్నాయి.బ్యాంకు ఎ.టి.ఎమ్. మిషన్లను చాకచక్యంగా ఓపెన్ చేసి అందులోని కాష్ మొత్తాన్ని దోచుకువెడుతున్నారు.నిన్నగాక మొన్న హైద్రాబాద్ చాందానగర్‌లోనున్న ఖజానా నగల దుకాణంలో పట్టపగలు పిస్టళ్లతో మొహాలకు గుడ్డలు కట్టుకుని నగలను దోచుకెళ్లారు.సిసికెమెరాల్లో కనిపించిన వారి ఆచూకి ఇంతవరకు తెలియరాలేదు. ఇందుకు కారణాలు ఈజీగా డబ్బు సంపాదించవచ్చనే దురాలోచన. చట్టాలను కొత్తగా మారిస్తే సరిపోదు. కఠిన శిక్షలు వేగవంతం చేయాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ప్రాజెక్టులు నిర్మించాలి

తెలంగాణ సాధారణ వర్షాపాతం ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు ఎక్సెస్ రైన్ ఫాల్ వచ్చి ఉంటుంది అలా వచ్చిన నీటిని ఎంత వరకు స్టోర్ చేస్తున్నాం అనే దాని మీద తెలంగాణ భవిత ఆధారపడి ఉంటుంది అని గుర్తు పెట్టుకోవాలి. ఎందుకంటే తెలంగాణకు సముద్ర మార్గం కానీ అంతర్జాతీయ నీటి ప్రవాహం మార్గం కానీ లేదు. భూమి లోపలికి నీటినిఇంకేటట్టు చేయడం,చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టాలి. తెలంగాణ ఉద్యమంలో నీళ్ల అనేదిఒక మేజర్ ఆబ్జెక్టివ్‌గా ఉన్నప్పుడు గత ప్రభుత్వం కోట్ల రూపాయలతో చెక్ డ్యామ్‌లు నిర్మించినప్పుడు ఈ ప్రభుత్వం ఎందుకు ఆ పని చేయకూడదు.

- భారత అవినాష్, జనగామ

### మద్యం కేంద్రాలను నిషేధించాలి

ఇటీవల ఏపిలో కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం విక్రయ కేంద్రాలు కొన్ని నగరాలలో జనవాడల మధ్య ఉంటున్నాయి.మద్యసేవకులు మోతాదు ఎక్కువై అక్కడ ఇతరులతో ఘర్షణలు శృతి మించి కొట్టుకుంటూ ఆ దృశ్యం భయం కలుగుతున్నది. కొత్త షాప్‌లకు ప్రదేశం కాస్త దూరంగా ఉంటే ఈ సమస్య కొంత తగ్గుతుంది.

- కె.రామారావు, విశాఖపట్నం

### పరిష్కారం చూపాలి

ఇటీవల జాతీయ స్థాయిలోనడుస్తున్న కేంద్ర ఉద్యోగుల ఆరోగ్య పథకం మొత్తం ఆన్లైన్ సదుపాయాన్ని వేరే కొత్త సి డాక్ అనే సాఫ్ట్వేర్‌కి మార్చారు. మార్పు ఏదైనా మెరుగైన సదుపాయం, సులువు ఉంటే లబ్ధిదార్ల సేవలకు ఇబ్బంది ఉండదు. ఇది ఉచిత పథకం కాదు. ఒక వ్యక్తి సుమారు 35000 చొప్పున కట్టిన తర్వాత గుర్తింపు కార్డులు జారీచేశారు. సుమారు ఐదు సంవత్సరాలు సేవలు జరిగిన పథకంలో ఇప్పుడు కొత్త విధానంవారి అర్హత,వాలిడిటీలు తప్పుగా చూపిస్తూ తప్పుడు సమాచారంతో లబ్ధిదారులకు వైద్యం కోసం సేవలు నిరాకరించడం జరిగింది. స్థానిక కేంద్ర అధికార్లు సదరు ఫిర్యాదుని ముఖ్యంగా భావించి , డేటా మార్పిడి కోసం వారి పరిశీలనతో త్వరగా ఎగువ స్థాయి కేంద్రానికి నివేదికతో పాటు ,ఆన్లైన్ వ్యవస్థను వాడుకోవాలి. ఇది చాలా మందికి ఇదే సమస్య వచ్చిందనడం, తాము సరిచేయలేమని చెప్పడం కన్నా పరిష్కారం చూపాలి.

- బొల్లోజు మేఘానాధం, విశాఖపట్నం

### ఉచిత బస్సు అందరికి ఇవ్వకూడదు

ఆడ, మగ సమానం అని చెప్పడానికి ఎంత ప్రయత్నిస్తున్నప్పటికీ ఒకటిమాత్రం కాదు.ఆడవారి దుస్తులు వేరు మగ వారు దుస్తులువేరు. ఆడవారి అవసరాలు వేరు మగవారి అవసరాలు వేరు.ఆడవారు చేయగలిగిన పనులకు మగవారు చేయగలిగిన పనులకు వ్యత్యాసం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రియాతి ప్రియమైన శిష్యుడైనటువంటి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన స్త్రీలకు ఉచిత బస్సు పథకం ఆర్థిక కష్టాలకు కారణమై అభాసుపాలయ్యింది. హైదరాబాదులో ఆటో డ్రైవర్ల ఆగ్రహానికి హేతువయ్యింది. ఉచిత బస్సు ప్రయాణం ఆర్థికంగా వెనకబడిన వారికి అనుమతించాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### రైళ్ల హాల్ట్ పునరుద్ధరణ మాట గాలికేనా?

వ్యాపార, వ్యవసాయ విద్యారంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిన పశ్చిమ గోదావరి జిల్లాఅత్తిలిలో టిక్కెట్లు విక్రయాలు తక్కువగా ఉన్నాయన్న సాకుతో 2021 సంవత్సరం కరోనా సమయంలో అత్తిలి రైల్వే స్టేషన్లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్ట్ రద్దు చేశారు. కరోనా భయం పూర్తిగా తొలగి ప్రయాణికుల సంఖ్య పెరిగినా, హాల్ట్‌ల పునరుద్ధరణ విషయం మాత్రం గాలికి వదిలివేసినట్లుగా కనిపిస్తుంది.

-డి. వెంకటరెడ్డి, ఊరదాళ్ళపాలెం ప.గోజిల్లా

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఎన్నికల సంఘం స్వయం ప్రతిపత్తిని కాపాడాలి!

**ఎలక్షన్ కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థ అయినప్పటికీ ఎన్నికల కమిషన్ నిర్వహణకు, కమిషన్ సభ్యుల వ్యక్తిగత అవసరాలకు అవసరమైన నిధులన్నీ ప్రభుత్వమే మంజూరు చేయాల్సి రావడం వల్ల వారు కఠినంగా వ్యవహరించలేకపోతున్నారు. అందువల్ల ఎన్నికల సంఘానికి, సంఘం సభ్యులకు అవసరమైన నిధులు అధికారంలో వున్న ప్రభుత్వంపై ఆధారపడకుండా బడ్జెట్టులోనే ప్రత్యేకంగా కేటాయించే విధంగా చట్టంలో ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా ఎన్నికల కమిషన్ సభ్యులుగా పదవీ విరమణ చేసినఅనంతరం ప్రభుత్వ పరమైన పదవులు ఆశించడంవల్ల కూడా నిస్పాక్షికంగా వ్యవహరించ లేకపోతున్నారు. ఇదేసమయంలో పదవీ విరమణఅనంతరం ఎన్నికల కమిషన్ సభ్యులు ఎటువంటి ప్రభుత్వ పదవులు స్వీకరించడానికి అవకాశం లేకుండా చట్టాన్ని సవరించాలి. అంతేకాకుండా ఎలక్షన్ కమిషన్ సభ్యుల నియామక కమిటీలో ప్రతిపక్ష నాయకునితోపాటు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని కూడా చేర్చాల్సిన అవసరం వుంది.**



అన్నవరపు బ్రహ్మయ్య

ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ పాల్పడిన అక్రమాలపై దేశవ్యాప్తంగా అలజడి చేస్తున్నప్పటికీ అమెరికా అధ్యక్షుడు భారతదేశంపై విధించిన పన్నుల అంశం బిజెపి ప్రభుత్వాన్ని కాపాడుతోంది. ప్రతిపక్షనేత, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బీహార్ ఓటర్ల జాబితాలో జరిగిన అక్రమాలేకాకుండా కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో ఒక లోక్‌సభ నియోజకవర్గంలో లక్షకు పైగా దొంగ ఓటర్లను చేర్చించడం, ఒకే ఇంటి నెంబరులో వందల సంఖ్యలో ఓటర్లను నమోదు చేయడం వంటి అంశాలను వెలుగులోకి తీసుకువచ్చినప్పటికీ ఈ అంశాలు పూర్తిస్థాయిలో ప్రజల దృష్టికి వెళ్లడం లేదు.అధికారం దుర్వినియోగం చేసి, ఎన్నికల కమిషన్‌ను తమ చెప్పుచేతలలో పెట్టుకోవడం అధికారంలో వున్న రాజకీయ పార్టీలకుకొత్తమే కాదనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఉదాహరణకి 1971లో సార్వత్రిక ఎన్నికల్లో రాయబరేలి నియోజకవర్గం నుంచి ఇందిరాగాంధీ గెలిచారు. ఆమెపై పోటీచేసి ఓడిపోయిన రాజ్ నారాయణ్ ఎన్నికలలో అక్రమాలు జరిగాయని, ఇందిర ఎన్నికను సవాల్ చేస్తూ అలహాబాద్ హై కోర్టులో కేసు వేశాడు. అలహాబాద్ హైకోర్టు జూన్ 12, 1976న తీర్పు చెబుతూ ఎన్నికలలో అక్రమాలు జరిగాయని నిర్ధారిస్తూ ఇందిరా గాంధీని దోషిగా భావించి ఆరు సంవత్సరాల పాటు ఎన్నికలలో పాల్గొన రాదని కూడా తీర్పు చెప్పింది. జూన్ 24న సుప్రీం కోర్టు ఈ తీర్పు అమలు కాకుండా స్టే విధించడం, ఆ తర్వాత పరిణామాలలో 1975లో ఎమర్జెన్సీ విధించడం అందరికీ విదితమే. ఈ కారణంగానే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతోపాటుఇండియా కూటమి నేతలు చేస్తున్న ఆందోళనకు ప్రాధాన్యత లేకుండా పోతుందని కొంతమంది మేధావులు అభిప్రాయపడుతున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ఈ వ్యవస్థ నియంత్రణ లేకుండా స్వతంత్రంగా వ్యవహరించే వ్యవస్థలలో భారత ఎన్నికల కమిషన్ ఒకటి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1950వ సంవత్సరంలో భారత ఎన్నికల సంఘం ఏర్పడింది. ఈ చట్టం ప్రకారం ఒకే వ్యక్తి ఎన్నికల కమిషన్‌గా వ్యవహరించేవారు. అయితే 1989, అక్టోబరులో భారత ఎన్నికల సంఘం చట్టంలో మార్పులు తీసుకువచ్చారు. ఈ మార్పు ప్రకారం ఎన్నికల సంఘంలో ఒకరే కాకుండా మొత్తం ముగ్గురు సభ్యులతో కూడిన సంఘాన్ని ఏర్పాటు చేశారు. ముగ్గురిలో ఒకరు ప్రధాన ఎన్నికల అధికారిగా, మిగిలిన ఇరువురు సభ్యులుగా వుంటారు. ముగ్గురిలో ఒకరు ప్రధాన అధికారి అయినప్పటికీ ఇతర సభ్యులపై పెత్తనం చేయకూడదు. ఏ నిర్ణయమైనా ముగ్గరు కలసి తీసుకోవాలి. నిజానికి శేషన్ బాధ్యతలు స్వీకరించడానికి ముందే ముగ్గురు సభ్యులను నియమించాలని నిర్ణయించినప్పటికీ అది ఆచరణలోకి రాలేదు. ఈలోగా 1990లో శేషన్ ఎన్నికల అధికారిగా అధికారంలోనికి వచ్చాడు. 'నీతివంతులు సింహం వలే జీవింతురు' అనే సూక్తికి నిదర్శనం మాజీ ఎన్నికల కమీషనర్ టి.ఎన్.శేషన్ అని చెప్పవచ్చు. ఇప్పటి వరకు 31 ఎన్నికల సంఘాలు పనిచేయగా వీరిలో శేషన్‌కు ముందు లేదా తర్వాత పనిచేసిన ఏ ప్రధాన ఎన్నికల అధికారి శేషన్ మాదిరిగా పేరు తెచుకోలేకపోయారు. 1990 నుంచి 1996 డిసెంబరు వరకు భారత ప్రభుత్వ ఎన్నికల కమీషనర్‌గా పనిచేసిన శేషన్ తీసుకు వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు, పనిచేసిన విధానం దేశం ఎప్పటికీ మర్చిపోలేదు. ఆయన పనిచేసినంతకాలం రాజకీయ పార్టీల నాయకుల గుండెల్లో దడ పుట్టించాడు. ఎన్నికల అధికారిగా శేషన్ తీసుకు వచ్చిన విప్లవాత్మక మార్పులు, కచ్చితంగా వ్యవహరించిన తీరుతో భీతిల్లిన రాజకీయవేత్తలు 1993లో అక్టోబర్ 1, నుంచి దాన్ని ముగ్గురు సభ్యులు ఉన్న కమిషన్‌గా మార్పుచేశారు. ఎన్నికల సంఘం సభ్యులను ఎంపిక చేయడానికి ప్రధాన మంత్రితోపాటు ప్రతిపక్ష నాయకుడు, ప్రధాన మంత్రి సూచించిన కేంద్రమంత్రి వర్గంలోని ఒక సభ్యునితో ఒక కమిటీ ఏర్పడాలని భారత రాష్ట్రపతి నిర్దేశించారు. దేశానికి ఒక్కరే ప్రధాని ఒక్కరే రాష్ట్రపతి ఒక్కరే ముఖ్యమంత్రి ఉన్నట్లుగా ఒక్కరే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఉండాలని ఆ సమయంలో కొంతమంది మేధావులు అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై సుప్రీమ్ కోర్టులో కేసుదాఖలైంది. ఎన్నికల సంఘం సభ్యుల ఎంపికపై నిర్దిష్టమైన చట్టం చేసే వరకు ప్రధాన మంత్రితోపాటు ప్రతిపక్ష నాయకుడు, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ ఎన్నికల సంఘం సభ్యులను సూచించాలని సుప్రీం కోర్టు ప్రకటించింది. ఎన్నికల సంఘం సభ్యుల నియామకం విషయంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యునిగా వుండటం ఇష్టంలేని కేంద్రప్రభుత్వం పార్లమెంటు ఎన్నికల సంఘం సభ్యుల నియామక చట్టానికి సంబంధించిన సెక్షన్ 7ను సవరిస్తూ 2023లో చట్టం చేసింది. ఈ సవరణ చట్టం ప్రకారం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రస్తావన లేకుండా ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకుడితోపాటుప్రధాన మంత్రి సూచించిన కేంద్రమంత్రి వర్గంలోని ఒక సభ్యునితో ఒక కమిటీ ఏర్పడాలని భారత రాష్ట్రపతి నిర్దేశించారు. సవరించిన చట్టం ప్రకారం కేంద్ర ఎన్నికల సంఘం ముగ్గురు సభ్యులను ఎంపికచేసే ముగ్గురు సభ్యుల కమిటీలో ఇరువురు (ప్రధానమంత్రి, ఆయన సూచించే మరో కేంద్రమంత్రి అధికార పార్టీకి చెందినవారే కావడం, ప్రతిపక్ష నాయకుడు ఒక్కరే సభ్యునిగా వుండటం వల్ల ఆయన మాటకు విలువ లేకుండా పోతోంది. ఎలక్షన్ కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థ అయినప్పటికీ ఎన్నికల కమిషన్ నిర్వహణకు, కమిషన్ సభ్యుల వ్యక్తిగత అవసరాలకు అవసరమైన నిధులన్నీ ప్రభుత్వమే మంజూరు చేయాల్సి రావడం వల్ల వారు కఠినంగా వ్యవహరించలేకపోతున్నారు. అందువల్ల ఎన్నికల సంఘానికి, సంఘం సభ్యులకు అవసరమైన నిధులు అధికారంలో వున్న ప్రభుత్వంపై ఆధారపడకుండా బడ్జెట్టులోనే ప్రత్యేకంగా కేటాయించే విధంగా చట్టంలో ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా ఎన్నికల కమిషన్ సభ్యులుగా పదవీ విరమణ చేసినఅనంతరం ప్రభుత్వ పరమైన పదవులు ఆశించడంవల్ల కూడా నిస్పాక్షికంగా వ్యవహరించ లేకపోతున్నారు. ఇదేసమయంలో పదవీ విరమణఅనంతరం ఎన్నికల కమిషన్ సభ్యులు ఎటువంటి ప్రభుత్వ పదవులు స్వీకరించడానికి అవకాశం లేకుండా చట్టాన్ని సవరించాలి. అంతేకాకుండా ఎలక్షన్ కమిషన్ సభ్యుల నియామక కమిటీలో ప్రతిపక్ష నాయకునితోపాటు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని కూడా చేర్చాల్సిన అవసరం వుంది. •





# మహిళా రక్షణ మాటల్లోనేనా?

ఎస్.సీతారామయ్య

అర్థరాత్రి వేళ మహిళ వీధిలో ఒంటరిగా తిరగ్గలిగినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు అన్న మహాత్మా గాంధీ మాటకు ఇంకెప్పుడు సార్థకత? కొంత కాలంగా విద్యార్థినులపై జరుగుతున్న దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజికంగా, శాంతి భద్రతలపరంగా మన వెనుకబాటుతనాన్ని, పాలకుల నిర్లక్ష్య ధోరణులను ఎత్తి చూపుతున్నాయి. విద్యా నైపుణ్యాలను అందించి, వికాసానికి తోడ్పాడాల్సిన విద్యాలయ ప్రాంగణాలు కూడా అమ్మాయిల పట్ల అభద్రతా వలయాలుగా మారటం విచారకరం, జాతీయ నేర నివారణ విభాగం గణాంకాల ప్రకారం దేశంలో రోజుకు 86 అత్యాచారాలు నమోదవుతున్నాయి. ఇందులో 90 శాతం దారుణాలు తెలిసిన వ్యక్తుల ద్వారానే జరుగుతుండడం గమనార్హం. బాధితుల్లో 10 శాతం మంది 18 ఏళ్లలోపు వారు కాగా, 66శాతం మంది 18-30 ఏళ్ల లోపువారు ఉంటున్నారు. చదువుకున్న చోట, శిక్షణ పొందుతున్న చోట విద్యార్థినులకు రక్షణ లేకపోవటం అత్యంత విచారకరం. ఉపాధ్యాయ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడి వేధింపులకు పాల్పడితే కళాశాలకు వెళ్లిన విద్యార్థిని విగత జీవిగా తుప్పల్లో పడి ఉంటే మహిళలకు ఇంకేం భద్రత? తమ మాట వినకుంటే భవిష్యత్తుకు నష్టం కలిగిస్తామన్న బెదిరింపులతో కొంతమంది శిక్షకులు, అధ్యాపకులు,సిబ్బంది వికృత చేష్టలకు పాల్పడడం నిత్యకృత్యంగా మారుతోంది. ఎటుపోతున్నది మన సంప్రదాయం? మన ఆచార వ్యవహారాలతో వచ్చిన సంస్కారం, మన కట్టుబాట్లు ఏమైపోతున్నాయి? మన యువత, అసలు మనమంతా ఎటుపోతున్నాం? ఏది పరిష్కార మార్గం? మన దేశ సంపదగా భావించిన మన జీవన విధానాన్ని గురించి, మన విద్యా వ్యవస్థలతో పాటు మన ప్రభుత్వాల నిర్వాకం గురించి మాట్లాడాల్సిన అవసరం ఆసన్నమయింది. క్షణం ఆలస్యం చేస్తే ప్రతిక్షణం ఇక బాధపడక తప్పదు. స్కూళ్ళల్లో,కాలేజీలల్లో, పని ప్రాంతాల్లో మహిళలపై ఈమధ్య జరుగుతున్న దాష్టీకాలు లెక్కకు మిక్కిలి అవుతున్నాయి. నిజానికి విద్యాలయాలల్లో ఇంతకు మునుపు సేఫ్ అనుకున్న ప్రదేశాలల్లో ఇలాంటి ఘోరాలు జరుగుతుండటంతో సభ్య సమాజం తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈసంవత్సరం జులై 14న, బాలాసోర్ లోని ఫకీర్ మోహన్ అటానమస్ కాలేజీలో బి.ఈడీ చదివే 20 సంవత్సరాల విద్యార్థిని సెల్ఫ్ ఇమ్మొలేషన్‌కు పాల్పడి 80శాతం కాలిన గాయాలతో మరణించింది. ఆమెకు జరిగిన అవమానం హృదయ విదారకం. ఆ కాలేజీలో ఒక సీనియర్ ఆధ్యపకుడు తనను లైంగికంగా అనేక సార్లు వేధించటానికి పాల్పడటం, ఆ విషయాన్ని ప్రిన్సిపాల్ దృష్టికి అనేకసార్లు తీసుకొచ్చినా ఫలితం లేకపోవటంతో ప్రిన్సిపాల్ ఆఫీసు ముందే ఆమె బలవన్మరణానికి పాల్పడింది. ఆ తర్వాత వేధింపులకు పాల్పడిన వారిని అరెస్టు చేశారు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకోవటంఅంటే ఇదే! ఆ చర్యే ఆ అమ్మాయి చనిపోకమునుపు, ఫిర్యాదు చేసిన వెంటనే తీసుకున్నట్లయితే ఒక విలువైన ప్రాణం దక్కేది. కోల్‌కతా లా కాలేజీ విద్యార్థినిపై సహ విద్యార్థుల అత్యాచారం, ఐఐఎం విద్యార్థినిపై కళాశాల హాస్టల్లోనే అఘాయిత్యం జరిగాయి. బెంగాల్లో అధికార పార్టీకి చెందిన విద్యార్థి సంఘం నాయకులు ఈ దుర్మార్గం వెనుక ఉన్నారని వార్తలు వచ్చాయి.గతేడాది కోల్‌కతాలోని ఆర్జికర్ హాస్పిటల్లో జూనియర్ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు గురి కావడం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని కళాశాలకు వెళ్లి, గండికోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించింది. ఏం జరిగిందో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం ఒక వైద్య కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులు తమను ల్యాబ్ అసిస్టెంటు, మరో ముగ్గురు సిబ్బంది లైంగిక వేధింపులకు గురిచేస్తున్నట్టు ఫిర్యాదు చేశారు. ఏలూరులోని స్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ ఇండియా కేంద్రంలో క్రీడాకారిణుల పట్ల కోచ్లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు గతనెలలో వచ్చినవార్తలు సంచలనం కలిగించాయి. అధ్యాపకులు విద్యార్థినులను మానసికంగా, శారీరకంగా అవమానిస్తున్న తీరు బాధాకరం. చదువు చెప్పటంఅటుంచి, ఇలాంటి అమానుషాలకు తలపడే పంతుళ్లు ఇంకేం విద్యాబుద్ధులు నేర్పుతారు? అసలు ఎందుకు విద్యా సంస్థలలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి? ఇలాంటి వాటిపై కొద్దిపాటి సమాచారం తమ దృష్టికి వచ్చినా యాజమాన్యాలూ, అధికారులూ తక్షణ చర్యలు తీసుకోవాలి. ఏ పేరుతో ఆలస్యంచేసినా అది దుర్మార్గుల దుశ్చేష్టలకు ఊతమిచ్చినట్టే అవుతుంది. అలాగే, నేర నిరూపణ చేయటంలోనూ పోలీసు యంత్రాంగం తరచూ విఫలమవుతుంది.సంచలనం కలిగించిన అయేషామీరా, రిషితేశ్వరి ఉదంతాలు రెంటిలోనూ నిందితులకు ఇప్పటికీ శిక్ష పడలేదు. దర్యాప్తులో చోటు చేసుకునే వైఫల్యాలు కూడా నేర ప్రవర్తకులకు పరోక్ష ధైర్యాన్నిస్తాయి. దీనికితోడు సినిమాల్లో, వెబ్‌సిరీస్లో, సోషల్ మీడియాలో అడ్డూ అదుపూలేని విషసంస్కృతి ప్రవహిస్తోంది. దీనిని నియంత్రించడంతో పాటు పనిప్రాంతాల్లో, విద్యా వైద్యకేంద్రాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలి. స్త్రీ పురుష సమానత్వ భావనను ఇంటా బయటా పెంపొందించాలి. అప్పుడే ఆడపిల్లలపై అకృత్యాలకు అడ్డుకట్ట పడుతుంది. •

# ట్రంప్ టారిఫ్ తుఫాన్‌తో మత్స్య రైతులు విలవిల

అప్పన్న గొనప

డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలోని అమెరికా ప్రభుత్వం భారత సముద్ర ఆహార ఎగుమతులపై విధించిన 50 శాతం అధిక సుంకం నిర్ణయం, భారత్‌అమెరికా వాణిజ్య సంబంధాల్లో ఇప్పటివరకు సంభవించిన అత్యంత తీవ్రమైన పరిణామంగా నిలిచింది. ఈ చర్యతో భారతదేశం నుంచి అమెరికాకు జరిగే సముద్ర ఆహార ఎగుమతులపై తీవ్రమైన ఆర్థిక భారంపడనుంది. సుమారుగా 60,000 కోట్ల రూపాయల విలువైన భారత సముద్ర ఆహార ఎగుమతుల్లో దాదాపు 40 శాతం అమెరికా మార్కెట్‌కి చెందుతున్నదిగా పరిశ్రమ వర్గాల అంచనా.తాజా సుంకాల ప్రభావంతో రూ. 24,000 కోట్ల మేర నష్టంవాటిల్లే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ప్రభావం కేవలం దిగుమతిదారులకే పరిమితం కాకుండా, భారతదేశంలోని లక్షలాది మంది మత్స్యకారులు, రైతులు, ప్రాసెసింగ్ కార్మికులు, రవాణాదారులు, శ్రింక్ రైతుల జీవనాధారాలపై నేరుగా ప్రతికూల ప్రభావం చూపుతోంది. భారతదేశం ప్రపంచంలో సముద్ర ఆహార ఎగుమతుల ప్రధాన కేంద్రంగా ఉన్నప్పటికీ, అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం అంతర్జాతీయ వాణిజ్య సమతుల్యతకు విఘాతం కలిగించేదిగా మారింది. భారత్‌కు పోటీగా ఉన్న ఎక్వెడార్‌కు 10శాతం, ఇండోనేషియాకు 19శాతం, వియత్నాం దేశానికి 20 శాతం మాత్రమే దిగుమతి సుంకాలు ఉండగా, భారతదేశంపై 50శాతం సుంకం విధించడం భారత ఉత్పత్తులను అమెరికన్ మార్కెట్ నుంచి తప్పించివేసే విధంగా ఉంది. ఇది మన రైతులు తమ ఉత్పత్తులకు సరైన ధరలు పొందలేని పరిస్థితిని కలిగిస్తుంది. పెట్టుబడులకు భద్రత లేకపోవడం వల్ల రైతుల ఉత్సాహం క్షీణిస్తోంది. వ్యవసాయ రంగంపై పెట్టుబడి పెట్టాలన్న సంకల్పాన్ని కూడా ఇది ప్రభావితం చేస్తోంది. ప్రస్తుత తరుణంలో రైతుల్లో తీవ్రమైన సందిగ్ధత నెలకొంది. మార్కెట్‌పై స్పష్టత లేకపోవడం, తక్కువ ధరల భయం, పెట్టుబడి తిరిగి వచ్చే నమ్మకం లేకపోవడం వలన కొందరు రైతులు సాగును పూర్తిగా నిలిపివేశారు. ఇది కేవలం వ్యక్తిగత ఆదాయ నష్టమే కాకుండా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకూ ఆర్థిక సంక్షోభాన్ని తలపెట్టే ప్రమాదం. భారత ప్రభుత్వం ఈచర్యను తీవ్రంగా ఖండించింది. ఇది కేవలం వాణిజ్య చర్య మాత్రమే కాకుండా, దేశ వ్యవసాయ స్వావలంబనకు నేరుగా దెబ్బ తీసే చర్యగా భావించింది. ప్రధాని చేసిన వ్యాఖ్యలు 'రైతుల సంక్షేమం కోసం ఏదైనా త్యాగానికి సిద్ధంగా ఉన్నాను' అన్నవి రైతులకు ధైర్యాన్ని ఇచ్చేలా ఉన్నాయి. వ్యవసాయ రంగం, మత్స్యకారుల హక్కులు, గ్రామీణ జీవన విధానం ఇవన్నింటిపై ప్రభుత్వం అమరంగా నిలవబోతున్నదన్న సంకేతం ఇచ్చింది. అమెరికాతో వాణిజ్య చర్చలు విఫలమైన నేపథ్యంలో, భారత్ తన ప్రాథమిక నిబంధనలను తాము రాజీపడబోమన్న స్పష్టతతో ముందుకు సాగుతోంది. దేశ



ప్రయోజనాల పరిరక్షణకు ఇది తప్పనిసరి. ఈ పరిణామాలు భారత్ విదేశీ మార్కెట్లపై అధికంగా ఆధారపడే విధానాన్ని పునఃపరిశీలించే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే కొత్త మార్కెట్లను అన్వేషించే దిశగా అడుగులు వేసింది. యూరోప్, జపాన్, కొరియా, రష్యా వంటి దేశాల్లో భారత సముద్ర ఆహార ఉత్పత్తులకు అవకాశాలు ఉన్నాయని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ఆయా దేశాల నిబంధనలకు అనుగుణంగా ప్రాసెసింగ్, క్వాలిటీ, ట్రేసబిలిటీ వంటి అంశాల్లో మెరుగుదల చేయాల్సిన అవసరం ఉంది. దేశీయంగా కూడా వినియోగాన్ని పెంపొందించేందుకు ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాలు ప్రారంభించాలన్న దిశగా ప్రభుత్వ ఆలోచనలు సాగుతున్నాయి. ఈ రంగంలో ముఖ్యంగా చిన్న రైతులు, మహిళా కార్మికులు పెద్ద ఎత్తున ఆధారపడుతున్నారు. ఈ ఆదాయ ప్రవాహం ఆగిపోవడం గ్రామీణ జీవనరీతిని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టే ప్రమాదాన్ని కలిగిస్తోంది. పరిశ్రమల్లో సగటున 15 శాతం నిల్వగా ఉన్న ఉత్పత్తులు తక్కువ ధరలకు అమ్మకానికి దారి తీయడం, ప్రాసెసింగ్ యూనిట్ల మూతలు పడే ప్రమాదం, ఈ వ్యవస్థలో పనిచేస్తున్నవేలాది మందికి ఉద్యోగ నష్టం కలిగే ప్రమాదం కూడా గమనించదగినది. ప్రస్తుతం ఈ సమస్యకు తక్షణ పరిష్కారం అవసరం. ప్రభుత్వం ఇప్పటికే కొన్ని చర్యలు చేపట్టినప్పటికీ, రుణ మాఫీలు, ఉత్పత్తి సబ్సిడీలు, స్థిరమైన మార్కెట్ లింకేజీలు, ఎగుమతులకు ప్రమాణపత్రాలు, సాంకేతిక మద్దతు వంటి అంశాల్లో మరింత ప్రభావవంతమైన చర్యలు అవసరం. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సమన్వయంతో వ్యవహరించి రైతులకు ప్రత్యక్ష సహాయాన్ని అందించాల్సిన బాధ్యతను మరిచిపోవద్దు. ఈ సంక్షోభం మానవీయ ప్రభావంతో పాటు వ్యవసాయ విధానాలలో ఉన్న లోపాలను బయటపెడుతోంది. పరిమిత మార్కెట్లపై ఆధారపడటం ఎంత ప్రమాదకరమో ఇది బలంగా చాటింది. వ్యవసాయ రంగాన్ని విస్తృతంగా అభివృద్ధి చేయాలంటే మార్కెట్ విస్తరణ, నిల్వ సదుపాయాల పెంపు, విలువ ఆధారిత ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి వ్యూహాలు వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు తాత్కాలికంగా కనిపించినా, దీర్ఘకాలికంగా పరిశ్రమపై తీవ్ర ప్రభావాన్ని చూపవచ్చు. మత్స్య పరిశ్రమ దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన భాగంగా ఉంది. ఈ రంగానికి తగిన ప్రోత్సాహం లభించకపోతే గ్రామీణ ఆదాయ భద్రత ప్రమాదంలో పడుతుంది. ప్రభుత్వం, పరిశ్రమలు, రైతులు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగినప్పుడే ఈ సంక్షోభానికి స్థిర పరిష్కారం దొరుకుతుంది. ఈ సమస్యను అవకాశంగా మలచుకోవడం మన చేతుల్లోనే ఉంది. ధైర్యవంతమైన నిర్ణయాలు, వ్యూహాత్మక ఆలోచనలు, సమర్థవంతమైన కార్యాచరణ ద్వారా రైతుల జీవనోపాధిని కాపాడుకోవడమే కాకుండా, దేశ ఆర్థిక భద్రతను నిలబెట్టుకోవచ్చు. ఇప్పుడు తీసుకునే చర్యలు, రైతుల పట్ల మన గౌరవాన్ని సూచించేవే కావాలి. మన భవిష్యత్తు వ్యవసాయ రంగాన్ని పునర్నిర్మించేందుకు ఇదే సరైన సమయం. •

# ఓట్ల చోరీకి మరోసారి బిజెపి కుట్ర

**పాట్నా, ఆగస్ట్ 17:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం కొత్త కుట్ర జరుగుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆదివారం బీహార్‌లోని సాసారాంలో ఓట్‌అధికార్ యాత్రను ఆయన ప్రారంభించారు. అంతకు ముందు రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఎన్నికల సంఘంపై ఆయన తీవ్ర ఆరోపణలు సంధించారు. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ద్వారా ఓట్లను తొలగించడం, జోడించడం ద్వారా ఎన్నికల్లో ఓట్లను దొంగిలించడానికి కొత్త కుట్ర జరుగుతోందని విమర్శించారు. రాజ్యాంగాన్ని రక్షించేందుకే తాను ఈ యాత్ర చేపట్టినట్లు ఆయన వివరించారు. దేశవ్యాప్తంగా జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఇలాగే ఓట్లు చోరీకి గురయ్యాయని ఆందోళన చెందారు. బీహార్‌లో ఎస్ఐఆర్ ద్వారా ఓట్ల దొంగిలించేం దుకు కుట్ర జరుగుతుందని మండిపడ్డారు. దీని ద్వారా దేశ ప్రజలకు ఎన్నికల సంఘం ఎలా ఓట్లను చోరీ చేస్తుందో అర్థమవుతుందని చెప్పారు. అయితే ఓటుచోరీపై తాను ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించిన

బీహార్ ఓట్ అధికార యాత్రలో రాహుల్ గాంధీ



తర్వాత అఫిడవిట్ సమర్పించాలని తనను ఎన్నికల సంఘం కోరిందన్నారు. కానీ బీజేపీ నేతలు చేసిన ఆరోపణలపై మాత్రం ఎన్నికల సంఘం స్పందించ లేదన్నారు. బీహార్‌లో ఓట్లు చోరీని తాము అనుమతించబోమని ఆయన స్పష్టం చేశారు. పేదవారికి ఓటు ఒకటే అధికారమని తెలిపారు. వారి ఓటును లాక్కొనే అధికారం ఎవరికి లేదన్నారు. ఇక ప్రతి ఎన్నికల్లో బిజెపినే ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. మహారాష్ట్రతోపాటు పలు ఎన్నికల్లో ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తుందని పలు ఒపినియన్ పోల్స్ స్పష్టం చేశాయని గుర్తు చేశారు. 2024, సార్వత్రిక ఎన్నికల్లోనే కాదు.. అంతకు ముందు జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఇండియా కూటమిదే అధికారమని తేల్చి చెప్పాయని పేర్కొన్నారు. కానీ ఆ ఎన్నికలన్నింటిలో బిజెపి భాగస్వామ్య పక్షాలే గెలిచాయని వివరించారు. దాదాపు కోటి ఓట్లను కొత్తగా ఓటర్ల జాబితాలో చేర్చడం ద్వారా ఈ గెలుపు సాధ్యమైందని ఎంపీ రాహుల్ గాంధీ వివరించారు. అయితే బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఆందోళన చేస్తాయని తెలిపారు. మరికొన్ని నెలల్లో జరగనున్న బిహార్ అసెంబ్లీఎన్నికలు జరగనున్నాయని పేర్కొన్నారు. వాటి లక్ష్యంగా ఓటు హక్కు తొలగించేందుకు ఎన్నికల సంఘం తన వంతు ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్ అధికార్ యాత్ర ప్రారంభ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాష్ట్రీయ జనతాదళ్ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్, ఆ పార్టీ నేత తేజస్వీ యాదవ్‌తోపాటు ఇండియా కూటమికి చెందిన నేతలు పలువురు పాల్గొన్నారు. ఆగస్ట్ 17వ తేదీన సాసారాంలో ప్రారంభమైన ఈ యాత్ర సెప్టెంబర్ 1వ తేదీతో పట్నాలో ముగియనుంది.

## కతువా జిల్లాలో భారీ వరదలకు నలుగురి మృతి

**శ్రీనగర్, ఆగస్టు 17:** జమ్మూకశ్మీర్‌లోని కథువా జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గత రాత్రి కురిసిన భారీ వర్షాలు నలుగురి ప్రాణాలను బలితీసుకున్నాయి. మరికొందరు గాయపడ్డారు. వరద ప్రవాహం కారణంగా ఒక గ్రామానికి బాహ్య ప్రపంచంతో పూర్తిగా సంబంధాలు తెగిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. ఈ ప్రకృతి విపత్తు కారణంగా జిల్లాలో తీవ్ర నష్టం వాటిల్లింది. రైల్వే ట్రాక్‌తో పాటు జాతీయ రహదారి కూడా దెబ్బతిన్నట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌పైనా వరద ప్రభావం పడిందని ఆయన 'ఎక్స్'లో వెల్లడించారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, పౌర, సైనిక, పారామిలిటరీ బలగాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ దుర్ఘటనపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఆయన, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రభావిత ప్రాంతాల్లో తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని, బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో కథువా జిల్లా యంత్రాంగం ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. నదులు, వాగులు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించింది. ఆకస్మిక వరదల ముప్పు పొంచి ఉన్నందున అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు మానుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



## పాకిస్థాన్‌లో పట్టాలు తప్పిన ప్యాసింజర్‌రైలు

**కరాచి, ఆగస్టు 17:** పొరుగుదేశంలో ప్యాసింజర్‌రైలు పట్టాలు తప్పింది. ఆదివారం పెషావర్ నుంచి కరాచీకి వచ్చే ప్యాసింజర్‌రైలులోని నాలుగు బోగీలు ఆకస్మికంగా పట్టాలు తప్పాయి. లోధ్రాన్ రైల్వేస్టేషన్ సమీపంలో ప్రయాణీకులతో బయలుదేరిన ప్యాసింజర్‌రైలు ఆకస్మికంగా పట్టాలు తప్పింది. ఈరైలు కరాచీకి చేరుకునేలోపే ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరో 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్నవెంటనే రైల్వే అధికారులు సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. పట్టాలు తప్పిన బోగీల్లో ఉన్న ప్రయాణీకులను బయటకు తీసారు. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించారు. లోధ్రాన్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ లుబ్నా నజీర్‌ప్రకారం మరో ఇద్దరు వ్యక్తులపరిస్థితి విషమంగా ఉంది. వీరంతా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదానికి గల కారణం ఇంకా నిర్ధారణ కాలేదు. ప్రమాదం తర్వాత ఈమార్గంలో కొన్ని గంటలపాటు రాకపోకలు నిలిపివేసారు. ట్రాక్ పునరుద్ధరించి తర్వాతనే రైళ్ల రాకపోకలు ప్రారంభం అయ్యాయి.



## ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు దక్షిణ కొరియా మద్దతు

### జైశంకర్ ధన్యవాదాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** పహల్గామ్ ఉగ్రదాడి, ఉగ్రవాదంపై పోరాటంలో దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి చో హ్యూన్ భారత్‌కు సంఘీభావం ప్రకటించారు. భారత ప్రభుత్వం, ప్రజలతో తమ దేశం నిలుస్తుందని పేర్కొన్నారు. జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చో హ్యూన్ దక్షిణ కొరియా ఉగ్రవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ విషయంలో తాము చాలా కఠినంగా, దృఢంగా ఉన్నామన్నారు. ఏదైనా ఉగ్రవాద దాడిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. భారత ప్రభుత్వం, భారత ప్రజలతో ఉంటామన్నారు.

## హిమాలయ రాష్ట్రాల్లో క్లౌడ్‌బరస్ట్‌లతో అతలాకుతలం



**శ్రీనగర్, ఆగస్టు 17:** జమ్మూకాశ్మీర్‌లో గత కొన్ని రోజుల నుంచి క్లౌడ్ బరస్ట్‌లు వరుస విషాదాలకు దారి తీస్తున్నాయి. గత గురువారం కిస్త్‌వార్‌లోని చషోటి గ్రామంలో క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. దీంతో 60 మంది చనిపోయారు. శనివారం కథువా జిల్లాలో క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో నలుగురు చనిపోయారు. ఇలా జమ్మూకాశ్మీర్‌లో విలయం సృష్టిస్తున్న క్లౌడ్ బరస్ట్‌తో అపారనష్టం జరిగింది. అతి తక్కువ సమయంలో,అతి తక్కువ భౌగోళిక ప్రాంతంలో, అతి ఎక్కువ వర్షపాతం పడటాన్ని క్లౌడ్ బరస్ట్‌అని అంటారు. 20 నుంచి 30 చదరపు కిలోమీటర్ల పరిధిలో గంటలకు 10 సెంటీమీటర్ల వర్షపాతం పడితే దాన్ని క్లౌడ్ బరస్ట్ అంటారు. ఒక్కోసారి ఉరుములు, పిడుగులతో భారీ స్థాయిలో కురిసే వర్షాల కారణంగా వరదలు సైతం వస్తుంటాయి. స్వల్ప పరిధిలో రెండు గంటల వ్యవధిలో 5 సెంటీమీటర్లు లేదా అంతకంటే ఎక్కువ వర్షపాతం పడితే మినీ క్లౌడ్ బరస్ట్ అంటారు. అయితే, తక్కువ సమయంలో కురిసే అన్ని భారీ వర్షాలను క్లౌడ్ బరస్ట్‌లు అనలేము. కొన్ని వాతావరణ పరిస్థితులు ఉంటేనే క్లౌడ్ బరస్ట్ అంటాము. రుతు పవనాలు దేశంలోకి ప్రవేశించినపుడు అరేబియా సముద్రంలోనుంచి తేమతో కూడిన గాలులు వీస్తాయి. ఇవి అధిక తేమ కలిగిన మేఘాలుగా మారతాయి. వాతావరణం లో వేడి వల్ల ఈ మేఘాలు కరుగుతూ ఉం టాయి. అలా కరిగి, కరిగి మేఘాలు బరువెక్కుతాయి. ఏదో ఒక చోట పేలిపోతాయి. అలా తక్కువ ప్రాంతంలో, తక్కువ సమయంలో భారీ వర్షం పడి వినాశనం జరుగుతుంది. 1970లో ఉత్తరాఖండ్‌లోని అలకనందా లోయలో క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ విధ్వంసం జరిగింది. అలకనందా నదికి వరద నీరు పోటెత్తటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. 1993లో ఉత్తరాఖండ్‌లోని పిథోరాఘర్ జిల్లా, మల్పా గ్రామంలో క్లౌడ్ బరస్ట్ కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో కైలాష్ మానస సరోవర్ యాత్రకు వెళుతున్న భక్తులు చాలా మంది చనిపోయారు. 2003 నుంచి 2004 మధ్య కాలంలో ఉత్తరాఖండ్‌లోని కులు, చమలీ ఏరియాలో మినీ క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. దీంతో కొండ ప్రాంతంలో ఆస్తి నష్టం సంభవించింది. 2010లో లడఖ్‌లోని లేహ్‌లో క్లౌడ్ బరస్ట్ కారణంగా పెను విషాదం చోటుచేసుకుంది. దాదాపు 200 మంది చనిపోయారు. వందల మంది గాయపడ్డారు. 2022 జమ్మూకాశ్మీర్‌లో అమర్‌నాథ్ గుహ దగ్గర క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో పలువురు చనిపోయారు.

## తెరుచుకున్న శబరిమలై: ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రధానాచార్యులు





**పతనంతిట్ట, ఆగస్టు 17:** కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్పస్వామి ఆలయం తలుపులు తెరుచుకున్నాయి. వార్షిక చింగం మాస పూజల కోసం శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఆలయ పూజారులు తలుపులు తెరిచారు. ప్రధాన పూజారి అరుణ్ కుమార్ నంబూద్రి తంత్రి కందరరు మహేష్ మోహనరు సమక్షంలో ఆలయ దీపాలను, ఆళి (పవిత్ర అగ్నిగుండం)ను వెలిగించారు. వేలాది మంది అయ్యప్ప భక్తులు భారీ వర్షాన్ని లెక్కచేయకుండా వేడుకను తిలకించారు. చింగం మాస పూజలను పూర్తి అయ్యే వరకు పడిపూజ కార్యక్రమం ప్రతిరోజూ సాయంత్రం 6:30 గంటలకు జరుగుతుంది. అదే సమయంలో సెప్టెంబర్ 20న పంబా నది ఒడ్డున గ్లోబల్ అయ్యప్ప సమావేశం జరుగుతుందని దేవాదాయ శాఖ మంత్రి వీఎన్ వాసవన్ ప్రకటించారు. ఇంత పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి కాబట్టి, ఒక చారిత్రాత్మక కార్యక్రమంగా నిలవనుందని తెలిపారు. వివిధ దేశాల నుంచి 3,000 మంది ప్రతినిధులు హాజరవుతారని భావిస్తున్నట్లు తెలిపారు. రూ.1,300 కోట్ల విలువైన మాస్టర్ ప్లాన్ సిద్ధంచేసామన్నారు. శబరిమల ప్రపంచ ఖ్యాతిని పెంచే లక్ష్యంతో జరిగే ఆ సమావేశంలో కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొంటారు. శబరిమల సంప్రదాయాలను కాపాడుతూ, భక్తుల ప్రయోజనాలను గౌరవిస్తూ, శబరిమలని ప్రపంచ తీర్థయాత్ర కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి వాసవన్ పేర్కొన్నారు. ప్రభుత్వం రూ.1,300 కోట్ల విలువైన మాస్టర్ ప్లాన్‌ను రూపొందించిందని తెలిపారు. అందులో శబరిమల విమానాశ్రయం, కొత్త రైల్వే లైన్ సహా వివిధ ప్రణాళికలు ఉన్నాయి. విమానాశ్రయం 2028 నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అదే సమయంలో జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో పథనంతిట్టలో ప్రధాన నిర్వాహక కమిటీ కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. పంబా, పెరునాడ్, సీతాథోడ్‌లలో అదనపు కార్యాలయాలు ఉంటాయి. ప్రతినిధులకు బస్సుల ద్వారా రవాణా, వసతి ఏర్పాట్లు చేయనున్నారు. పంబాతో సహా ఆ ప్రాంతంలోని ఆసుపత్రులలో ఆధునిక వైద్య సౌకర్యాలు కల్పించనున్నారు. వాహనాల పార్కింగ్ కొండపై ఉండనుంది. స్వచ్ఛంద సంస్థలు పారిశుద్ధ్యం, శుభ్రపరిచే విషయంలో సహాయం చేస్తాయి.

## ప్రియురాలికోసం కట్టుకున్న భార్యనే కడతేర్చిన బిజెపినేత

**అజ్మీర్, ఆగస్టు 17:** ప్రియురాలితో కలిసి జీవించేందుకు కట్టుకున్న భార్యనే అత్యంత దారుణంగా హత్య చేశాడో భర్త. ఈ ఘోరాన్ని కప్పిపుచ్చేందుకు దోపిడీ నాటకం ఆడినా, పోలీసుల విచారణలో అసలు నిజం బయటపడింది. రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జరిగిన ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. బిజెపినేత అయిన భర్తే ఈ దారుణానికి పాల్పడటం గమనార్హం. అజ్మీర్‌కు చెందిన బిజెపి నాయకుడు రోహిత్ సైనీకి సంజు అనే మహిళతో వివాహమైంది. అయితే, అదే ప్రాంతానికి చెందిన రీతూ సైనీ అనే మరో మహిళతో రోహిత్‌కు కొంతకాలంగా వివాహేతర సంబంధం ఉంది. ఈ క్రమంలో తమ బంధానికి భార్య సంజు అడ్డుగా ఉందని భావించారు. ఈ నెల 10న సంజు అనుమానాస్పద స్థితిలో ఇంట్లో మరణించారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టగా రోహిత్ పొంతనలేని సమాధానాలు చెప్పాడు. ఇంట్లోకి చొరబడిన దొంగలు, తన భార్యను హత్య చేసి విలువైన వస్తువులు ఎత్తుకెళ్లారని పోలీసులను నమ్మించే ప్రయత్నం చేశాడు. అయితే, అతని ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు తమదైన శైలిలో విచారించడంతో నేరాన్ని అంగీకరించాడు. ఈ కేసు వివరాలను అడిషనల్ ఎస్పీ (రూరల్) దీపక్ కుమార్ మీడియాకు వెల్లడించారు. "ప్రియురాలు రీతూ ప్రోద్బలంతోనే రోహిత్ తన భార్యను హత్య చేసినట్లు అంగీకరించాడు. తమ మధ్య నుంచి సంజును తొలగించుకోవాలని రీతూ ఒత్తిడి చేయడంతో ఈ దారుణానికి పాల్పడినట్లు తెలిపాడు.

ఘటన జరిగిన 24 గంటల్లోనే కేసును ఛేదించామని ఆయన వివరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన రోహిత్ సైనీతో పాటు, హత్యకు ప్రేరేపించిన అతని ప్రియురాలు రీతూ సైనీని కూడా అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇద్దరినీ అదుపులోకి తీసుకుని మరింత లోతుగా విచారిస్తున్నారు.

## న్యూయార్క్‌లో కాల్పుల కలకలం.. ముగ్గురి మృతి

**వాషింగ్టన్, ఆగస్టు 17:** అమెరికాలో కాల్పుల ఘటన కలకలం రేపింది. న్యూయార్క్ సిటీలోని రద్దీగా ఉన్న ఓ క్లబ్‌లో గుర్తుతెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మృతి చెందారు. మరో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. న్యూయార్క్ సిటీలో తుపాకీ హింస రికార్డు స్థాయిలో తగ్గిపోయిన వేళ ఈ కాల్పులు చోటుచేసుకున్నాయి. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో క్లబ్‌లో ఓ వివాదం చెలరేగిన తర్వాత పలు ఆయుధాలతో ఈ కాల్పులు జరిగినట్లు అనుమానిస్తున్నామని న్యూయార్క్ పోలీసు కమిషనర్ జెస్సికా టిష్ వెల్లడించారు.

ఘటనాస్థలం నుంచి 36 షెల్ కేసింగ్‌లను, సమీపంలోని వీధిలో ఓ తుపాకీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మృతుల వయసు 27 నుంచి 61 యేళ్ల మధ్యలో ఉంటుందని చెప్పారు. గాయపడిన వారిలో ముగ్గురు మహిళలు ఉన్నారని, వారంతా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.



## పదవీ కాంక్షలేదు: ఆసిఫ్ మునీర్


**ఇస్లామాబాద్, ఆగస్టు 17:** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ తనను తాను రక్షకుడిగా చెప్పుకునేందుకు తాపత్రయపడుతున్నారు. రాజకీయాలు, అత్యున్నత స్థానాలపై పదవీ కాంక్ష లేదని ప్రకటించడం గమనార్హం. దేశ సేవ కోసమే భగవంతుడు తనను పుట్టించాడని.. ప్రజలను కాపాడటం తప్ప తనకు మరో ఆలోచన ఉండదని అన్నారు. పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీని బలవంతంగా గద్దెదించి దేశ సైనిక దళాల ప్రధానాధికారి ఆసీం మునీర్ ఆ స్థానాన్ని ఆక్రమించనున్నారంటూ గత కొద్ది రోజులుగా వస్తున్న వార్తలపై ఆయన స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో రాజకీయగా ఉద్రిక్తతలను సృష్టించడానికి కొందరు ఇటువంటి వార్తలను ప్రచారం చేస్తున్నారన్నారు.

## గాజా పౌరులకు వీసాలు నిలిపివేసిన యుఎస్

**వాషింగ్టన్, ఆగస్టు 17:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గాజా ప్రజలపై మరో పిడుగు పడింది. ఇకపై గాజా ప్రజలకు వీసాలు నిలిపివేస్తున్నట్లు అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. ఇజ్రాయెల్ దాడుల్లో గాయపడిన అనేకమంది ప్రజలు చికిత్స కోసం యుఎస్‌కు వస్తున్నారని ట్రంప్ యంత్రాంగానికి ఫిర్యాదు అందడంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. తాత్కాలిక వైద్య-మానవతా వీసాలను జారీ చేయడానికి ఉపయోగించే ప్రక్రియపై సమీక్ష నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా గాజా ప్రజలకు అన్నిరకాల వీసాలు నిలిపివేస్తున్నామని అమెరికా విదేశాంగ శాఖ వెల్లడించింది.







## భారత్ గడ్డపైకి అడుగుపెట్టిన శుభాంశు శుక్లా

### ఢిల్లీ సీఎం, కేంద్ర మంత్రులు ఘనస్వాగతం

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** యాక్సియం-4 మిషన్‌తో భారత రోదసి చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వ్యోమగామి శుభాంశు శుక్లా భారత్‌కు చేరుకున్నారు. అంతరిక్ష యాత్ర విజయవంతమయ్యాక అమెరికాలో ఉన్న ఆయన, ఆదివారం తెల్లవారుజామున స్వదేశానికి విచ్చేశారు. ఈ నేపథ్యంలో ఆయనకు భార్య కామ్నా శుక్లా, కుమారుడు సమక్షంలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా శుభాంశుకు ఘన స్వాగతం పలికారు. శుక్లాశుభాంశు స్వదేశానికి చేరుకోవడం భారత్‌కు గర్వకారణమైన క్షణంగా కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ అభివర్ణించారు. భారతదేశానికి గర్వకారణమైన క్షణం అని ఇస్రోకు కీర్తినిచ్చే క్షణం అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇందుకు దోహదపడిన వ్యవస్థకు కృతజ్ఞత తెలుపుతూ, దేశ అంతరిక్ష పరిశోధనలు భారత్‌సైతం చేయగలిగిందన్నారు. భారతమాత దిగ్గజ పుత్రుడు శుభాంశు శుక్లా ఈరోజు తెల్లవారుజామున ఢిల్లీలో అడుగుపెట్టారు. ఆయనతో పాటు మిషన్ గగన్‌యాన్‌కు ఎంపికైన వ్యోమగాముల్లో ఒకరైన గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ కూడా ఉన్నారని మంత్రి తెలిపారు. యాక్సియం4 మిషన్ విజయవంతం తర్వాత తొలిసారి భారత్‌కు వస్తున్నానంటూ శుక్లా శనివారం పోస్టు ద్వారా తెలిపారు. స్వదేశానికి తిరిగి వచ్చేందుకు విమానంలో కూర్చున్నప్పుడు భావోద్వేగానికి గురైనట్లు చెప్పారు. మిషన్ కోసం గతేడాది నుంచి తన స్నేహితులు, కుటుంబసభ్యులకు దూరంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇది తనను ఎంతో బాధించిందని పేర్కొన్నారు. వారిని కలిసి తన అనుభవాలను పంచుకునేందుకు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానని అన్నారు. అయితే భారత్‌కు వచ్చిన శుక్లా, సోమవారం మోదీతో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈనెల 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవంలో కూడా శుక్లా పాల్గొంటారని వెల్లడించాయి. ఇటీవల నిర్వహించిన యాక్సియం4 మిషన్ ప్రయోగం విజయవంతమైంది. రోదసిలో 18 రోజులు గడిపి మానవాళికి ప్రయోజనం కలిగించే పలు ప్రయోగాలను నిర్వహించిన శుభాంశు శుక్లా బృందం జులై 15న భూమికి తిరిగి వచ్చింది. ఆ వెంటనే వ్యోమగాములను క్వారంటైన్ సెంటర్‌కు తరలించారు. వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ (పోలండ్), టిబర్ కపు ఈ బృందంలో ఉన్నారు.

## బిగ్‌బాస్ విజేత ఎల్విస్ యాదవ్ ఇంటివద్ద కాల్పులు




**గురుగ్రామ్, ఆగస్టు 17:** ప్రముఖ యూట్యూబర్, బిగ్ బాస్ ఓటీటీ 2 విజేత ఎల్విష్ యాదవ్ నివాసం వద్ద కాల్పుల ఘటన తీవ్ర కలకలం రేపింది. హర్యానాలోని గురుగ్రామ్‌లో ఉన్న ఆయన ఇంటిపై ఈ తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులకు తెగబడ్డారు. ఉదయం 5 నుంచి 6 గంటల మధ్య బైక్‌పై వచ్చిన ముగ్గురు దుండగులు ఎల్విష్ యాదవ్ ఇంటిని లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు. దాదాపు 25 నుంచి 30 రౌండ్ల వరకు కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు వెల్లడించారు. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని వారు తెలిపారు. కాల్పులు జరిగిన సమయంలో ఎల్విష్ యాదవ్ (27) పని నిమిత్తం హర్యానా బయట ఉన్నట్లు తెలిసింది. అయితే, ఆయన కుటుంబ సభ్యులు, ఇంటి కేర్‌టేకర్ మాత్రం ఇంట్లోనే ఉన్నారు. ఈ భవనంలోని రెండు, మూడు అంతస్తుల్లో ఎల్విష్ కుటుంబం నివాసం ఉంటోంది. ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే గురుగ్రామ్ పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. సెక్టార్56 పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనపై ఉన్నతాధికారులు దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ ఘటనా స్థలం నుంచి ఫోరెన్సిక్ ఆధారాలను సేకరించింది. దుండగులను గుర్తించేందుకు సమీపంలోని సీసీటీవీ ఫుటేజీని పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. కాగా, ఈ ఘటనపై ఎల్విష్ యాదవ్ కుటుంబ సభ్యులు ఇంకాఅధికారికంగా పోలీసులకు ఫిర్యాదు చేయలేదని తెలిసింది. దుండగులు ఎందుకు కాల్పులకు తెగబడ్డారనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# సంక్షిప్తంగా..


## 4 కిలోమీటర్ల టార్గెట్‌ను ఛేదించిన ఉక్రెయిన్ సైనికుడు

### రష్యా సైనికుడిని హతమార్చి రికార్డు



**హైదరాబాద్, ఆగస్టు 17:** రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఉక్రెయిన్‌కు చెందిన ఓ స్నైపర్ అసాధారణ ప్రతిభతో ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసు కున్నాడు. ఏకంగా 13,000 అడుగుల (దాదాపు 4 కిలోమీటర్లు) దూరం నుంచి రష్యా సైనికుడిని గురితప్పకుండా కాల్చిచంపి చరిత్ర సృష్టించాడు. ఈ విషయాన్ని కీవ్‌పోస్ట్ పత్రిక అధికారికంగా ప్రకటించింది. పొక్రొవ్స్క్ ప్రాంతంలో ఆగస్టు 14న ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సైనిక వర్గాలు తెలిపాయి. స్థానికంగా తయారు చేసిన శక్తివంతమైన ఎలిగేటర్ 14.5 ఎంఎం రైఫిల్‌తో ఈ స్నైపర్ ఇద్దరురష్యాసైనికులను మట్టుబెట్టినట్లు సమాచారం. ఈ క్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతం చేయడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డ్రోన్ టెక్నాలజీనిఉపయోగించుకున్నట్లు మిలిటరీ జర్నలిస్ట్ యూరి బుటోస్వ్ ధ్రువీకరించారు.


## ఒడిశాలో 20 మెట్రిక్ టన్నుల బంగారం నిక్షేపాలు



**భువనేశ్వర్, ఆగస్టు 17:** ఒడిశాలో భారీ స్థాయిలో బంగారు ఖనిజ నిక్షేపాలు బయటపడినట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) ప్రకటించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సుమారు 10 నుంచి 20 మెట్రిక్ టన్నుల నిక్షేపాలను గుర్తించినట్లు తెలిపింది. సుందర్‌గఢ్, నవరంగ్ పూర్, కియోంజర్, దేవగఢ్ జిల్లాల్లో ఇప్పటికే బంగారు నిక్షేపాల వెలికితీత పెద్ద ఎత్తున కొనసాగుతోంది. ఈ క్రమంలో మైనింగ్ కార్పొరేషన్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఈ పరిశోధనలు చేపట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లో పసిడి ధర చుక్కలను అంటుతున్న వేళ ఒడిశాలో బంగారు నిక్షేపాల సంగతి బయటపడడంతో అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భారతీయ తాలిబన్ 'ఆర్ఎస్ఎస్'

### కాంగ్రెస్ సీనియర్‌నేత బికె హరిప్రసాద్





**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్)ను 'ఇండియన్ తాలిబన్లు'గా అభివర్ణిస్తూ కాంగ్రెస్ సీనియర్ నేత బీకే హరిప్రసాద్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆరెస్సెస్‌పై ప్రశంసలు కురిపించిన నేపథ్యంలో హరిప్రసాద్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై అధికార బిజెపి తీవ్రంగా స్పందించింది. జాతీయవాద సంస్థలను అవమానించడం, నిషేధిత సంస్థలను ప్రేమించడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని ఘాటుగా బదులిచ్చింది. కర్ణాటక ఎమ్మెల్సీ అయిన బీకే హరిప్రసాద్ మాట్లాడుతూ "దేశంలో శాంతికి భంగం కలిగించేందుకు వారు (ఆరెస్సెస్) ప్రయత్నిస్తున్నారు. నేను ఆరెస్సెస్‌ను తాలిబన్లతో మాత్రమే పోలుస్తాను. వాళ్లు భారతీయ్కతాలిబన్లు. అలాంటి వారిని ప్రధాన మంత్రి ఎర్రకోటనుంచి ప్రశంసిస్తున్నారని విమర్శించారు.

## 13 మంది చనిపోయారు: అంగీకరించిన పాకిస్థాన్

**కరాచి, ఆగస్టు 17:** భారత వాయుసేన జరిపిన ఆపరేషన్ సిందూర్ మెరుపు దాడుల్లో తమకు భారీ నష్టం వాటిల్లిన విషయాన్ని పాకిస్థాన్ ఎట్టకేలకు పరోక్షంగా అంగీకరించింది. ఈ సైనిక చర్యలో 13 మంది సైనిక సిబ్బంది సహా 50 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్టు ఘటన జరిగిన మూడు నెలల తర్వాత అంగీకరించింది. తమ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మరణించిన సైనికులకు మరణానంతరం శౌర్య పతకాలను ప్రదానంచేసి, ఈ నిజాన్ని ప్రపంచం ముందుఒప్పుకుంది. అధ్యక్ష భవనంలో జరిగిన ఓకార్యక్రమంలో ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆపరేషన్ సిందూర్ సమయంలో మరణించిన సైనిక సిబ్బందికి మరణానంతరం పురస్కారాలు అందజేశారు. ఈదాడుల్లో భోలారీ ఎయిర్‌బేస్‌పై జరిగిన దాడిలో మరణించిన స్క్వాడ్రన్ లీడర్ ఉస్మాన్ యూసఫ్‌కు 'తమ్ఘాఇబసాలత్' పురస్కారాన్ని ప్రకటించారు. ఆయనతో పాటు హవల్దార్ ముహమ్మద్ నవీద్, నాయక్ వకార్ ఖాలిద్, లాన్స్ నాయక్ దిలావర్ ఖాన్‌లకుమరణానంతరం ఈ పురస్కారాన్ని ఇచ్చారు. భారత దాడులు జరిగిన నూర్‌ఖాన్, సర్గోధా, జాకోబాబాద్, భోలారీ, షోర్‌కోట్ వైమానిక స్థావరాల్లో పలువురు గాయపడినట్లు కూడా సమాచారం.



# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

## సొసైటీలు అన్నదాతలకు ఉత్తమ సేవలందించాలి: ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**ఇందుకూరుపేట, (నెల్లూరు), ఆగస్టు 17, ప్రభాతవార్త:** అన్నం పెట్టే అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఇందుకూరుపేటలో ఉన్న అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీ చైర్మన్ అమర్నాథ్‌రెడ్డి, డైరెక్టర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ సొసైటీ చైర్మన్, డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన వారు రైతులకు ఉత్తమ సేవలు అందించాలని ఆమె అన్నారు. అమరేంద్రరెడ్డికి ఎలక్షన్ టైంలో మంచి పదవి ఇవ్వాలని ఆలోచించామని, కష్టపడే తత్వం ఉన్న వ్యక్తి అని, అందుకే సొసైటీ చైర్మన్‌గా నియమించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమ పాలన సాగిస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవతో రైతుల ఖాతాలో నగదు జమ చేశారని, తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారన్నారు. ఇటీవల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి మాట నిలబెట్టుకున్నారని వెల్లడించారు. సహకార బ్యాంకింగ్ వ్యవస్థ పటిష్టంగా ఉంటే రైతులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. రైతులకు ఎరువులు, పురుగు మందులు, ఆక్వా సాగు అధికంగా ఉన్న ప్రాంతాల్లో రైతులకు వేప మేతకు కూడా సొసైటీ అందిస్తుందని చెప్పారు. కొత్త చైర్మన్ రైతుల అవసరాలను దృష్టిలో రైతుల ప్రయోజనాలను కాపాడుతూ అభివృద్ధికి పాటుపడ తారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బ్యాంకు చైర్మన్ గండవరపు అమర్నాథ్‌రెడ్డి, డైరెక్టర్ పెనుబల్లి కృష్ణ చైతన్య, డైరెక్టర్ కూడలగుంట ప్రేమలత, జడ్పీ వైస్ చైర్మన్ జయలక్ష్మి, ఇందుకూరుపేట మండల అధ్యక్షుడు పవన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు రావిళ్ళ వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్ యాదవ్, దేవిరెడ్డి రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీ4 నుంచి మరో 'విజయ'ప్రస్థానం

## 5,465 బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా కృష్ణా మిల్క్ యూనియన్

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరికం లేని సమాజమే ధ్యేయంగా ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వినూత్న పీ4 విధానంలో మరో మైలురాయిగా నిలుస్తోంది ఈ "విజయ" ప్రస్థానం. విజయ బ్రాండ్ పేరిట పాలు, పాల ఉత్పత్తులను విక్రయిస్తూ.. పాడి రైతుల సంక్షేమంతో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కృష్ణా మిల్క్ యూనియన్ పీ4లో మేము సైతం అంటూ 5,465 గ్రామీణ బంగారు కుటుంబాలకు మార్గదర్శనం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చింది. ఈ మేరకు కృష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు, పాలకవర్గ సభ్యులు తాజాగా నందిగామ మండలం, మునగచర్లలో జరిగిన సామూహిక గోకులం కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు ప్రమాణ పత్రాలు అందజేశారు. వత్సవాయి మండలం నుంచి 1,524 బంగారు కుటుంబాలు, పెనుగంచిప్రోలు మండలం నుంచి 1,192, విస్సన్నపేట మండలం నుంచి 1,255, విజయవాడ గ్రామీణ మండలం నుంచి 747, చందర్లపాడు నుంచి 747 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆంజనేయులు ప్రకటించారు. బంగారు కుటుంబాల ఆర్థికస్థితిగతులను అధ్యయనం చేసి వారి జీవితాలను సాధికారత దిశగా నడిపించేందుకు అవసరమైన చేయూత అందించనున్నట్లు పేర్కొన్నారు. పాడి పశువుల కొనుగోలుకు కేడీసీసీ ద్వారా ఇచ్చే రూ. లక్ష చొప్పున రుణాలకు సంబంధించి వడ్డీని యూనియన్ భరిస్తుందన్నారు. పశు గ్రాసంతో పాటు పశు వైద్యసేవలు వంటి విషయాలపై యూనియన్ ప్రత్యేకంగా దృష్టిసారిస్తుందని.. అవసరం మేరకు సామూహిక గోకులాలు ఏర్పాటుచేసి వాటిని సద్వినియోగం చేసుకునేలా చేయిపట్టి నడిపిస్తామన్నారు. మహిళా పాడి రైతులను కూడా పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని.. పాడితో కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి అడుగులువేస్తామన్నారు. బంగారు కుటుంబాలకు చెందిన సభ్యులకు అవసరం మేరకు ఆరోగ్య సేవలు కూడా అందిస్తామని వివరించారు. మేలు జాతి పశు సంతతి, పాల ఉత్పత్తి వృద్ధికి వీలుగా పెయ్యి దూడలు పుట్టేలా లక్ష డోసుల లింగ నిర్ధారిత వీర్యాన్ని అందించేందుకు రూ. కోటి సహాయాన్ని కూడా కృష్ణా మిల్క్ యూనియన్ ప్రకటించింది. రూ. 150 విలువైన ఒక్కో డోసుకు రూ. 100 రాయితీ ఇవ్వనున్నట్లు వివరించింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ముఖచిత్రాన్ని మార్చే సత్తా పాడి పరిశ్రమకు ఉందని.. ఈ నేపథ్యంలో పాడితో పేదరికాన్ని తరిమికొట్టాలనే సంకల్పంతో వేల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చిన కృష్ణా మిల్క్ యూనియన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

ఇదే స్ఫూర్తితో మరిన్ని యూనియన్లు, స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తలు, వ్యక్తులు, ఇలా మనసున్న ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావొచ్చని కలెక్టర్ పిలుపునిచ్చారు.



పీ4 ప్రమాణ పత్రాలను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశకు అందిస్తున్న కృష్ణా మిల్క్ యూనియన్ నాయకులు

# వరస వివాదాల్లో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

### నిన్న దగ్గుబాటి, ప్రభాకర్ చౌదరి మధ్య మాటల యుద్ధం

### నేడు జూనియర్ ఎన్టీఆర్, లోకేష్‌ను ఉద్దేశించిన ఎమ్మెల్యే ఆడియో వైరల్

### అందరి చూపు అధిష్టానం పైనే

**అనంతపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం అర్బన్ శాసనసభ స్థానం నుంచి గత ఎన్నికల్లో మొదటి సారిగా ఎన్నికైన పారిశ్రామికవేత్త దగ్గుబాటి వెంకట ప్రసాద్ వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. మొన్న టిడిపి నేత, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరిని ఉద్దేశించి పరోక్షంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ విలేకరుల సమయం ఏర్పాటు చేసి ఆరోపణ స్పందిస్తే అదే రోజు అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి కూడా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేరు చెప్పి డైరెక్టుగా ఘాటుగా స్పందించి కడిగిపారేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక 14 నెల కాలంలో ఏదో విధంగా తనను బదనానం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాడని, కొందరి టిడిపి నాయకులు ఆత్మహత్య చేసుకున్నారని, మహిళా తాళిబొట్టులు తెంచారని, సొసైటీ భూములను కాజేశారని తదితర ఆరోపణలను తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఉద్దేశించి ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పలు ఆరోపణ లు చేశారు.. ఎమ్మెల్యే ఆరోపణలకు ప్రభాకర్ చౌదరి స్పందిస్తూ ఏడాదిన్నర కాలంలో అనంతపురం అర్బన్ లో ఎమ్మెల్యే దగ్గుబాటి పార్టీని బ్రష్టు పట్టించారని, అనంతపురం ఎమ్మెల్యే చర్యల వల్ల ఇతరు నియోజకవర్గాల్లో కూడా పార్టీకి చెడ్డ పేరు వస్తుందని, కార్యకర్తలను, ఇతరులను ఎమ్మెల్యే ఏ విధంగా బెదిరించాలన్నది నా వద్ద ఆరోపణలు ఉన్నాయని వెల్లడించారు. పార్టీకి చెడ్డ పేరు వస్తుందని నేను ఇంతవరకు చెప్పలేదని, ఇద్దరిపై వచ్చిన ఆరోపణలకు బహిరంగ చర్చకు సిద్ధమని, తేల్చుకునేందుకు సిద్ధమని ప్రభాకర్ చౌదరి సవాలు విసిరారు. ఇద్దరి మధ్య నెలకొన్న వివాదంపై టిడిపి అధిష్టాన వర్గం ఎలా స్పందిస్తుందో అన్నది పార్టీ క్యాడర్ లో చర్చ జరుగుతోంది.. సహజంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పై గత కొన్ని నెలలుగా వివిధ ఆరోపణలు వస్తున్నాయి. ఎమ్మెల్యే వర్గీయులు కబ్జాలకు పాల్పడుతున్నారు అని, కార్యకర్తలను బెదిరిస్తున్నారు అని, స్థల వివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారని, మద్యం షాపుల నిర్వహణలో దౌర్జన్యంగా వ్యవహరి స్తున్నారు అని, తదితర ఆరోపణలు బలంగా వచ్చాయి.. ఇందులో భాగంగా మద్యం మాఫియా డాన్ గా పేరున్న అనంతపురం టిడిపి నేత సుధాకర్ నాయుడు ను ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ వర్గీయులు హత్యకు ప్లానత్ చేసిన సంఘటన గతంలో చర్చనీయాంశం అయింది. ఈ విషయంలో సుధాకర్ నాయుడు జిల్లా ఎస్పీ జగదీష్ ని కూడా కలిసి ఫిర్యాదు చేశారు. పత్రికల్లో, టీవీల్లో ఈ సంఘటన వార్తలు అప్పట్లో ప్రముఖంగా వచ్చారు. ఆ సమయంలో రాయల సీమ జిల్లాల టిడిపి పరిశీలకుడు జోక్యం చేసుకొని ఎమ్మెల్యేను, సుధాకర్ నాయుడుని విజయవాడకు పిలిపించుకొని గట్టిగా మందలించారు. ఆ సంఘటనపై పార్టీ పెద్దలు జోక్యం చేసుకోవడం తో ఆ వివాదం సమీసి పోయి టీ కప్పులో తుఫానుగా మారిపోయింది. ఈ నేపథ్యంలో మొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మధ్య మాటల యుద్ధం జరిగింది. ఆరోపణలు, ప్రతి ఆరోపణలు చేసుకున్నారు. ఇది మర్చిపోకముందే ఆదివారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే ఆడియో వైరల్ అయ్యింది. జూనియర్ ఎన్టీఆర్ నటించిన వార్2 సినిమా ను అనంతపురంలో ఆడించే ప్రశ్నలేదని, తదితర విషయాలపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి మరో వ్యక్తితో మాట్లాడిన ఆడియో వివాదం ఆదివారం చర్చనీయాంశమైంది. ఆ ఆడియోతో తమకు సంబంధం లేదని ఎమ్మెల్యే చేసినప్పటికీ టిడిపిలో రసవత్తల చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయి అనంతపు రం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యవహారంపై విచారణకు ఆదేశించారు. అనంతపురం తో పాటు మరో రెండు అసెంబ్లీ స్థానాల్లో వివాదం వివాదాలు నెలకోడంతో ముగ్గురు ఎమ్మెల్యేలపై పార్టీ విచారణకు ఆదేశించింది.

# విభిన్న ప్రతిభావంతుల విద్యకు కార్యాచరణ

## 125 ఆటిజం కేంద్రాల ఏర్పాటుకు ఎస్ఎస్ఏ చర్యలు

**విజయవాడ, ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని విభిన్న ప్రతిభావంతులకు చదువు నేర్పడంతో పాటు వారి భవితకు బాటలు వేసేందుకు ఏపీ ప్రభుత్వం కీలక కార్యచరణ అమలె చేస్తుంది.ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) కృషి చేస్తోంది.ఇలాంటి విద్యార్థులను సాధారణ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా వారికి సమాన అవకాశాలు కల్పిస్తోంది. ట్యాబ్‌లలో 33 రకాల యాప్‌లను ఇన్స్టాల్ చేసి,బోధన చేయిస్తోంది. ఫ్యామిలీ యాప్‌కు పిల్లల ఐడీని లింక్ చేయడం ద్వారా విద్యార్థి ఎంత సేపు యాప్ ఉపయోగించారో పర్యవేక్షిస్తున్నారు. దివ్యాంగ విద్యార్థుల అభ్యున్నతి కోసం ఇప్పటికే 679 భవిత కేంద్రాలు ఏర్పాటు చేయగా...దేశంలో తొలిసారి ఆటిజం పిల్లల కోసం పట్టణాల్లో 125 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 85,046 మంది ప్రత్యేకావసరాలు కల్గిన విద్యార్థులకు ప్రత్యేక విద్యను అందిస్తున్నారు.ఏటా బడి బయట ఉన్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించేందుకు సర్వే చేస్తారు. గుర్తించిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేస్తున్నారు.భవిత కేంద్రాల్లో పిల్లలకు ఫిజియోథెరపీ,స్పీచ్‌థెరపీలతో పాటు ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో చెప్పిస్తున్నారు.తీవ్రమైన వైకల్యంతో పాఠశాలలకు రాలేని పిల్లలకు ప్రతి శనివారం వారి ఇంట్లోనే బోధన చేస్తున్నారు.చదువుకు సహాయంగా భత్యంగా ఇస్తున్నారు.దివా ్యంగ పిల్లలకు నెలకు రూ.600 చొప్పున రవాణా భత్యాన్ని అందిస్తున్నారు. ప్రాథమిక స్థాయిలో 3,932,సెకండరీ స్థాయిలో 4,058 మందికి ఈ భత్యాన్ని ఇస్తున్నారు. బాలికలకు నెలకు రూ.200 అదనంగా ఇస్తున్నారు. సొంతంగా బడికి రాలేని వారికి సహాయకుల భత్యాన్ని అందిస్తున్నారు. 1-8 తరగుల్లో నమోదై 40% హాజరు ఉన్న పిల్లల సహాయకులకు నెలకు రూ.600 చొప్పున ఇస్తున్నారు.ఇంటివద్దనే ఉండే వారికి పది నెలలకు రూ.3 వేలు ఇస్తున్నారు. ప్రాథమిక స్థాయిలో 6,790 మంది ఈ సహాయాన్ని పొందుతున్నారు.

వారంలో 3 రోజులు ఫిజియోథెరపి స్టులు భవిత కేంద్రాలను సందర్శించి సేవలు అందిస్తున్నారు.క్రీడల కోసం ప్రత్యేకంగా జిల్లాకు రూ.లక్ష వరకు వ్యయం చేస్తున్నారు.భవిత కేంద్రాల్లో రూ.7వేల చొప్పున గౌరవ వేతనమిస్తూ సహాయకులను నియమించారు.

### అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వఉద్యోగుల సమాఖ్య

# జాతీయ ఉపాధ్యక్షుడిగా అలపర్తి విద్యాసాగర్ ఎన్నిక

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడిగా అలపర్తి విద్యాసాగర్ ఎన్నికయ్యారు.న్యూఢిల్లీలో జరుగుతున్న అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ కార్యవర్గ సమావేశంలో ఎన్‌జిజిఓ ఆంధ్రప్రదేశ్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడుని జాతీయ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మూడు రోజుల తారీకులలో న్యూఢిల్లీ ఫరీదాబాద్ లో జరుగుతున్న అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య కార్యవర్గ సమావేశంలో 29 రాష్ట్రాల నుంచి రాష్ట్ర సంఘ నాయకులు పాల్గొన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి సుకుమార్ ఎన్నికను ప్రతిపాదిస్తూ అలపర్తి విద్యాసాగర్ పేరును జాతీయ ఉపాధ్యక్షుడిగా సూచించారు. జాతీయ కార్యవర్గ సభ్యులందరు.రాష్ట్రాల ప్రతినిధులు ఎన్నికను ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. ఎన్నికను ఏకగ్రీవంగా జరిగినట్లు ప్రకటించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆలపర్తి విద్యాసాగర్ జాతీయ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ తన బాధ్యతలో మరింత పెరిగాయని, జాతీయ స్థాయిలో జరిగే ఉద్యమాల కార్యాచరణ బాధ్యత కూడా తన మీద ఉంటుందని, ముఖ్యంగా జాతీయస్థాయిలో జరిగే సిపిఎస్ రద్దు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, లేబర్ కోడ్ వంటి అంశాలపై ఉద్యమించాల్సిన అవసరం ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమాన్ని, ఎన్నికలు నడిపించిన చైర్మన్ సుభాష్ లాంబ, ప్రధాన కార్యదర్శి సుకుమార్ కు జాతీయ కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన విద్యాసాగర్ ను సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి వి రమణ, ఆల్ ఇండియా వుమెన్ సబ్ కమిటీ కన్వీనర్ రాజ్యలక్ష్మి, విబిబివీ నాయకులు రవిశంకర్, కిషోర్ మరియు మాజీ నాయకులు మహమ్మద్ ఇక్బాల్ అభినందనలు తెలిపి సత్కరించారు.

# కొందరు పార్టీ రాష్ట్ర నేతలకు బిజెపి తెలంగాణలో అధికారంలోకి రావడం ఇష్టం లేదు: రాజాసింగ్

**హైదరాబాద్ (గోషామహల్), ఆగస్టు 17, ప్రభాతవార్త:** తెలంగాణ బిజెపి అధ్యక్ష పదవిని మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావుకు అప్పగించడాన్ని నిరసిస్తూ నిరసనగా రాజాసింగ్ బిజెపి గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. వెంటనే శాసనసభ్యుడు రాజాసింగ్ రాజీనామాను అధిష్ఠానం కూడా ఆమోదించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ బిజెపి పార్టీపై గోషామహల్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.రాజాసింగ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు.ఆయన ఓ మీడియా చానల్ ప్రతినిధితో మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి ప్రభుత్వం రాదు అని మరోసారి సంచలమైన వ్యాఖ్యలు చేశారు.ప్రతి జిల్లాలో నా మనిషే అంటే ఎన్నో ఏళ్ల నుండి ప్రాణంపెట్టి పని చేసిన పాత కార్యకర్తలు ఎక్కడికి పోవాలి అన్నారు.బిజెపి అధిష్టానం కూడా తెలంగాణ రాష్ట్రంపై దృష్టి సారించడం లేదని,ఇతర రాష్ట్రాల మీద ఉన్న శ్రద్ధ తెలంగాణ రాష్ట్రంపై లేదన్నారు.బిజెపి అధిష్టానానికి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని ఇష్టం లేదని మరోసారి సంచలమైన వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలోని పెద్ద బాబులు చెప్పిందే అధిష్టానం వింటుందన్నారు.వాళ్ల పేర్లు చెప్పలేను అన్నారు. వాళ్ల వల్ల తెలంగాణ బిజెపికి చాలా నష్టం జరుగుతుందని శాసన సభ్యులు రాజాసింగ్ తీవ్రఆరోపణలు చేశారు. బిజెపి గతంలో రాజా సింగ్ రాజీనామాను అమోదించి నప్పటికి మరోసారి తాజాగా చేసిన వ్యాఖ్య లపై అధిష్టానం ఏవిధంగా స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉందే.

# 20 నుంచి సిపిఐ రాష్ట్ర మహాసభలు

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** సమసమాజమే లక్ష్యంగా ఆవిర్భవించి అనేక త్యాగాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 20 నుంచి 22 వరకు మూడు రోజులు పాటు మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో జరగనున్నాయి.

# వరద ముంపు ప్రాంత ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి రావాలి : కమిషనర్ ధ్యానచంద్ర



## నగరపాలక సంస్థ సిబ్బందికి సహకరించమని విజ్ఞప్తి

### వినకపోతే పోలీసు,రెవెన్యూ శాఖలసహకారంతో పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశాలు

**విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 17,ప్రభాతవార్త:** కొండ ప్రాంతాల్లో,వరద ముంపు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి రావాలని,మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఆదివారం సాయంత్రం శాఖాధిపతులు,స్పెషల్ ఆఫీసర్లతో ఆయన టెలికాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదానికి గురయ్యే అవకాశమున్న ఇల్లులు ఎన్ని,అందులో నివసిస్తున్న ప్రజలు ఎంతమంది ఉన్నారు అని అసిస్టెంట్ సిటీ ప్లానర్‌లను అడగ్గా సర్కిల్-1 అసిస్టెంట్ సిటీ ప్లానర్ చంద్రబోస్ కొండ ప్రాంతాల్లో ప్రమాదానికి గురయ్యే ఇళ్ళు 10 ఉన్నాయని,సర్కిల్-3 అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు 15 ఉన్నాయని,15లో అత్యంత ప్రమాదానికి గురిఅయ్యే ఇల్లు రెండు ఉన్నాయని, వారికి ఎంత అవగాహన కల్పించినా వారు ఇప్పుడు కాదు తర్వాత వెళ్తామని దాటేస్తున్నారని తెలిపారు. దాంతో కొండ ప్రాంతాల్లో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న ఇళ్ళను పూర్తి స్థాయిలో పరిశీలించి సంపూర్ణ నివేదికను తమకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వరద హెచ్చరికలు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ జారీ చేసిన దగ్గర నుంచి విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు వరద ముంపు కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు హెచ్చరికలు జారీ చేసి, సురక్షిత ప్రదేశాలకు తరలిరావాలని అవగాహన కల్పిస్తున్నప్పటికీ వారు వినని పక్షంలో పోలీసు, రెవిన్యూ శాఖ సహకారంతో వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ముంపు ప్రాంతానికి దగ్గరలో అన్ని వసతులు కల్పించిన ఒక పునరావాస కేంద్రం ఉండేటట్లు ఖచ్చితంగా చూసుకోవాలని,ఎస్టేట్ ఆఫీసర్ ఏ.శ్రీధర్‌ను ఆదేశించారు. ప్రతి పునరావాస కేంద్రంలో ప్రజలకు భోజన సదుపాయాలను ముందుగానే ఏరాపటు చేసుకోవాలని ఆదేశించారు. స్పెషల్ ఆఫీసరుల తమ తమ వార్డుల్లో గల వర్షపు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి ఖచ్చితంగా అవగాహన కల్పించి హెచ్చరికలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.

# అద్దెకు దిగుతామంటూ ఇళ్ల యజమానుల బ్యాంకు ఖాతాలు వివరాల సేకరణ

## కొత్తపద్ధతిలో మోసానికి సైబర్ నేరగాళ్లు

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** సైబర్ నేరాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఎప్పుడు ఎలా జరుగుతుందో తెలియకుండా వుండడంతో ఏ పాపం తెలియని అమాయకులు కేసుల్లో ఇరుక్కొని ఇక్కట్లు పడుతుండగా సైబర్ నేరగాళ్లు మాత్రం దర్జాగా అందినంత దోచుకుంటూ జల్సాగా జీవి స్తున్నారు. కొత్త తరహాలో వెలుగు చేసిన సైబర్ నేరాల్లో ముఖ్యమైనది అద్దె ఇంట్లో దిగుగూ ఇళ్ల యజమానుల ఆధార్ కార్డులు, బ్యాంకుల ఖాతాల వివరాలు తీసుకుని, వాటిని సైబర్ నేరాలకు సంబంధించిన లావాదేవాలకు వాడడం. ఈ తరహా నేరాల్లో సైబర్ నేరగాళ్లు మొదట అద్దె ఇంట్లోకి ది గుతారు. ఇంటి యజమాని ఆధార్ కార్డును తీసుకుంటారు. ఇంటి యజమాని ఆధార్ కార్డు వుంటేనే తాము పలానా వ్యక్తి ఇంట్లో అద్దెకు వుంటునా ్నమని, తమ కంపెనీ నమ్ముతుందని, ఇంటి అద్దె ఇస్తుందని నమ్మబలుకుతారు. దీని తరువాత ఇంటి యజమాని బ్యాంకు ఖాతాను, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డులు తీసుకుంటారు. వీటి ఆధారంగా లాగిన్ ఐడి, పాస్‌వర్డ్‌లు తీసుకుంటారు. వీటి ఆధారంగా సైబర్ నేరగాళ్లు నేరాలకు శ్రీకాకం చుడ తారు. ఇంటి యజమాని బ్యాంకు ఖాతాల ద్వారా సైబర్ నేకాలకు సంబంధించిన లావాదేవీలు నిర్వహిస్తారు. ఈ విషయం ఎప్పుడో కానీ ఇంటి యజమానులకు తెలియదు. తీరా తెలిసే సమయానికి పోలీసులు కేసు నమోదు చేసి వారిని నిందితులుగా చూపుతారు. అవసరం అయితే అరెస్టు చేసి వారిని జైళ్లకు కూడా పంపుతున్నారు. నగరంలోని సనత్‌నగర్‌కు చెందిన ఓ ఆటో డ్రైవర్ తన సొంత బావమరిదికి అడగగా ఆధార్ కార్డు, బ్యా ంకు ఖాతా వివరాలు, డెబిట్ కార్డు ఇచ్చాడు. మూడు నెలల తరువాత సదరు ఆటో డ్రైవర్ బ్యాంకు ఖాతాలో సైబర్ నేరాలకు సంబంధించి లక్ష లాది రూపాయల లావాదేవీలు జరుగుతున్నట్లు గుర్తించిన పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి విచారణకు పిలిచారు. తనకు ఇదంతా ఏమీ తె లియదని, తన బావమరిది అడిగితే ఇచ్చానని చెప్పగా అదంతా నీవు...నీ బావమరిది తేల్చుకోవాలి...అంటూ ఆటో డ్రైవర్‌ను అరెస్టు చేసి జైలుకు పంపారు పోలీసులు. ఇటువంటిదే శివార్లలో వెలుగు చూసింది. 20 వేల రూపాయలకు పెద్ద ఇంటిని తీసుకున్న సైబర్ నేరగాళ్లు ఈ క్రమంలో ఇం టి యజమానిని దోస్తీ చేసుకుని అతని బ్యాంకు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుని వీటి ద్వారా సైబర్ నేరాలకు దిగారు. ఈ కేసులో ఇంటి య జమాని బ్యాంకు ఖాతాలో 25 లక్షల రూపాయల సైబర్ నేరాల లావాదేవీలు జరిగినట్లు తేలింది.

ఈ నేరం వెలుగుచూసే సమయానికి సైబర్ నేరగాళ్లు ఉడాయించగా ఇంటి యజమాని పోలీసు కేసులో ఇరుక్కొని ఊచలు లెక్కపెట్టాల్సి వచ్చింది. ఈ తరహా మోసాలు దేశ వ్యాప్తంగా అనేకచోట్ల వెలుగు చూడడం ఆయా ప్రాంతాలలో సంచలనం రేపింది. బడా సైబర్ నేరగాళ్లు విదేశాల్లో వుంటుండగా వారికి అనుచరులుగా వుంటున్న వారు భారత్‌లోని ఉత్తర, తూర్పు రాష్ట్రాలలో వుంటున్నారు. వీరికి ఏజెంట్లుగా దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వారుంటున్నారు. ఈ ఏజెంట్లు కొందరు సబ్ ఏజెంట్లను నియమించుకుని తెలివిగా ఆయా బస్తీలలో వుండే ఆటో డ్రైవర్లు, సామాన్య కూలీల చేత బ్యాంకు ఖాతాలు తెరిపించి, వారికి కొంత క మీషన్ ఇస్తున్నారు.

ఇలాంటి కేసుల్లో కూలీలు, ఆటో డ్రైవర్లు పోలీసు కేసుల్లో ఇరుక్కోగా తాజాగా ఇళ్ల యజమానుల వంతు వచ్చింది. ముందుగా ఆయా ప్రాంతాలలో అద్దెకు వుండే ఇళ్లను కనుగొని సైబర్ నేరగాళ్లు అక్కడ దిగుతున్నారు. ఇంటి యజమాని అడిగినంత అద్దె ఇచ్చేందుకు సిద్ధమవ డంతో పాటు ఐదారు నెలల అడ్వాన్స్ కూడా ముందుగానే ఇచ్చేస్తున్నారు. అనంతరం వారి నమ్మకాన్ని చూరగొని ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతా లను, డెబిట్ కార్డులను తీసుకుని వీటి ఆధారంగా సైబర్ నేరాలకు సంబంధించిన లావాదేవీలు నడుపుతున్నారు. ఇక పోలీసులు కేసు నమోదు చేసి బ్యాంకు ఖాతాదారులను అరెస్టు చేసే సమయానికి నేరాలకు పాల్పడిన వారు ఉడాయిస్తున్నారు. ఎవరికి పడితే వారికి బ్యాంకు ఖాతాలు, ఆధార్ కార్డులు, డెబిట్ కార్డులు ఇవ్వకూడదని వారు హెచ్చరిస్తున్నారు.

# విదేశాలకు వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్న భారత్

### ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యానికి శ్రేయస్కరం

### ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం

### ఎంతో ప్రయోజనం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**వర్గల్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో దేశం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టగా, వ్యవసాయ ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి భారత్ చేరుకున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం సింగాయ పల్లిలో క్రిస్టల్ విత్తనోత్పత్తి సంస్థను పరిశీలించి వివిధ విభాగాలను ప్రారం భించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షిం చారు.

ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యానికి శ్రేయస్కరం కాగా, క్రిమిసం హారక మందుల వినియో గాన్ని తగ్గించి కంపోస్టు ఎరువుల వాడకంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆధునిక వ్యవసాయ విధానంతో విత్తన ఎంపిక నుండి పంట కోత వరకు ప్రయోజనం, అలాగే నీరు, ఎరువుల వినియోగం సరైన మోతాదులో ఉంటుందన్నారు. ముఖ్యం గా క్రిమిసంహారక మం దులు అధిక ఎరువుల వినియోగంతో సాగు నేల ఆరోగ్యం దెబ్బ తింటుం దని, దీనిని దృష్టిలో పెట్టుకొని సహజ పద్ధ తుల్లో పండించే సాగులో కంపోస్ట్ ఎరువులు వినియోగించి పర్యావరణానికి హాని కలగకుండా ఆరోగ్యకర పంట ఉత్పత్తులు చేసుకోవచ్చని చెప్పారు. అంతేకాకుండా వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించే నూతన వంగడాలను ప్రోత్సహించి వాతావరణ మార్పులు, తెగుళ్ల నుండి పంటలు కాపాడుకోవాలని కోరారు. కేంద్ర వ్యవసాయ, డైరీ రంగాన్ని ప్రోత్సహిస్తూ అవసరమైన నిధులు కేటాయించడంతో పాటు ఎంఎస్పీ పెంచుతూ పంటల బీమా పథకం వర్తింపజేస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో నీటి ఇబ్బందులు ఎదుర్కొనే క్రమంలో నీరు వృధా చేయకుండా భూమిలో చేర్చేందుకు దృష్టి పెట్టాలని, తద్వారా ప్రతి ఒక్కరికి ఎంతో ప్రయోజనం ఉంటుందని అన్నారు. ప్రధాని నరేంద్రమోడిపై ఎంత వత్తిడి వస్తున్నప్పటికీ ఇతర దేశాల పంట ఉత్పత్తుల దిగుబడుల జోలికి వెళ్లకుండా, దేశీయ వ్యవసాయం, రైతులను ప్రోత్సహిస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా ప్రపంచ దేశాలకు ధీటుగా భారత్‌ను గొప్ప ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దుతూ అమెరికా వంటి దేశాలకు ధీటైన సమాధానం చెబుతున్నట్లు వివరించారు.



క్రిస్టల్ విత్తనోత్పత్తి సంస్థలో పలు విభాగాలను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

సోమవారం 18 - ఆగష్టు - 2025



# పోల్నాటి లక్ష్మీ నారాయణ సేవలు ఆదర్శనీయం



**అన్నవరం , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :** అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ప్రసాదం విభాగం అధికారి పోల్నాటి లక్ష్మీ నారాయణ సేవలు ఉద్యోగులు అందరికీ ఆదర్శనీయమని పలువురు ప్రముఖులు, దేవస్థానం ఎంప్లాయిస్ యూనియన్ యావన్మంది సభ్యులు పేర్కొన్నారు. పంద్రాగష్టు వేళ ఆయనకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.దేవస్థానంలో ప్రసాదం విభాగం నిర్వహణ బాధ్యత అధిక శ్రమతో కూడినది. ఇచట డ్యూటీకి నిర్ణీత సమయపాలనంటూ ఉండదు. రద్దీ రోజులలో ప్రసాదం తయారీ, ప్యాకింగ్ పనులు తెల్లవార్లూ చేయించవలసి ఉంటుంది. దేవస్థానంలో స్వామి దర్శనం తరువాత వ్రతాలు, ప్రసాద విభాగాల ద్వారానే దేవస్థానానికి అధిక ఆదాయం సమకూరుతుంది. ఐతే మిగతా విభాగాలలో ఉద్యోగి నిర్వహణకు నిర్ణీత సమయం ఉంటుంది. ఈ విభాగంలో మాత్రం రద్దీ రోజులలో తెల్లవార్లూ శ్రమించాల్సిందే.ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న సందర్భంగా ఆయనను, ప్రసాదం విభాగం అధికారులు, సిబ్బంది, దేవస్థానం ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, స్థానిక పుర ప్రముఖులు యావన్మంది ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ పురస్కారం మరింత బాధ్యతను పెంచిందని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

# ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన ట్రస్ట్ కు విరాళం



**ఆత్రేయపురం , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :** పురాతన ఆలయంగా ప్రసిద్ధి చెందిన ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి, గోపాల స్వామి వారి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఐదు బుధవారాలు ఐదు ప్రదక్షణ లు స్వామిగా ప్రసిద్ధి కెక్కిన శ్రీ జగన్మోహిని కేశవస్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ర్యాలి చెందిన నరుకుల రామకృష్ణ మహాలక్ష్మి దంపతులు శ్రీ స్వామి వారి అన్నదాన పథకానికి రూ.5,016లు మరియు తణుకు చెందిన సుధీంద్ర రాజు జయశ్రీ దంపతులు స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి అన్నదాన పథకానికి రూ.5,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా ఆల య కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, జూనియర్ అసిస్టెంట్ మేడిద శ్రీను, దత్తు, శ్రీ స్వామి వారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు. అలాగే శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి దేవస్థానం నందు శ్రావణ మాసం సందర్భముగా ఈనెల 22 చివరి శుక్రవారం ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు. ఆలయ కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి తెలియజేశారు సామూహిక వరలక్ష్మి వ్రతాల్లో పాల్గొనే మహిళలు దేవస్థానం కార్యాలయం నందు గోత్ర నామాలు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే పూజలో పాల్గొనే మహిళలు పూజాసామగ్రి దేవస్థానం వారిచే ఉచితంగా అందిస్తామని. కావున యావన్మంది భక్తులు, గ్రామస్తులు విచ్చేసి కార్యక్రమును జయప్రదం చేయవలసినదిగా కోరారు.

# సత్యవాడలో నేడు శ్రీ వరాల కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ



**కె.గంగవరం , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :** కె.గంగవరం మండలం సత్యవాడ గ్రామంలో సోమవారం ఉదయం మహాగణపతి సుబ్రహ్మణ్యేశ్వరుడు, వరాల కనకదుర్గ అమ్మవార్ల నూతన విగ్రహ ప్రతిష్ఠ అర్చకులు యలమంచిలి కృష్ణమూర్తి శివా చార్య, ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతులమీదుగా జరగనున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. మహా పూర్ణా ఆహుతి, అగ్ని ప్రదక్షణం, శాంతి పఠణం ,అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు సలాది రమేష్, సర్పంచ్ సూర్యకళావతి శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షు లు సలాది సీతారాం, ఎంపీటీసీ సభ్యులు ఆదిలక్ష్మి వెర్రి బాబు, సౌభాగ్య లక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్ సలాది వెంకటరమణ గ్రామ ప్రజలు, యువత పాల్గొని వారి యొక్క సహాయ సహకారాలు అందిస్తున్నారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవములు



**ప్రత్తిపాడు , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త )** మండలంలోని ఒమ్మంగి గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక సహకారంతో సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించబడిన శ్రీ అలమేలుమంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ద్వితీయ కళ్యాణ వార్షిక మహోత్సవము ఈ ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించబడినది. ఉదయం స్వామివారి ఉత్సవమూర్తు లను గ్రామ పురవీధులలో ఊరేగించడం జరిగినది. స్వామివారి కల్యాణ మహోత్సవమును పురస్కరించుకుని పెళ్లి పీటలపై రామకుర్తి నరేష్, గంగా భవాని దంపతులు కూర్చుని స్వామివారి కల్యాణమును వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు. స్వామివారు అమ్మవార్ల ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చారు. కళ్యాణ మరియు బ్రహ్మోత్సవములను తొమ్మిది రోజులపాటు వేడుకగా నిర్వహించినట్లు శ్రీ బాలాజీ ఆలయ నిర్మాణ మరియు శ్రీవారి ఆలయఅభివృద్ధి కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# విశ్రాంతి ఉద్యోగుల సంఘ అధ్యక్షుని గా ' అడబాల ఏకగ్రీవం




**కాకినాడ రూరల్ , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :** కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎరువుల కర్మాగారం విశ్రాంతి ఉద్యోగుల సంఘ అధ్యక్షునిగా అడబాల వీవీ సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో విశ్రాంతి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం సంఘ అధ్యక్షులు పీటర్ జాన్ అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి రమణ మూర్తి కార్యదర్శి నివేదికను వివరించగా కోశాధికారి పి. సుదర్శన్ జమా ఖర్చుల వివరాలను అందించారు. అనంతరం జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికల్లో అధ్యక్షులుగా అడబాల వీవీ సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా పి. హనుమంతరావు, ప్రధాన కార్యదర్శిగా ఎంవి కృష్ణారావు, కార్యదర్శిగా యు. శ్రీనివాసరావు, కోశాధికారిగా డి. నాగేశ్వరరావు, ప్రచార కార్యదర్శిగా జె.నాగమహేష్ ఎన్నికయ్యారు . ఈ సందర్భంగా అడబాల మాట్లాడుతూ సభ్యులకు ఏ సమస్య వచ్చినా సంఘం అండగా ఉంటుందని అన్నారు. ప్రధాన కార్యదర్శి కృష్ణారావు మాట్లాడుతూ పెన్షన్ సమస్యలపై కోరమండల్ యజమాన్యం, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. కార్యదర్శి ఉప్పులూరి శ్రీనివాస రావు సమావేశానికి సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ వినాయక ఆలయ ప్రతిష్ఠ మహోత్సవానికి వైకాపా నేత మురళి రాజు రూ. 20 వేలు విరాళం



**ప్రత్తిపాడు , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :** సిరులిచ్చే శ్రీ వరసిద్ధి వినాయక ఆశీస్సులు ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ప్రత్తిపాడు నియోజవర్గ వైసీపీ నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు మరియు ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళిరాజు అన్నారు. మండలం లోని ధర్మవరం గ్రామంలో సీతంపేట వీధిలో శ్రీ లక్ష్మి వినాయక ఆలయం ప్రతిష్ఠ మహోత్సవంలో మురళి రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులకు రూ 20వేలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెదుకుర్తి సుశీల అబ్బాయి, గదుల శివ, బొల్లు నాగేశ్వరరావు, ఉర్లంకల చంద్రరావు, గింజల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి



**జగ్గంపేట , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :** రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు సూచించారు. ఆదివారం సాయంత్రం జగ్గంపేట పోలీస్ స్టేషన్లో ఎస్సై రఘునాథరావు జగ్గంపేట స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిం చారు. మీరంతా సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటు వంటి అసాంఘిక కార్యకలాపాలు, ఘర్షణలో పాల్గొన రాదని హెచ్చరించారు. రానున్న వినాయ క చవితి పండుగలు ఎటువంటి అసాంఘిక కార్య క్రమాలు కు,అల్లర్లకు దిగిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కె.గంగవరం,ఆగష్టు 17 , ( ప్రభాతవార్త )** గంగవరం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 2005-06 పదో తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం ను నిర్వహించారు. అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు హరిగోపాల రావు తోపాటు ఎంఈఓ ఆంజనేయులు మరో 10 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా 50 మంది పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**రౌతులపూడి,ఆగష్టు 17 , ( ప్రభాతవార్త )** మండలంలోని శ్రీకృష్ణుని దేవాలయాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆయా దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. గ్రామ పురవీధుల గుండాఉత్సవ విగ్రహాలను మంగళ వాయిద్యాలు, బాణ సంచాలతో ఊరేగిం చారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భారీ స్థాయిలో విచ్చేసి స్వామివారిని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ములగపూడి లోని సేనాపతుల రామాలయం వద్ద శ్రీ కృష్ణాష్టమి ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది గురుదేవుల ఆశీర్వాదం పొందిన శిష్యుల ఆధ్వర్యంలో ఇక్కడ శ్రీ కృష్ణాష్టమి ని నిర్వహిస్తారు. వారి మంత్రో చరణల తో ప్రత్యేక పూజలు చేశారు. ముందుగాఓం గుర్తు గల కాషాయ జెండాకి ప్రత్యేక పూజలు చేసి ఆవిష్కరించారు.

# చిన్న తరహా పరిశ్రమల ద్వారానే ఉపాధి కల్పన సులభతరం

**ప్రత్తిపాడు , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త )** భారతీయ వంటకాల్లో (సుగంధ ద్రవ్యాలు) మసాలపొడులు తప్పనిస అని గ్రామ ప్రముఖుడు సిద్ధా పెద్దకాపు పేర్కొన్నారు.మండలంలోని ధర్మవరం గ్రామంలో సత్తెమ్మ తల్లి ఆలయం సమీపంలో ఆదివారం చక్రవర్తుల స్వామికి చెందిన త్రినేత్ర ఫుడ్స్ అండ్ స్పైసీస్ చిన్నతరహ పరిశ్రమని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న తరహా పరిశ్రమ ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయని పిఠాపురం మండలం దొంతమూరు గ్రామానికి చెందిన చక్రవర్తుల స్వామి స్వయం ఉపాధి పొందుతూ పదిమందికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా త్రినేత్ర ఫుడ్స్ అండ్ స్పైసీస్ చిన్న తరహా పరిశ్రమని నెలకొల్పినట్టు చెప్పారు.సంస్థ అధినేత స్వామి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా కారంపొడి, పసుపు పౌడర్,సాంబారు పౌడర్, మటన్ పౌడర్,చికెన్ మసాలా పౌడర్,ధనియాల పౌడర్ తదితర సుగంధ ద్రవ్యాలను (మసాలా దినుసులు) తమ సంస్థ నైయనా స్పైసీస్ ద్వారా హెూల్సేల్ మరియు రిటైల్ గా విక్రయించడానికి సిద్ధంగా ఉన్నట్లు స్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో చక్రవర్తుల నారాయణరావు,సిద్ధా శ్రీనివాసరావు,దుగ్గన ప్రసాద్,మోగిలి దుర్గ,బుర్ర పెద్దకాపు,కందా రమణ,పెనుపోతుల శ్రీను,కృష్ణ, ఉలిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీయుడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం



**గోపాలపురం,ఆగష్టు 17 , ( ప్రభాతవార్త )** జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధులని.. ఏపియూడబ్ల్యూజే వేదికగా వర్కింగ్ జర్నలిస్టులందరు ఐక్యంగా ఉంటూ సమాజ శ్రేయస్సు కోసం పాటు పడడం అభినందనీయమని దేవరపల్లి సిఐ నాగేశ్వర్ నాయక్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన గోపాలపురంలో ఆదివారం ఎపియూడబ్ల్యూజే 69వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నియోకవర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఈ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న సిఐ నాగేశ్వర్ నాయక్ ఏపియూడబ్లూజే జండాను ఎగురవేశారు. ఏపియూడబ్ల్యూజే వ్యవస్థాపకులు మానికొండ చలపతిరావు చిత్రపటానికి సిఐతో పాటు సభ్యులందరు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలోని చికిత్స పొందుతున్న రోగులకు రొట్టెలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. ప్రజా స్వామ్యానికి నాల్గవ స్థంభమైన మీడియా, పత్రికా ప్రతినిధులు ఐకమత్యంతో మెలిగి సమాజాభివృద్దికి పాటు పడాలని ఆకాంక్షించారు. సమయ పాలన లేకుండా నిరంతరం వార్తల సేకరణలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న విలేకరుల పాత్ర సమాజంలో ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం, దేవరపల్లి ఎస్సైలు పి.మనోహర్, సుబ్రహ్మణ్యం, సిహెచ్సి సూపరింటిండెంట్ చైతన్యరాజు, ట్రైనీ ఎస్సై శివ గణేష్, నియోజకవర్గంలోని విలేకరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం



**జగ్గంపేట , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :** ఏపీయూడబ్ల్యూజే 68వ ఆవిర్భావ దినోత్సవం జగ్గంపేటలో ఆదివారం ఘనంగా జరిగింది. జగ్గంపేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చింతల రాంబాబు ఆధ్వర్యంలో నాలుగు మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు. ఏపీడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు పెనుగాడి సత్య సూర్యనారాయణ, ఏపీడబ్ల్యూజే అనుబంధ సంస్థ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి చిక్కాల మణికంఠ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభ్యుల హర్షద్వారాల నడుమ చిక్కాల మణికంఠ జెండా ఆవిష్కరించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో స్వీట్లు పంచి పండగ వాతావరణం తలపించారు.సీనియర్ ప్రసంగిస్తూ ఏపీడబ్ల్యూజే సుదీర్ఘకాలంగా జర్నలిస్టుల పక్షపతిగా ఎన్నో సమస్యలు పరిష్కారంకు కృషి చేసిందన్నారు, ఐజేయుకు అనుబంధ సంస్థగా నిబద్ధతతో విలేకరుల కష్టాల్లో అండగా నిలుస్తుందని తెలిపారు. గత పోరాటాల్లో అక్రిడేషన్ విషయంలో గాని, విలేకరుల హక్కుల సాధనలో గాని ఏపీయూడబ్ల్యూజే రాజీలేని పోరాటం సాగిస్తుందని స్పష్టం చేశారు.

# మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో కాంప్లెక్స్ వద్ద రద్దీ

## - ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు



**రావులపాలెం , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15వ తేదీ నుంచి అమల్లోకి తెచ్చిన స్త్రీ శక్తి ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని మహిళలు ఉత్సాహంగా వినియోగించుకుంటున్నారని రావులపాలెం ఆర్టీసీ డిపో మేనేజర్ వైవివిఎన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం ఆర్టీసీ డిపో పరిధిలో 75 శాతం బస్సుల్లో ఉచిత సౌకర్యం ఉందన్నారు. మొత్తం రావులపాలెం డిపోలో 62 బస్సులు ఉండగా 46 పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చున్నారు. అలాగే కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వెళ్ళే ప్రత్యేక బస్సుల్లో కూడా ఆదివారం నుంచి మహిళలకు ఉచిత సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. మొదటి రెండు రోజులు వాడపల్లి బస్సులకు ఈ సౌకర్యం వర్తింపజేయక పోవడంతో మహిళలు అసంతృప్తి వ్యక్తం చేయడంతో ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసిందని డిపో మేనేజర్ కుమార్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం నేపథ్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటి కప్పుడు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# రామారావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**శంకవరం , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావును మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ పరామర్శించారు. గత పది రోజులుగా అనారోగ్యంతో బాధపడటంతో మండల పార్టీ అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ బద్ది రామారావు ను నెల్లిపూడి లో గల ఆయన స్వగృహానికి, ఆదివారం ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ వెళ్లి పరామర్శించారు. అనారోగ్యం గల కారణాలు తెలుసుకొని త్వరగానే కోలుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట బద్ది రమణ తదితరులు ఉన్నారు

# కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం : రాష్ట్ర టీఎన్‌టియుసి ఉపాధ్యక్షులు శివ



**శంఖవరం , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :** కూటమి ప్రభుత్వం ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షుడు వెన్న శివ పేర్కొన్నారు మండలంలోని కత్తిపూడి లో గల ఆయన స్వగృహంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వెన్న శివ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమ ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు నియోజవర్గాన్ని స్థానిక శాసన సభ్యురాలు వ రుపులు సత్యప్రభ అని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని స్వర్గీయ వరుపుల రాజా ఆసియాల్ సాధనకై ఆమె పనిచేస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలోగాబు కృష్ణమూర్తి గాబు శివ కర్రి బుజ్జి లక్ష్మీ బాబు శ్రీను కీర్తి మురళి వెంకటరమణ జ్యోతుల శివ చక్రి ఉల్లి చక్రరావు వీర్లసూరిబాబు రాజ్యాల చిట్టి బాబు దొరబాబు అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎఎంసి వైస్ ఛైర్మన్ కు ఘన స్వాగతం



**అంబాజీపేట , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారోత్సవానికి వెళ్తున్న కొర్లపాటివారిపాలెంకు చెందిన కొర్లపాటి వెంకటేశ్వరరావు (ఢిల్లీ)కు ఘన స్వాగతం పలికారు. స్థానిక భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం నుండి భారీ ఊరేగింపుగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణతో కలిసి వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు కొర్లపాటివారిపాలెం నుండి బస్టాండ్ రోడ్డు మీదుగా వెళ్లి జీవిఎస్ఆర్ లేఔట్ వరకు ఊరేగింపుగా కూటమి శ్రేణులతో కలిసి వెళ్లారు. అక్కడ స్నేహితులు ఏర్పాటుచేసిన శీతల పానీయాలు స్వీకరించి, నాలుగు రోడ్ల సెంటర్ మీదుగా మార్కెట్ యార్డుకు చేరుకున్నారు. అనంతరం భారీ బాణాసంచా కాల్పులు నడుమ వైస్ చైర్మన్ గా ప్రమాణం చేశారు. అంతకు ముందు వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొర్లపాటి గోపి,శిరిగినీడి వెంకటేశ్వర రావు, నాగాబత్తుల శాంతకుమారి,అరిగెల సూరిబాబు, అల్లాడి రవి, మేడిది శ్రీనివాసరావు, మైపాల తాతాజీ, గూడాల ఫణి,రవణం రాము, దొమ్మేటి సాయికృష్ణ, అడపా బాబ్జి, గొలకోటి నరేష్, బొరుసు రాజా, వంగ చిన్న, కొప్పినీడి ఈశ్వర రావు, అరిగెల నాని, పితాని రామకృష్ణ, బండారు అబ్బులు, పితాని వెంకటేశ్వర రావు, నాగాబత్తుల సుబ్బారావు, మట్టపర్తి రమేష్, మట్టపర్తి వెంకటేశ్వరరావు,చప్పిడి సుబ్రహ్మణ్యం, సుంకర బాలాజీ, జున్నూరి ప్రసాద్, పత్తి శివ, సుంకర నాయుడు, నేదునూరి రాజకుమార్, అరిగెల బుజ్జి, వక్కపట్ల సుబ్రమణ్యం, నల్లా మౌళి,అడబాల సుబ్బరాజు, కొప్పినీడి మణికంఠ,నెల్లి వెంకటేశ్వరరావు, రవణం విజయ్, మేడిది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే మార్కెట్ కమిటీల ముఖ్య ఉద్దేశ్యం

**- ఎమ్మెల్సీ రాజశేఖర్, టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు సుబ్రహ్మణ్యం**
**- అంబాజీపేట ఏఎంసి పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం**



**అంబాజీపేట , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
రైతు సంక్షేమమే మార్కెట్ కమిటీల ముఖ్య ఉద్దేశ్యమని, రైతు శ్రేయస్సు కోసం పాలకవర్గం నిరంతరం కృషి చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం,టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం లు అన్నారు. అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం జరిగింది.పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్సీ రాజశేఖరం,టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యంతో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ ఆర్థిక కార్పొరేషన్ చైర్పర్సన్ రెడ్డి అనంత కుమారి, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 1971లో ఏర్పడిన అంబాజీపేట మార్కెట్ కమిటీకి ఇప్పటివరకు 12 మంది చైర్మన్లుగా పాలకవర్గాలు పనిచేశాయని, 13వ పాలకవర్గం చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు (ఢిల్లీ), పాలకవర్గ సభ్యులు రైతుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ పి.గన్నవరం నియోజకవర్గంలోని నగరం, అంబాజీపేట మార్కెట్ కమిటీల చైర్మన్ పదవులను జనసేన,టిడిపిలకు కేటాయించామన్నారు.టిడిపి, జనసేన పార్టీల నాయకుల సూచనల మేరకే పాలకవర్గాలను నియ మించామని తెలిపారు. రైతులకు ప్రయోజనం చేకూర్చేలా కూటమి ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పాలకవర్గానికి సూచించారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పాలకవర్గానిదేనన్నారు.మార్కెట్ కమిటీల ద్వారా ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అందించే పథకాలను రైతులకు చేరువ చేసేలా పాలకవర్గం పనిచేయాలన్నారు.అంతకుముందు చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, పాలక వర్గ సభ్యుల చేత ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రమాణం చేయించారు. చైర్మన్ శ్రీనివాస్ తన స్వగ్రామమైన అయినవిల్లి లంక నుండి భాజా-భజంత్రీలు, మేళ తాళాలతో భారీ ఊరేగింపుగా ముక్తేశ్వరం, అయినవిల్లి, నేదునూరు, ముక్కామల,పుల్లేటికుర్రు గ్రామాల మీదుగా అంబాజీపేట మార్కెట్ యార్డ్ కు తరలివచ్చారు. అలాగే వైస్ చైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు (ఢిల్లీ), పాలకవర్గ సభ్యులు ఆయా గ్రామాల నుండి ఊరేగింపుగా సభా ప్రాంగణానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ. రమేష్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, మద్దాల సుబ్బారావు, నల్లా పవన్, నగరం ఏఎంసీ చైర్ పర్సన్ పెనుమాల లక్ష్మి, సొసైటీ చైర్మన్లు అరిగెల సూరిబాబు,అల్లాడి రవి, సుంకర గణపతి రావు, గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి, దాసరి వీర వెంకట సత్యనారాయణ, మైపాల తాతాజీ, కొర్లపాటి గోపి, గూడాల ఫణి, రవణం రాము, దొమ్మేటి సాయికృష్ణ, నాగాబత్తుల సుబ్బారావు, సలాది పుల్లయ్య నాయుడు, అరిగెల బలరామ్మూర్తి, సలాది బాబురావు, వస్కా శ్యామ్, సయ్యపరాజు సత్తిబాబు రాజు,కొప్పినీడి ఈశ్వరరావు,అడపా బాబ్జి, మేడిది శ్రీనివాసరావు, సుంకర నాయుడు,అరిగెల బుజ్జి, దిగుమర్తి చిట్టిబాబు, మట్టపర్తి భారతి తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి'వెంకన్న' అన్నదాన భవనం నిర్మాణానికి 1 లక్ష విరాళం

**- స్వామివారి ఒక్క రోజు ఆదాయం రూ. 7.84, లక్షలు**



**ఆత్రేయపురం , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
ప్రముఖ పుణ్యక్షేత్రం గా శోభి ళ్ళుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఏడువారాల పూర్తి అయిన భక్తులు స్వామివారికి అష్టోత్తరపూజలు, నిత్య కళ్యాణం లలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం మేలుకొలుపు ఐశ్వర్య లక్ష్మి హోమం గోపూజ అష్టోత్తర శతనామావళి నిత్య కళ్యాణం బాలభోగం నివేదన పవళింపు సేవ తదితర కార్యక్రమాలను అర్చకులు ఘనంగా



నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి వారి దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఆలయ సన్నిధిలో నూత నంగా నిర్మిస్తున్న వకుళమాత అన్నదాన భవనం నిర్మాణానికి. కైకలూరు జిల్లా, భైరవపట్నం చెందిన గాదిరాజు నారాయణరాజు , అరుణ దంపతులు వారి కుటుంబ సభ్యులు రూ. 1,01,116 లు, విరాళంగా అందించారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ డిప్యూటీ కమిషనర్ . కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు, ముదునూరి వెంకటరాజు, మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు, శ్రీ స్వామి వారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు. వివిధ సేవలద్వారా స్వామివారికి ఒక్కరోజు ఆదాయం రూ,7, 84,206 లు ఆదాయం వచ్చినట్లు దేవస్థానం అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా త్రాగునీరు, ఉచిత ప్రసాద వితరణ అన్నప్రసాదలను దేవస్థానం ఉప కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రధర రావు ఏర్పాట్లను చేశారు.

# కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న బిజెపి నాయకులు పవన్



**అమలాపురం టౌన్ , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
అమలాపురం రూరల్ మండలం జనుపల్లి గ్రామంలో ఉన్న ఇస్కాన్ దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శనివారం ఉదయం నుంచి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ నేత నల్లా పవన్ ఆలయాన్ని సందర్శించి శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సామర్లకోట వ్యవసాయ మార్కెట్ కమిటీ బాధ్యతలు స్వీకరణ



**సామర్లకోట ,ఆగష్టు 17 , ( ప్రభాతవార్త )**
సామర్లకోట వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్త పాలకవర్గం ఆదివారం బాధ్యతలు చేపట్టింది. చైర్మన్ అందుగుల మణి కుమారి చక్రవర్తి, డైరెక్టర్ గా మల్లెపూడి గంగాధర్ బాధ్యతలు స్వీకరించారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప సహకారంతో ఈ పాలకవర్గం ఏర్పడింది. అందరి సహకారంతో మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని చైర్మన్ మణి కుమారి చక్రవర్తి తెలియజేశారు.

# రాజమండ్రిలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి లో ఏపీయూడబ్ల్యుజె 69వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఏపీయూడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు ఎం శ్రీరామ మూర్తి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.ముందుగా ప్రెస్ క్లబ్ వద్ద ఏపీయూడబ్ల్యూజే జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వర్ణాంధ్ర వృద్ధుల ఆశ్రమంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా వృద్ధులకు ఏపీయుడబ్ల్యుజే నాయకులు పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి స్వర్ణాంధ్ర వృద్ధుల ఆశ్రమం వ్యవస్థాపకులు గుబ్బల రాంబాబు మాట్లాడుతూ, జర్నలిస్టులు సమాజ శ్రేయస్సు కోరి పనిచేయాలని అన్నారు. శ్రీరామ్మూర్తి గారి ఆధ్వర్యంలో ఏపీయూడబ్ల్యూజే తరఫున ఇటువంటి సేవా కార్యక్రమాలు గతంలో అనేకం చేశారని గుర్తు చేశారు. సమాజంలో నిరాశ్రయులైన వారికి తమ సంస్థ అండగా నిలబడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు శ్రీరామమూర్తి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై ఏపీయూడబ్ల్యూజే నిత్యం పోరాడుతుందని చెప్పారు. జర్నలిస్టులు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించడంలో ఏపీయూడబ్ల్యూజే ఎప్పుడు ముందుంటుందని అన్నారు..
గత 68 ఏళ్లు యూనియన్ అందిస్తున్న సేవలను శ్రీరామమూర్తి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు పాల్గొన్నారు.

# ఆలయ పునః ప్రతిష్ట శంఖుస్థాపన..పాల్గొన్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు



**కోనసీమ బ్యూరో (మండపేట ) ,ఆగష్టు 17 , ( ప్రభాతవార్త )**
మండపేట 12వ వార్డు సూర్యాపేటలో ఆదివారం ఉదయం శ్రీ బసవేశ్వర స్వామి ఆలయ పునః నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మెన్, మండపేట వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పాల్గొన్నారు. విశేష పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు శిరంగి శ్రీనివాస్, యంద్ర బుజ్జి, అముజూరి శ్రీను, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కపిలేశ్వరపురం గోదావరి లో వరద ఉధృతి..లంక గ్రామాల్లో ఆందోళన

**కోనసీమ బ్యూరో (కపిలేశ్వరపురం ) ,ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
కపిలేశ్వరపురం వద్ద గోదావరి వరద ఉధృతి పెరుగుతుంది. దీంతో లంక గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు పరిస్థితి నీ రామచంద్రపురం అర్ డి ఓ దేవరకొండ అఖిల, తహసిల్దార్ శ్రీనివాస్ లు పర్యవేక్షిస్తున్నారు. విఆర్ఓ లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు.

# ప్రజా హృదయాల్లో చిరస్మరణీయుడు పర్వత చిట్టిబాబు


**శంఖవరం , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
దివంగత నేత మాజీ శాసనసభ్యుడు టిడిపి జిల్లా అధ్యక్షుడు పర్వత సత్య నారాయణ మూర్తి (చిట్టిబాబు) నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమం కోసం పోరాడే వారని ప్రజా హృదయాల్లో చిరస్మరణీయ వ్యక్తి అని పర్వత సురేష్ పేర్కొన్నారు. చిట్టిబాబు జయంతిని పురస్కరించుకుని మండలం లోని కత్తిపూడి గ్రామంలో గల సితారామ జూనియర్ కళా శాల నందు చిట్టిబాబు విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా చిట్టిబాబు నిరంతరం ప్రజల కోసమే పోరాడే వారని నియోజక వర్గంలో ఎవరకి ఏ సమస్య వచ్చిన తమ సమస్య గా



తీసుకుని వెంటనే పరిష్కారానికి కృషి చేసే వారని, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి చిట్టిబాబు అని, నేటికి ఆయన చేసిన సేవలు నియోజక వర్గం అంతటా వ్యాపించి ఉన్నాయి అని కొనియాడారు. శాశన సభ్యుని స్థాయి నుండి జిల్లా అధ్యక్ష పదవి వరకు ఎదిగిన చిట్టిబాబు లేక పోవడం ప్రజలు జీర్ణించుకోలేనిదిని ,కల్మషం లేని వ్యక్తిగా నిస్వార్థ నాయకుడు గా ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి అని, నిరంతరం ప్రజా శ్రేయస్సే ధ్యేయం గా కృషి చేసే వారని తెలిపారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో , కత్తిపుడి టిడిపి నేతలు గాబు కృష్ణ, కేళంగి జనార్ధన్, కొయ్యా రమణ,తెలుగు యువత అధ్యక్షుడు గాబు శివ, సాధనాల లక్ష్మీబాబు, దేశలింక వెంకటరమణ, నక్కా శ్రీను, రౌతు శివ, దూది సూరిబాబు, శంఖవరం నేతలు బుర్రా వాసు, రౌతు శ్రీనివాస్ తదితరులు . పాల్గొన్నారు

# ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- సీనియర్ జర్నలిస్ట్ లకు సత్కారం**



**అమలాపురం టౌన్ , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ 69వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు అమలాపురంలో ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా తొలుత ఏపీయూడబ్ల్యూజే పతాకాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.ఎన్.వి ప్రసాద్ ఎగురవేశారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు లను యూనియన్ సభ్యులు, నాయకులు ఘనంగా సత్కరించారు.

# కాకినాడలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 68వ వ్యవస్థాపక దినోత్సవం

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 68వ వ్యవస్థాపక దినోత్సవం కాకినాడలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం కాకినాడ రోడ్లు భవనాల అతిథి భవనంలోఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు అంజిబాబు,అధ్యక్షతన జరిగిన సమావేశంలోరాష్ట్ర ఉపాధ్యక్షులు స్వాతి ప్రసాద్,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సాంబశివరావు, శివన్నారాయణ హాజరయ్యారు. ముందుగా ఏపీయూడబ్ల్యూజే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత్రికేయుల వృత్తి చాలా కష్టంతో కూడుకున్నదని అన్నారు. ఇలాంటి తరుణంలో ప్రస్తుతం కొత్తగా వచ్చిన పాత్రికేయుల వార్తల్లో స్పష్టతను కోల్పోతున్నారని తెలిపారు. ఇలాంటి వారికి సీనియర్ జర్నలిస్టుల ద్వారా శిక్షణ ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. దేశంలోనే అతిపెద్ద యూనియన్ గా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భవించి పాత్రికేయుల సమస్యలపై నిరంతర పోరాటం చేయడాన్ని అభినందించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వాతి ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ఎక్కువ సభ్యత్వం గల యూనియన్ ఏపీడబ్ల్యూజే అని తెలిపారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం చూపుతోందన్నారు. క్రమశిక్షణ గల ఈ యూనియన్ లో ఎంతోమంది సీనియర్లు యూనియన్ ద్వారా సేవలు అందిస్తున్నారని స్పష్టం చేశారు. ప్రింట్, ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు అంజిబాబు, సాంబశివరావు, శివన్నారాయణ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న జర్నలిస్టుల సమస్యలపై స్పందించి యూనియన్ అండగా నిలబడిందని తెలిపారు. త్వరలో యూనియన్ భవనాన్ని కూడా నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. యూనియన్ ద్వారా అక్రిడేషన్ కమిటీలో ఎలక్ట్రానిక్ మీడియా నుండి దుర్రాని, ప్రింట్ మీడియా నుండి శివన్నారాయణ రెడ్డిని జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ప్రకటించింది. అనంతరం నూతనంగా నియమితులైన రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వాతి ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు యాదగిరి పరశురామ్, యనమదల రాజేష్ లను అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చేతుల మీదుగాఘనంగా సత్కరించారు. అలాగే గాంధీ నగర్ లో ఉన్న జనావళి వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు,బ్రెడ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

ఆట

# ఆసియా కప్ అత్యధికసార్లు భారత్‌కే



## 16 ఎడిషన్లలో 8 సార్లు విజయం

## శ్రీలంక 6, పాక్2 సార్లు విన్

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025 సందడి మొదలైంది. క్రికెట్ అభిమానుల ఆసక్తి అంతా ఇప్పుడు ఏషియా కప్‌పైనే ఉంది. ఈ మెగా టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి అదే నెల 28 వరకు యూఏఈలోని దుబాయ్, అబుదాబి నగరాల్లో జరగనుంది. ఈసారి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఈ టోర్నీని నిర్వహిస్తోంది. ఇది ఆసియా కప్ 17వ ఎడిషన్ కావడం విశేషం. ఈసారి ఈ టోర్నీని టీ20 ఫార్మాట్‌లో నిర్వహిస్తున్నారు. వాస్తవానికి, ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగడం ఇది మూడోసారి మాత్రమే. మిగిలిన 14 సార్లు వన్డే ఫార్మాట్‌లో జరిగింది. ఇప్పటి వరకూ జరిగిన ఏషియాకప్‌లో టీమిండియాదే అత్యధిపత్యం. ఆసియాలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నమెంట్ అయిన ఆసియా కప్‌ను 1984లో ఆసియా క్రికెట్ కౌన్సిల్ ప్రారంభించింది. 2016 నుంచి ఈ టోర్నమెంట్ ఐసీసీ ప్రధాన టోర్నమెంట్ల ఫార్మాట్‌కు అనుగుణంగా వన్డే లేదా టీ20 ఫార్మాట్‌లో జరుగుతోంది. ఈ టోర్నమెంట్‌ను టీ20 ఫార్మాట్‌లో నిర్వహించడంతో దీనికి ప్రాధాన్యత ఏర్పడింది. ఆసియా కప్ చరిత్రలో భారత్, శ్రీలంక, పాకిస్తాన్ జట్లు ఆధిపత్యం చెలాయించాయి. ముఖ్యంగా భారత్, పాకిస్తాన్, శ్రీలంక మధ్య జరిగే మ్యాచ్‌లు ఎప్పుడూ థ్రిల్లింగ్‌గా ఉంటాయి. ఈ టోర్నీలో అత్యధికంగా విజయం సాధించిన జట్టుగా భారత్ నిలిచింది. ఇప్పటివరకు టీమిండియా ఏకంగా 8 సార్లు (1984, 1988, 1991, 1995, 2010, 2016, 2018, 2023) విజేతగా నిలిచింది. ఆ తర్వాత శ్రీలంక 6 సార్లు (1986, 1997, 2004, 2008, 2014, 2022) ట్రోఫీని గెలుచుకుంది. పాకిస్తాన్ కూడా 2 సార్లు (2000, 2012) విజేతగా నిలిచింది. బంగ్లాదేశ్ మూడు సార్లు ఫైనల్‌కు చేరినా, ఇప్పటివరకు ఒక్కసారి కూడా టైటిల్ సాధించలేకపోయింది. ఈసారి ఆసియా కప్‌లో మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయి. వీటిని ఒక్కో గ్రూప్‌లో నాలుగు జట్ల చొప్పున రెండు గ్రూప్‌లుగా విభజించారు. భారత్ తన మొదటి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడనుంది. ఈ టోర్నీలో అత్యంత ఆసక్తికరమైన విషయం భారత్‌పాకిస్తాన్ మ్యాచ్‌లు. ప్రస్తుతం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, రెండు జట్లు ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. అంటే కనీసం లీగ్ దశలో ఒక మ్యాచ్ ఆడతాయి. ఒకవేళ ఇరు జట్లు సూపర్ ఫోర్ రౌండ్‌లోకి వెళ్తే, అక్కడ మరోసారి తలపడతాయి. ఇక ఫైనల్‌కు కూడా చేరితే, టైటిల్ కోసం మరోసారి పోరాడతాయి. ఈసారి భారత్, పాకిస్తాన్ మధ్య మూడు హైఓల్టేజ్ మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది.

# డ్యూరాండ్ కప్‌లో ఇండియన్ నేవీ ఎఫ్‌టి ఓటమి

## సెమీఫైనల్స్‌కు షిల్లాంగ్



**న్యూఢిల్లీ:** డ్యూరాండ్ కప్ తొలి క్వార్టర్ ఫైనల్‌లో షిల్లాంగ్ లాజోంగ్ ఎఫ్‌సి 2-1 తేడాతో ఇండియన్ నేవీ ఎఫ్‌టిని ఓడించి వరుసగా రెండో సెమీఫైనల్‌కు చేరుకుంది. విజయ్ మరాండి తొలి అర్ధభాగంలో భారత నేవీకి ఆధిక్యాన్ని అందించిన తర్వాత, దమైట్‌ఫాంగ్ లింగ్డో, ఎవర్‌బ్రైట్‌సన్ సనా మైలియంప్డా రెండవ అర్ధభాగంలో చేసిన గోల్స్ ఆతిథ్య జట్టుకు విజయాన్ని అందించాయి. షిల్లాంగ్ లాజోంగ్ 4-3-3 ఫార్మేషన్‌లో ప్రారంభమైంది. ప్రధాన కోచ్ బీరేంద్ర థాపా ఫ్రాంగ్కీ బువామ్, ఎవర్‌బ్రైట్‌సన్ సనా, షీన్ స్టీవెన్‌సన్‌లను మిడ్‌ఫీల్డ్‌లో డమైట్‌ఫాంగ్ లింగ్డో, ట్రెయిమికి లాముర్‌ోంగ్, గ్లాడీ ఖర్బులితోను, భారత నేవీ హెడ్ కోచ్ రామన్ రాయ్ తన జట్టును సాంప్రదాయ 4-4-2 ఫార్మేషన్‌లో రంగంలోకి దించారు. కెప్టెన్ భాస్కర్ రాయ్ గోల్‌ను కాపాడుతుండగా, శ్రేయాస్ వీజీ, విజయ్ మరాండి బరిలోకి దిగారు. మొదటి అర్ధభాగంలో 35వ నిమిషం వరకు చాలా తక్కువ అవకాశాలు మాత్రమే వచ్చాయి. రెండు నిమిషాల ముగింపులో భారత నేవీ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రెండు ఎండ్లలో గోల్ కీపర్లు అద్భుతమైన సేవ్‌లు చేసేలోపు గోల్ వచ్చింది. రెండవ అర్ధభాగంలో షిల్లాంగ్ లాజోంగ్ సమం చేసే క్రమంలో 69వ నిమిషంలో లక్కీ బ్రేక్‌తో చివరికి దమైట్‌ఫాంగ్ లింగ్‌డో ఇచ్చిన క్రాస్ బంతి గోల్ చేసింది. 79వ నిమిషంలో యువ ఆటగాడు ఎవర్‌బ్రైట్‌సన్ సనా గెలిచి పెనాల్టీని గోల్‌గా మార్చడంతో షిల్లాంగ్ లాజోంగ్ ఆధిక్యంలోకి వెళ్లి పెనాల్టీని గోల్‌గా మార్చాడు. దీంతో షిల్లాంగ్ లాజోంగ్ సెమీ ఫైనల్‌కు చేరుకుంది.



## స్క్వాష్ బేగా ఓపెన్‌లో..

# అనహత్ నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** ఎన్ఎస్‌డబ్ల్యూ స్క్వాష్ బేగా ఓపెన్‌లో తొలి పిఎస్ఎ కాపర్ ఫైనల్‌లో అనాహత్ సింగ్ నిష్క్రమించింది. నాల్గవ గేమ్‌లో గాయంతో వాకోవర్ ఇచ్చింది. ఆదివారం ఆస్ట్రేలియాలోని బేగాలో జరిగిన పిఎస్ఎ వరల్డ్ టూర్ ఈవెంట్-2025 ఎన్ఎస్‌డబ్ల్యూ స్క్వాష్ బేగా ఓపెన్‌లో భారత టీనేజ్ సంచలనం అనహత్ తన తొలి ఫైనల్‌లో రన్నరప్‌గా నిలిచింది. సెమీఫైనల్ సమయంలో చీలమండ గాయం కారణంగా ఆ యువతి తన విజయ పరంపరను కొనసాగించలేకపోయింది, దీంతో ఆమె ఈజిప్టుకు చెందిన హాబీబా హానితో జరిగిన నాల్గవ గేమ్‌లో 11-9, 5-11, 8-11, 4-10 తేడాతో ఫైనల్ మ్యాచ్ నుండి వైదొలగాల్సి వచ్చింది. ప్రపంచ 53వ ర్యాంకర్ అనాహత్ ఈ టోర్నమెంట్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి వరల్డ్ టూర్‌లో తన తొలి ఫైనల్‌కు చేరుకుంది. ఇది ఆమె మొదటిసారిగా ప్రపంచంలోని టాప్ 50 ర్యాంక్ క్రీడాకారిణుల జాబితాలోకి ప్రవేశించడానికి కూడా సహాయపడుతుంది. ఫైనల్లో, అనాహత్ మెరుగైన ఆరంభాన్ని ఇచ్చి ప్రారంభ గేమ్‌ను 11-9 తేడాతో గెలుచుకుంది. కానీ తర్వాత ఆమె గాయం తీవ్రం కావడంతో ఆమె యువ ఈజిప్షియన్ క్రీడాకారిణి వేగాన్ని అందుకోలేకపోయింది. దీంతో రెండవ గేమ్‌ను కోల్పోయింది. 17 ఏళ్ల ఆమె మూడవ గేమ్‌లో పోరాటం కొనసాగించినా కానీ 8-11తో దగ్గరగా ఓడిపోయింది.

## ఆసియా కరాటే ఛాంపియన్‌షిప్‌లో

# హృదాన్‌కు స్వర్ణం

## 7 పతకాలతో ముగిసిన భారత్ పోరు




**న్యూఢిల్లీ:** ఆసియా కరాటే యూత్ ఛాంపియన్‌షిప్-2025ను భారత్ 7 పతకాలతో ముగించింది. హ్రిడాన్ జట్టు గతంలో మూడు పతకాలు సాధించిన ప్రదర్శనను మెరుగుపరుచుకోవడంతో ఈ సారి స్వర్ణంతో మెరిసింది. చివరి రోజు ఆదివారం హృదాన్ స్వర్ణంతో టోర్నమెంట్‌ను ముగించాడు. ఈ నెల 12 నుండి చైనాలోని లిన్పింగ్‌లో జరిగిన 2వ ఆసియా యూత్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ కరాటే జట్టు స్వర్ణంతో సహా మొత్తం ఏడు పతకాలను గెలుచుకుంది. కుమితేలో 4 మరియు కటాలో 3 పతకాలు గెలుచుకున్న యువ భారత బృందం. అండర్ 14 విభాగంలో హృదాన్ (50 కిలోల కుమితే) స్వర్ణం సాధించగా, కుష్ (40 కిలోల కుమితే) రజతంతో సరిపెట్టుకున్నాడు. క్యాడెట్‌లో లోహిత్ (63 కేజీల కుమితే). రైనా ( అండర్ 10 కటా) కాంస్య పతక విజేతల్లో ఉన్నారు. అండర్ 12 (45 కిలోల కుమితే) విభాగంలో విభు భారత్ పతకాల జాబితాలో మరో కాంస్యం సాధించాడు. హృదాన్, అర్మాన్, కుష్‌లతో కూడిన అండర్ 14 కటా జట్టు, శ్రేయాన్ష్, తుషార్, వశిష్ట్‌లతో కూడిన క్యాడెట్, జూనియర్ కటా టీమ్ ఒక్కో కాంస్యం గెలుచుకుంది. కాగా గత ఎడిషన్‌లో భారత బృందం కేవలం మూడు పతకాలు మాత్రమే గెలుచుకుంది.

# మహిళల వన్డేలో భారత్ ఓటమి

## 9 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం

**న్యూఢిల్లీ:** మహిళల వన్డే మూడో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా చేతిలో భారత్ ఓటమి చెందింది. 9 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. అయితే ఇప్పటికే జరిగిన రెండు వన్డే మ్యాచ్‌ల్లో భారత్ గెలుపొంది 2-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇక బ్రిస్బేన్‌లో ఆదివారం జరిగిన మూడో వన్డేలో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ తడబడింది. ఆస్ట్రేలియా బౌలర్లు తహ్లియా మెక్‌గ్రాత్ (8-0-40-3), అనిక లియారాయ్డ్ (3-0-16-2), ఎల్లా హేవర్డ్ (10-0-40-2), సియన్నా జింజర్ (8.4-0-50-2), లూసీ హ్యామిల్టన్ (10-2-34-1) సత్తా చాటడంతో 47.4 ఓవర్లలో 216 పరుగులకు ఆలౌట్ అయింది. షెఫాలీ వర్మ (52), యస్తికా భాటియా (42) పోరాటపటిమ కనబర్చి భారత్‌కు ఈ మాత్రం స్కోరైనా అందించారు. వీరు మినహా టీమిండియాలో ఎవరూ రాణించ లేదు. నందిని కశ్యప్ (28), రఘవి బిస్త్ (18) తనుశ్రీ సర్కార్ (17), కెప్టెన్ రాధా యాదవ్ (18), తనుజా కన్వర్ (15) రెండంకెల స్కోర్లు చేయగా, తేజల్ హసబ్నిస (1), మిన్నూ మణి (5), సైమా ఠాకోర్ (0), షబ్నమ్ షకీల్ (7 నాటౌట్) సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఆస్ట్రేలియా సునాయాసంగా ఛేదించింది. ఓపెనరల్ అలిస్సా హీలీ (84 బంతుల్లో 137 నాటౌట్, 23 ఫోర్లు, 3 సిక్సర్లు) సుడిగాలి శతకంతో ఆస్ట్రేలియాను విజయతీరాలకు చేర్చింది. ఆమెకు మరో ఓపెనర్ తహ్లియా విల్సన్ (59), రేచల్ ట్రెనామన్ (21 నాటౌట్) సహకరించారు. కాగా ఇరు జట్ల మధ్య ఏకైక టెస్ట్ మ్యాచ్ ఈ నెల 21 నుండి ప్రారంభం కానుంది. ఈ మల్టీ ఫార్మాట్ సిరీస్ కోసం టీమిండియా ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది.




వాణిజ్యం



## ఇకపై గూగుల్‌లో వ్యక్తిగత ఇంటర్వ్యూలు

# నిర్వహిస్తాం

### గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** వర్చువల్ విధానంలో ఉద్యోగనియామకాలు జరుపుతుంటే నమ్మకం కలిగిన వ్యక్తులు రావడంలేదని గూగుల్‌సిఇఒ సుందర్‌ఫిచాయ్ అన్నారు. అందుకే గూగుల్‌లో మళ్లీ వ్యక్తిగత ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధంచేస్తున్నట్లు వెల్లడించారు. మంచి నైపుణ్యం కలిగిన వ్యక్తులను నిర్ధారించుకోడానికి అభ్యరునతలను కనీసం ఒకవిడత వ్యక్తిగీ ఇంటర్వ్యూలతో పరీక్షించాలని గూగుల్ యోచిస్తోందని పిచాయ్ తెలిపారు. కృత్రిమ మేథ అంటే ఎఐ విస్త1తంగా వ్యాప్తిచెందిందని, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు రిమోట్ జాబ్ ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు నిర్వహించవద్దని గూగుల్ ఉదోనయగులు కంపెనీ మేనేజ్‌మెంట్‌ను డిమాండ్‌చేస్తున్నారు. ఉదోనయగంలోకి వచ్చాక అభ్యర్థులు రియల్‌టైమ్ కోడింగ్ సవాళ్లను పరిష్కారించాల్సి ఉంటుందని ఆన్‌లైన్ ఇంటర్వ్యూల సమయంలో కెమేరా బయట ఎఐ సాధనాలను ఉపయోగించడంవల్ల అభ్యర్థుల వాస్తవిక సత్తా తెలియడంలేదన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థుల్లో 50శాతం కంటే ఎక్కువమంది ఎఐ సాధనాలసాయంతోమోసంచేస్తున్నారని నియామక నిర్వాహకులు పేర్కొంటున్నట్లు తెలిపారు. మనమంతా హైబ్రిడ్‌గా పనిచేస్తున్నందున ఇంటర్వ్యూలలో కొంతభాగాన్ని వ్యక్తిగతంగా నిర్వహించడంపై ఆలోచించడం మంచిదని చెపుతున్నారు. గూగుల్ సంస్కృతిని అభ్యర్థులు అర్థంచేసకోడానికి ఇది సాయపడుతుందని పిచాయ్ అన్నారు. ఈ సమస్య కేవలం గూగుల్‌కే పరిమితం కాలేదని ఐటిపరిశ్రమ వ్యాప్తం సంక్షోభంగా మారిందన్నారు. ఈ సమస్య సత్వరపరిష్కారానికి కృషిచ ేస్తున్నామని గూగుల్ వైస్‌ప్రెసిడెంట్ బ్రియాన్ ఒంగ్ అన్నారు.



## జిఎస్టీ సంస్కరణలకు రాష్ట్రాలు

# సహకరించాలి

### ప్రధాని నరేంద్ర మోడీ సూచనలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** జిఎస్టీ భావితరం సంస్కరణలకు సంబంధించిన ముసాయిదాను ఇప్పటికే రాష్ట్రాలకు పంపించామని, వాటి అమలుకు సహకరించాలని ప్రధానిమోడీ విజ్ఞప్తిచేసారు. ఈముసాయిదాలో మార్పులు పేద మధ్యతరగతి ప్రజలతోపాటు వ్యాపారులకు ఎంతోప్రయోజనకరంగా ఉంటాయన్నారు. ఢిల్లీలో రెండు హైవే ప్రాజెక్టుల ప్రారంభోత్సవం అనంతరం మాట్లాడిన ప్రధానిమోడీ జీఎస్టీ చట్టాన్ని సరళీకృతంచేసి పనున రేట్లను సవరించాలని కేంద్రం భావిస్తోందన్నారు.

ఎన్డీయే దృష్టిలో సంస్కరణలు అనేవి సుపరిపాలన పురోగతిని సూచిస్తాయని సమీప భవిష్యత్తులో వ్యాపార కార్యకలాపాలు మరింత సులువుగా మార్చే లక్ష్యంతోనే సంస్కరణలు అమలుచేసేందుకు నెక్స్ట్‌జెన్ జీఎస్టీతో సిద్ధం అయ్యామని మోడీ అన్నారు. దీపావళినాటికి ఈసంస్కరణలు రెట్టింపు బోనస్ ఇస్తాయన్నారు. జీఎస్టీ సంస్కరణలకు సంబంధించిన ముసాయిదాను రాష్ట్రాలకు కేంద్రం పంపించింది. వీటికి అన్ని రాష్ట్రాలు సహకరిస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. సాధ్యమైనంత త్వరగా ఈప్రక్రియను పూర్తి చేయాలని విజ్ఞప్తిచేసారు.

ఈసంస్కరణలప్రతిపాదనలపై చర్చించేందుకు వచ్చేనెలలో జీఎస్టీ కౌన్సిల్‌భేటీ అవుతోందన్నారు. ప్రతిపాదిత రెండు శ్లాబుల విధానాన్ని జీఎస్టీ మండలి ఆమోదిస్తే ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల్లో 12,28 శాతం శ్లాబులు తొలగిపోనున్నాయని 5, 18శాతం శ్లాబులు మాత్రమే ఉంటాయన్నారు. ఇది గేమ్‌ఛేంజర్ సంస్కరణగా మిగిలిపోతుందని నిపుణులు చెపుతున్నారు.

ఆరునెలలపాటు సాగిన చర్చలు డజన్ల సమావేశాల తర్వాత ప్రతిపాది జీఎస్టీ విధానం తెరమీదకు వచ్చిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.



## మార్కెట్‌లోకి స్మార్ట్

# యమాహా హైబ్రిడ్ స్కూటర్

**చెన్నై, ఆగస్టు 17:** యమాహా దేశీయ మార్కెట్‌లోకి హైబ్రిడ్ స్కూటర్‌ను పరిచయం చేసింది. 125సిసి ఇంజిన్‌తో తయారైన ఈ స్కూటర్ ఐదు రకాల్లో లభిస్తోంది. ఫాసినో 125 ఎఫ్ఐ హైబ్రిడ్, రేజెడ్ఆర్ 125 ఎఫ్ఐ హైబ్రిడ్‌లు అడ్వాన్స్డ్ స్మార్ట్‌ఫీచర్స్, స్టైలిష్ లుక్‌తో తయారుచేసింది. ఈ స్కూటర్‌ప్రారంభ ధర రూ.79,340నుంచి రూ.1,02,790ధరల్లో లభిస్తున్నాయి. స్మార్ట్‌మోటార్ టెక్నాలజీ, సైలెంట్ స్టార్ట్ అండ్ స్టాప్ సిస్టమ్, నావిగేషన్ సిస్టమ్ వంటి ఫీచర్స్‌తో తయారుచేసింది.

## ఐటి పరిధిలో లేకున్నా రిటర్నులు

# దాఖలు చేయాల్సిందే!




**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** ఆదాయ పన్ను (ఐటీ) రిటర్నుల ఫైలింగ్ గడువు దగ్గర పడుతోంది. ఏటా జూలై ఆఖరు వరకు ఉండే గడువును ఈ సంవత్సరం ప్రభుత్వం సెప్టెంబరు 15 వరకు పొడిగించింది. చాలామంది తాము ఐటిపరిధిలోలేమని రిటర్న్ ఫైల్ చేయాల్సిన అవసరం ఏముందని అనుకుంటారు. అయితే ఆదాయం, పన్ను మినహాయింపు పరిధికి లోబడి ఉన్నా కొన్ని సందర్భాల్లో రిటర్న్ ఫైల్ చేయక తప్పదు. ఆదాయం తక్కువగా ఉన్నా చాలా మంది విదేశీ పర్యటనల్లో జోరుగా ఖర్చు చేస్తుంటారు. ఒక ఆర్థిక సంవత్సరంలో ఈ ఖర్చులు రూ.2 లక్షలు లేదా అంతకు మించి ఉంటే వారి ఆదాయం పన్ను మినహాయింపు పరిమితికి లోబడి ఉన్నా వారు తప్పనిసరిగా ఐటీ రిటర్న్ దాఖలు చేయాలి. ప్రపంచీకరణ పుణ్యమానీ భారతీయులూ పెద్దఎత్తున విదేశాల్లో ఆస్తులు కూడబెడుతున్నారు లేదా విదేశీ కంపెనీల షేర్లు, రుణ పత్రాల్లో మదుపు చేసి వాటిపై వచ్చే డివిడెండ్, వడ్డీ ఆదాయం పొందుతున్నారు. ఇలాంటి వ్యక్తుల ఆదాయం మన దేశంలో పన్ను మినహాయింపు పరిమితికి లోబడి ఉన్నా.. తప్పనిసరిగా తమ విదేశీ ఆస్తులు, పెట్టుబడులు, ఆదాయ వివరాలతో ఐటీ రిటర్న్ ఫైల్ చేయాలి. గత ఆర్థిక సంవత్సరం (2024-25) లో మీ ఆదాయం నుంచి టీడీఎస్ లేదా టీసీఎస్ రూ.25,000 లేదా అంతకు మించి ఉన్నా ఐటీ రిటర్న్ చేయడం తప్పనిసరి. ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక వ్యక్తి వ్యాపార అమ్మకాలు, టర్నోవర్, ఆదాయం రూ.60 లక్షలు మించితే ఆ వ్యక్తి తప్పనిసరిగా రిటర్న్ ఫైల్ చేయాలి. అదే వృత్తి నిపుణులైతే వార్షిక ఆదాయం రూ.10 లక్షలు మించితే తప్పనిసరిగా రిటర్న్ దాఖలు చేయాలి. ఆర్థిక సంవత్సరంలో మీ వార్షిక కరెంటు బిల్లు రూ.2 లక్షలు లేదా అంతకు మించి ఉంటే తప్పనిసరిగా ఐటీ రిటర్న్ ఫైల్ చేయాలి. మీ వార్షిక ఆదాయం పన్ను మినహాయింపు పరిమితికి లోబడి ఉన్నా, ట్యాక్స్ రిఫండ్ ఏమైనా ఉంటే, ఐటీ రిటర్న్ ఫైల్ చేయడం తప్పనిసరి. ఈ రిటర్న్‌లోని సమాచారాన్ని సరిచూసుకునే ఆదాయ పన్ను శాఖ రిఫండ్ జారీ చేస్తుంది. ఏ వ్యక్తికైనా ఒక ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు కరెంట్ ఖాతాలో అయితే రూ.కోటి లేదా అంతకు మించి, సేవింగ్స్ బ్యాంకు ఖాతాలో అయితే రూ.50 లక్షలు లేదా అంతకు మించి డిపాజిట్లు ఉంటే వారు తప్పనిసరిగా ఐటీ రిటర్న్ ఫైల్ చేయాలి. వార్షిక ఆదాయం పన్ను మినహాయింపు పరిమితికి లోబడి ఉన్నా పెట్టుబడి లాభాలపై దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను (ఎల్‌టీసీజీ) మినహాయింపు కోరుకునే వ్యక్తులూ తప్పనిసరిగా ఐటీ రిటర్న్ ఫైల్ చేయాలి.




## ట్యారిఫ్ భయాలను

# అధిగమించే కొత్త జిఎస్టీ!

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** ప్రతిపాదిత జిఎస్టీ సంస్కరణలను నెక్స్ట్ జెన్‌జీఎస్టీగా అధికారులు చెపుతున్నారు. సింగిల్ ట్యాక్స్ శ్లాబ్‌గా మారే అవకాశం ఉందని చెపుతున్నారు. కొత్త జిఎస్టీ విధానంలో ఐదుశాతం, 18శాతం శ్లాబులు మాత్రమే ఉండటంతో ఆర్థికవ్యవస్థ ఉత్తేజితం చేస్తుందని సదరు అధికారి తెలిపారు. టారిఫ్ భయాలను అధిగమించేలాచేస్తుందన్నారు జిఎస్టీ మండలి ఆమోదిస్తే ఇకపై 5,18 శ్లాబులు మాత్రమే ఉంటాయని అంటున్నారు. ఇదొక గేమ్‌ఛేంజర్ సంస్కరణ అని చెపుతున్నారు నిత్యావసరాలన్నింటిపైనా ఇక ఐదుశాతం జీఎస్టీ ఉంటుంది. జీఎస్టీ మండలి సమావేశంలో ఆమోదం పొందితేపన్నురేట్ల ఆధిక్యం ముగుస్తుందని, స్థిరత్వాన్ని తెస్తుందని అంచనా. ఇదే కొనసాగితే బహుశా 2047 నాటికి ఒకే శ్లాబ్ జీఎస్టీ స్థాయికి చేరతామనిజీఎస్టీ అధికారులే చెపుతున్నారు. ఇదే విధానం అమలులోకి వస్తే దేశం అభివృద్ధిచెందిన దేశాల జాబితాలోకి మారిపోతుందన్నారు. అప్పుడు ఇక దేశవ్యాప్తంగా ఒకే శ్లాబులో జీఎస్టీ కొనసాగుతుందని అధికారులు చెపుతున్నారు. ప్రతిపాదిత జిఎస్టీ విధానంలో సామాన్యుడి అవసరాలన్నీ కూడా ఐదుశాతం శ్లాబ్‌లోనే ఉంటాయి. ధరలు తగ్గడంతో వినియోగం కూడా పెరిగే అవకాశం ఉంది. తక్కువ పన్నులు విధించడం అంటే ప్రజల జేబుల్లో మరింతగా ఆదాచేయడమేని ప్రభుత్వం చెపుతోంది. ఆరునెలలపాటు జరిగిన సుదీర్ఘ తర్జనబర్జనల తర్వాత ఈ కొత్త నెక్స్ట్‌జెన్ జిఎస్టీ అమలుకువచ్చిందన్నారు.

# ఈవారం ఏడు పబ్లిక్ ఇష్యూలు!




**ముంబయి, ఆగస్టు 17:** మార్కెట్లలోకి ఈవారం ఏడు పబ్లిక్ ఇష్యూలు వస్తున్నాయి. మెయిన్‌బోర్డులో విక్రమ్‌సోలార్, శ్రీజీ షిప్పింగ్, జెమ్ ఏరోమాటిక్స్, పటేల్ రిటైల్ మంగళ్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్‌లు ఇష్యూకు వచ్చాయి. వీటిలో మంగళ్ ఎలక్ట్రికల్ 28న స్టాక్ ఎక్ఛేంజిల్లో నమోదు అవుతుండగా మిగిలి నాలుగు కూడా 26న నమోదవుతున్నాయి. ఎస్ఎంఇ విభాగంలో రెండు కొత్త పబ్లిక్ ఇష్యూలు ఉన్నాయి. స్టూడియో ఎల్ఎస్‌డి, ఎల్జీటీ బిజినెస్ కనెక్షన్‌లు ఉన్నాయి. ప్రధాన ఇష్యూల్లో ఈవారం బ్లూస్టోన్ జ్యూయెలరీ 19వ తేదీ రెగాల్ రీసోర్సెస్ 20న నమోదవుతున్నాయి. ఎస్ఎంఇ విభాగంలో 18న ఎఎన్‌బీ మెటల్‌క్యాస్ట్, స్టార్ ఇమేజింగ్; మెడిస్టెప్ హెల్త్‌కేర్, 19న ఇకోడెక్స్ పబ్లిషింగ్, 20న మహీంద్ర రియాల్టర్స్ ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్‌పై నమోదవుతూన్నాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.

## పోల్నాటి లక్ష్మీ నారాయణ సేవలు ఆదర్శణీయం



**అన్నవరం , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ప్రసాద విభాగం అధికారి పోల్నాటి లక్ష్మీ నారాయణ సేవలు ఉద్యోగులు అందరికీ ఆదర్శణీయమని పలువురు ప్రముఖులు, దేవస్థానం ఎంప్లాయిస్ యూనియన్ యావన్మంది సభ్యులు పేర్కొన్నారు. పంద్రాగస్టు వేళ ఆయనకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.దేవస్థానంలో ప్రసాద విభాగం నిర్వహణ బాధ్యత అధిక శ్రమతో కూడినది. ఇచట డ్యూటీకి నిర్దిష్ట సమయపాలనంటూ ఉండదు. రద్దీ రోజులలో ప్రసాదం తయారీ, ప్యాకింగ్ పనులు తెల్లవార్లూ చేయించవలసి ఉంటుంది. దేవస్థానంలో స్వామి వారి దర్శనం తరువాత వ్రతాలు, ప్రసాద విభాగాల ద్వారానే దేవస్థానానికి అధిక ఆదాయం సమకూరుతుంది. ఐతే మిగతా విభాగాలలో ఉద్యోగి నిర్వహణకు నిర్దిష్ట సమయం ఉంటుంది. ఈ విభాగంలో మాత్రం రద్దీ రోజులలో తెల్లవార్లూ శ్రమించాల్సిందే.ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న సందర్భంగా ఆయనను, ప్రసాద విభాగం అధికారులు, సిబ్బంది, దేవస్థానం ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, స్థానిక పుర ప్రముఖులు యావన్మందీ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ పురస్కారం మరింత బాధ్యతను పెంచిందని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.



## ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన ట్రస్ట్ కు విరాళం



**ఆత్రేయపురం , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
పురాతన ఆలయంగా ప్రసిద్ధి చెందిన ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి, గోపాల స్వామి వారి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఐదు బుధవారాలు ఐదు ప్రదక్షణ లు స్వామి గా ప్రసిద్ధి కెక్కిన శ్రీ జగన్మోహిని కేశవస్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ర్యాలి చెందిన నరుకుల రామకృష్ణ మహాలక్ష్మి దంపతులు శ్రీ స్వామి వారి అన్నదాన పథకానికి రూ.5,016లు మరియు తణుకు చెందిన సుధీంద్ర రాజు జయశ్రీ దంపతులు స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి అన్న దాన పథకానికి రూ.5,116లు విరాళంగా అందిం చారు. వీరికి ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా ఆల య కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, జూనియర్ అసిస్టెంట్ మేడిద శ్రీను, దత్తు, శ్రీ స్వామి వారి చిత్రపటం ప్రసాదాలను అంద జేశారు. అలాగే శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి దేవ స్థానం నందు శ్రావణ మాసం సందర్భముగా ఈనెల 22 చివరి శుక్రవారం ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు. ఆలయ కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి తెలియజేశారు సామూహిక వరలక్ష్మి వ్రతాల్లో పాల్గొనే మహిళలు దేవస్థానం కార్యాలయం నందు గోత్ర నామాలు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే పూజలో పాల్గొనే మహిళలు పూజాసామగ్రి దేవస్థానం వారిచే ఉచితంగా అందిస్తామని. కావున యావన్మంది భక్తులు, గ్రామస్తులు విచ్చేసి కార్యక్రమును జయప్రదం చేయవలసినదిగా కోరారు.

## సత్యవాడలో నేడు శ్రీ వరాల కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



**కె.గంగవరం , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
కె.గంగవరం మండలం సత్యవాడ గ్రామంలో సోమవారం ఉదయం మహాగణపతి సుబ్రహ్మణ్యేశ్వరుడు, వరాల కనకదుర్గ అమ్మవార్ల నూతన విగ్రహ ప్రతిష్ట అర్చకులు యలమంచిలి కృష్ణమూర్తి శివా చార్య, ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతులమీదుగా జరగనున్నట్లు ఆలయ కమిటీ తెలి పారు. మహా పూర్ణా ఆహుతి, అగ్ని ప్రదక్షణం, శాంతి పఠణం ,అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిం చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు సలాది రమేష్, సర్పంచ్ సూర్యకళావతి శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షు లు సలాది సీతారాం, ఎంపీటీసీ సభ్యులు ఆదిలక్ష్మి వెర్రి బాబు, సౌభాగ్య లక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్ సలాది వెంకటరమణ గ్రామ ప్రజలు, యువత పాల్గొని వారి యొక్క సహాయ సహకారాలు అందిస్తున్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవములు



**ప్రత్తిపాడు , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త )**
మండలంలో ఒమ్మంగి గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక సహకారంతో సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మింపబడిన శ్రీ అలమేలుమంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ద్వితీయ కళ్యాణ వార్షిక మహోత్స వము ఈ ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహిం చబడినది. ఉదయం స్వామివారి ఉత్సవమూర్తు లను గ్రామ పురవీధులలో ఊరేగించడం జరిగినది. స్వామివారి కల్యాణ మహోత్స వమును పురస్కరించుకుని పెళ్లి పీటలపై రామకుర్తి నరేష్, గంగా భవాని దంపతులు కూర్చుని స్వామివారి కళ్యాణమును వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా నిర్వహించారు. స్వామివారు అమ్మవార్లు ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చారు. కళ్యాణ మరియు బ్రహ్మోత్సవములను తొమ్మిది రోజులపాటు వేడుకగా నిర్వహించినట్లు శ్రీ బాలాజీ ఆలయ నిర్మాణ మరియు శ్రీవారి ఆలయఅభివృద్ధి కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## విశ్రాంతి ఉద్యోగుల సంఘ అధ్యక్షుని గా ' అడబాల ఏకగ్రీవం




**కాకినాడ రూరల్ , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎరువుల కర్మాగారం విశ్రాంతి ఉద్యోగుల సంఘ అధ్యక్షునిగా అడబాల వీవీ సత్యనారాయణ ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో విశ్రాంతి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం సంఘ అధ్యక్షులు పీటర్ జాన్ అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి రమణ మూర్తి కార్యదర్శి నివేదికను వివరిం చగా కోశాధికారి పి. సుదర్శన్ జమా ఖర్చుల వివరాల ను అందించారు. అనంతరం జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికల్లో అధ్యక్షులుగా అడబాల వీవీ సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా పి. హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి గా ఎంవి కృష్ణారావు, కార్యదర్శిగా యు. శ్రీనివాసరావు, కోశాధికారిగా డి. నాగేశ్వరరావు, ప్రచార కార్యదర్శిగా జె.నాగమహేష్ ఎన్నికయ్యారు . ఈ సందర్భంగా అడబాల మాట్లాడుతూ సభ్యులకు ఏ సమస్య వచ్చినా సంఘం అండగా ఉంటుందని అన్నారు. ప్రధాన కార్యదర్శి కృష్ణారావు మాట్లాడుతూ పెన్షన్ సమస్యలపై కోరమండల్ యజమాన్యం, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. కార్యదర్శి ఉప్పులూరి శ్రీనివాస రావు సమావేశానికి సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ వినాయక ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి వైకాపా నేత మురళి రాజు రూ. 20 వేలు విరాళం



**ప్రత్తిపాడు , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
సిరులిచ్చే శ్రీ వరసిద్ధి వినాయక ఆశీస్సులు ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ప్రత్తిపాడు నియోజవర్గ వైసీపీ నేత, నరసాపురం పార్ల మెంట్ పరిశీలకులు మరియు ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీరాజు అన్నారు. మండలం లోని ధర్మవరం గ్రామంలో సీతంపేట వీధిలో శ్రీ లక్ష్మి వినా యక ఆలయం ప్రతిష్ఠ మహోత్సవంలో మురళి రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులకు రూ 20వేలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెదుకుర్తి సుశీల అబ్బాయి, గదుల శివ, బొల్లు నాగేశ్వరరావు, ఉర్లంకల చంద్రరావు, గింజల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి



**జగ్గంపేట , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు సూచించారు. ఆదివారం సాయంత్రం జగ్గంపేట పోలీస్ స్టేషన్లో ఎస్సై రఘునాథరావు జగ్గంపేట స్టేషన్ పరిధిలో ఉ న్నటువంటి రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిం చారు. మీరంతా సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటు వంటి అసాంఘిక కార్యకలాపాలు, ఘర్షణలో పాల్గొన రాదని హెచ్చరించారు. రానున్న వినాయ క చవితి పండుగలు ఎటువంటి అసాంఘిక కార్య క్రమాలు కు,అల్లర్లకు దిగిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కె.గంగవరం,ఆగష్టు 17 , ( ప్రభాతవార్త )**
గంగవరం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 2005-06 పదో తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం ను నిర్వహించారు. అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు హరిగోపాల రావు తోపాటు ఎంఈఓ ఆంజనేయులు మరో 10 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా 50 మంది పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**రౌతులపూడి,ఆగష్టు 17 , ( ప్రభాతవార్త )**
మండలంలోని శ్రీకృష్ణుని దేవాలయాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆయా దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. గ్రామ పురవీధుల గుండాఉత్సవ విగ్రహాలను మంగళ వాయిద్యాలు, బాణ సంచాలతో ఊరేగిం చారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భారీ స్థాయిలో విచ్చేసి స్వామివారిని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ములగపూడి లోని సేనాపతుల రామా లయం వద్ద శ్రీ కృష్ణాష్టమి ని ఘనంగా నిర్వహిం చారు. ప్రతి ఏడాది గురుదేవుల ఆశీర్వాదం పొందిన శిష్యుల ఆధ్వర్యంలో ఇక్కడ శ్రీ కృష్ణాష్టమి ని నిర్వహి స్తారు. వారి మంత్రో చరణల తో ప్రత్యేక పూజలు చేశారు. ముందుగాఓం గుర్తు గల కాషాయ జెండా కి ప్రత్యేక పూజలు చేసి ఆవిష్కరించారు.

## చిన్న తరహా పరిశ్రమల ద్వారానే ఉపాధి కల్పన సులభతరం

**ప్రత్తిపాడు , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త )**
భారతీయ వంటకాల్లో (సుగంధ ద్రవ్యాలు) మసాలపొడులు తప్పనిస అని గ్రామ ప్రముఖుడు సిద్ధా పెద్దకాపు పేర్కొన్నారు.మండలంలోని ధర్మవరం గ్రామంలో సత్తెమ్మ తల్లి ఆలయం సమీపంలో ఆదివారం చక్రవర్తుల స్వామికి చెందిన త్రినేత్ర ఫుడ్స్ అండ్ స్పైసీస్ చిన్నతరహ పరిశ్రమని ఆయన ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న తరహా పరిశ్రమ ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయని పిఠాపురం మండలం దొంతమూరు గ్రామానికి చెందిన చక్రవర్తుల స్వామి స్వయం ఉ పాధి పొందుతూ పదిమందికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా త్రినేత్ర ఫుడ్స్ అండ్ స్పైసీస్ చిన్న తరహా పరిశ్రమని నెలకొల్పినట్టు చెప్పారు.సంస్థ అధినేత స్వామి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా కారంపొడి, పసుపు పొడర్,సాంబారు పొడర్, మటన్ పొడర్,చికెన్ మసాలా పొడర్,ధనియాల పొడర్ తదితర సుగంధ ద్రవ్యాలను (మసాలా దినుసులు) తమ సంస్థ నైయనా స్పైసీస్ ద్వారా హెూల్సేల్ మరియు రిటైల్ గా విక్రయిం చడానికి సిద్ధంగా ఉన్నట్లు స్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో చక్రవర్తుల నారాయణరావు,సిద్ధా శ్రీనివాసరావు,దుగ్గన ప్రసాద్,మోగిలి దుర్గ,బుర్ర పెద్దకాపు,కందా రమణ,పెనుపోతుల శ్రీను,కృష్ణ, ఉ లిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీయుడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం



**గోపాలపురం,ఆగష్టు 17 , ( ప్రభాతవార్త )**
జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధులని.. ఏపియూడబ్ల్యూజే వేదికగా వర్కింగ్ జర్నలిస్టులందరు ఐక్యంగా ఉంటూ సమాజ శ్రేయస్సు కోసం పాటు పడడం అభినందనీయమని దేవరపల్లి సిఐ నాగేశ్వర్ నాయక్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన గోపాలపురంలో ఆదివారం ఎపియూడబ్ల్యూజే 69వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నియోకవర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఈ కార్యక్రమానికి తరలివచ్చి విజయ వంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న సిఐ నాగేశ్వర్ నాయక్ ఏపియూడబ్లూజే జండాను ఎగురవేశారు. ఏపియూడబ్ల్యూజే వ్యవస్థాపకులు మానికొండ చలపతిరావు చిత్రపటానికి సిఐతో పాటు సభ్యులందరు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలోని చికిత్స పొందుతున్న రోగులకు రొట్టెలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. ప్రజా స్వామ్యానికి నాల్గవ స్థంభమైన మీడియా, పత్రికా ప్రతినిధులు ఐకమత్యంతో మెలిగి సమాజాభివృద్ధికి పాటు పడాలని ఆకాంక్షించారు. సమయ పాలన లేకుండా నిరంతరం వార్తల సేకరణలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న విలేకరుల పాత్ర సమాజంలో ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం, దేవరపల్లి ఎస్సైలు పి.మనోహర్, సుబ్రహ్మణ్యం, సిహెచ్సి సూపరింటిండెంట్ చైతన్యరాజు, ట్రైనీ ఎస్సై శివ గణేష్, నియోజకవర్గంలోని విలేకరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం



**జగ్గంపేట , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
ఏపీయూడబ్ల్యూజే 68వ ఆవిర్భావ దినోత్సవం జగ్గంపేటలో ఆదివారం ఘనంగా జరిగింది. జగ్గంపేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చింతల రాంబాబు ఆధ్వర్యంలో నాలుగు మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు. ఏపీడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు పెనుగాడి సత్య సూర్యనారాయణ, ఏపీడబ్ల్యూజే అనుబంధ సంస్థ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి చిక్కాల మణికంఠ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభ్యుల హర్షద్వారాల నడుమ చిక్కాల మణికంఠ జెండా ఆవిష్కరించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో స్వీట్లు పంచి పండగ వాతా వరణం తలపించారు.సీనియర్ ప్రసంగిస్తూ ఏపీడబ్ల్యూజే సుదీర్ఘకాలంగా జర్నలిస్టుల పక్షపతిగా ఎన్నో సమస్యలు పరిష్కారంకు కృషి చేసిందన్నారు, ఐజేయుకు అనుబంధ సంస్థగా నిబద్ధతతో విలేకరుల కష్టాల్లో అండగా నిలుస్తుందని తెలిపారు. గత పోరాటాల్లో అక్రిడేషన్ విషయంలో గాని, విలేకరుల హక్కుల సాధనలో గాని ఏపీయూడబ్ల్యూజే రాజీలేని పోరాటం సాగిస్తుందని స్పష్టం చేశారు.

## మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో కాంప్లెక్స్ వద్ద రద్దీ

### - ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు



**రావులపాలెం , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15వ తేదీ నుంచి అమల్లోకి తెచ్చిన స్త్రీ శక్తి ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని మహిళలు ఉత్సాహంగా వినియోగిం చుకుంటున్నారని రావులపాలెం ఆర్టీసీ డిపో మేనేజర్ వైవివిఎన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం ఆర్టీసీ డిపో పరిధిలో 75 శాతం బస్సుల్లో ఉచిత సౌకర్యం ఉందన్నారు. మొత్తం రావులపాలెం డిపోలో 62 బస్సులు ఉ ండగా 46 పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో మహిళలు ఉ చితంగా ప్రయాణం చేయవచ్చున్నారు. అలాగే కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వెళ్ళే ప్రత్యేక బస్సుల్లో కూడా ఆదివారం నుంచి మహిళలకు ఉచిత సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. మొదటి రెండు రోజులు వాడపల్లి బస్సులకు ఈ సౌకర్యం వర్తింపజేయక పోవడంతో మహిళలు అసంతృప్తి వ్యక్తం చేయడంతో ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసిందని డిపో మేనేజర్ కుమార్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం నేపథ్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటి కప్పుడు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## రామారావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**శంకవరం , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావును మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ పరామర్శించారు. గత పది రోజులుగా అనారోగ్యంతో బాధపడటంతో మండల పార్టీ అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ బద్ది రామారావు ను నెల్లిపూడి లో గల ఆయన స్వగృహానికి, ఆదివారం ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ వెళ్లి పరామర్శించారు. అనారోగ్యం గల కారణాలు తెలుసుకొని త్వరగానే కోలుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట బద్ది రమణ తదితరులు ఉన్నారు

## కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం : రాష్ట్ర టీఎన్‌టియుసి ఉపాధ్యక్షులు శివ



**శంఖవరం , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
కూటమి ప్రభుత్వం ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షుడు వెన్న శివ పేర్కొన్నారు మండలంలోని కత్తిపూడి లో గల ఆయన స్వగృహంలో ఆయన జన్మది న వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వెన్న శివ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమ ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు నియోజవర్గాన్ని స్థానిక శాసన సభ్యురాలు వ రుపుల సత్యప్రభ అని రంగాల్లో ముందుకు తీసుకెళ్ల డం జరుగుతుందని స్వర్గీయ వరుపుల రాజా ఆసియాల్ సాధనకై ఆమె పనిచేస్తుందని పేర్కొన్నారు ఈ కార్య క్రమంలోగాబు కృష్ణమూర్తి గాబు శివ కర్రి బుజ్జి లక్ష్మీ బాబు శ్రీను కీర్తి మురళి వెంకటరమణ జ్యోతుల శివ చక్రి ఉల్లి చక్రరావు వీర్లసూరిబాబు రాజ్యాల చిట్టి బా బు దొరబాబు అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏఎంసి వైస్ చైర్మన్ కు ఘన స్వాగతం



**అంబాజీపేట , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారోత్సవానికి వెళ్తున్న కొర్లపాటివారిపాలెంకు చెందిన కొర్లపాటి వెంకటేశ్వరరావు (ఢిల్లీ)కు ఘన స్వాగతం పలికారు. స్థానిక భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం నుండి భారీ ఊరేగింపుగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణతో కలిసి వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు కొర్లపాటివారిపాలెం నుండి బస్టాండ్ రోడ్డు మీదుగా వెళ్లి జీవీఎస్ఆర్ లేఔట్ వరకు ఊరేగింపుగా కూటమి శ్రేణులతో కలిసి వెళ్లారు. అక్కడ స్నేహితులు ఏర్పాటుచేసిన శీతల పానీయాలు స్వీకరించి, నాలుగు రోడ్ల సెంటర్ మీదుగా మార్కెట్ యార్డుకు చేరుకున్నారు. అనంతరం భారీ బాణాసంచా కాల్పులు నడుమ వైస్ చైర్మన్ గా ప్రమాణం చేశారు. అంతకు ముందు వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమం లో కొర్లపాటి గోపి, శిరిగినీడి వెంకటేశ్వర రావు, నాగాబత్తుల శాంతకుమారి, అరిగెల సూరిబాబు, అల్లాడి రవి, మేడిది శ్రీనివాసరావు, మైపాల తాతాజీ, గూడాల ఫణి, రవణం రాము, దొమ్మేటి సాయికృష్ణ, అడపా బాబ్జి, గొలకోటి నరేష్, బొరుసు రాజా, వంగ చిన్న, కొప్పినీడి ఈశ్వర రావు, అరిగెల నాని, పితాని రామకృష్ణ, బండారు అబ్బులు, పితాని వెంకటేశ్వర రావు, నాగాబత్తుల సుబ్బారావు, మట్టపర్తి రమేష్, మట్టపర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి సుబ్రహ్మణ్యం, సుంకర బాలాజీ, జున్నూరి ప్రసాద్, పత్తి శివ, సుంకర నాయుడు, నేదునూరి రాజకుమార్, అరిగెల బుజ్జి, వక్కపట్ల సుబ్రమణ్యం, నల్లా మౌళి, అడబాల సుబ్బరాజు, కొప్పినీడి మణికంఠ, నెల్లి వెంకటేశ్వరరావు, రవణం విజయ్, మేడిది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే మార్కెట్ కమిటీల ముఖ్య ఉద్దేశ్యం

- ఎమ్మెల్సీ రాజశేఖర్, టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు సుబ్రహ్మణ్యం
- అంబాజీపేట ఏఎంసి పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం



**అంబాజీపేట , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
రైతు సంక్షేమమే మార్కెట్ కమిటీల ముఖ్య ఉద్దేశ్యమని, రైతు శ్రేయస్సు కోసం పాలకవర్గం నిరంతరం కృషి చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం లు అన్నారు. అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం జరిగింది. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్సీ రాజశేఖరం, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యంతో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ ఆర్థిక కార్పొరేషన్ చైర్పర్సన్ రెడ్డి అనంత కుమారి, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 1971లో ఏర్పడిన అంబాజీపేట మార్కెట్ కమిటీకి ఇప్పటివరకు 12 మంది చైర్మన్లుగా పాలకవర్గాలు పనిచేశాయని, 13వ పాలకవర్గం చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు (ఢిల్లీ), పాలకవర్గ సభ్యులు రైతుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ పి.గన్నవరం నియోజకవర్గంలోని నగరం, అంబాజీపేట మార్కెట్ కమిటీల చైర్మన్ పదవులను జనసేన, టిడిపిలకు కేటాయించామన్నారు. టిడిపి, జనసేన పార్టీల నాయకుల సూచనల మేరకే పాలకవర్గాలను నియ మించామని తెలిపారు. రైతులకు ప్రయోజనం చేకూర్చేలా కూటమి ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పాలకవర్గానికి సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పాలకవర్గానిదేనన్నారు. మార్కెట్ కమిటీల ద్వారా ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అందించే పథకాలను రైతులకు చేరువ చేసేలా పాలకవర్గం పనిచేయాలన్నారు. అంతకుముందు చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, పాలక వర్గ సభ్యుల చేత ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రమాణం చేయించారు. చైర్మన్ శ్రీనివాస్ తన స్వగ్రామమైన అయినవిల్లి లంక నుండి భాజా-భజంత్రీలు, మేళ తాళాలతో భారీ ఊరేగింపుగా ముక్తేశ్వరం, అయినవిల్లి, నేదునూరు, ముక్కామల, పుల్లేటికుర్రు గ్రామాల మీదుగా అంబాజీపేట మార్కెట్ యార్డ్ కు తరలివచ్చారు. అలాగే వైస్ చైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు (ఢిల్లీ), పాలకవర్గ సభ్యులు ఆయా గ్రామాల నుండి ఊరేగింపుగా సభా ప్రాంగణానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ. రమేష్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, మద్దాల సుబ్బారావు, నల్లా పవన్, నగరం ఏఎంసీ చైర్ పర్సన్ పెనుమాల లక్ష్మి, సొసైటీ చైర్మన్లు అరిగెల సూరిబాబు, అల్లాడి రవి, సుంకర గణపతి రావు, గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి, దాసరి వీర వెంకట సత్యనారాయణ, మైపాల తాతాజీ, కొర్లపాటి గోపి, గూడాల ఫణి, రవణం రాము, దొమ్మేటి సాయికృష్ణ, నాగాబత్తుల సుబ్బారావు, సలాది పుల్లయ్య నాయుడు, అరిగెల బలరామ్మూర్తి, సలాది బాబురావు, వస్కా శ్యామ్, సయ్యపరాజు సత్తిబాబు రాజు, కొప్పినీడి ఈశ్వరరావు, అడపా బాబ్జి, మేడిది శ్రీనివాసరావు, సుంకర నాయుడు, అరిగెల బుజ్జి, దిగుమర్తి చిట్టిబాబు, మట్టపర్తి భారతి తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి'వెంకన్న' అన్నదాన భవనం నిర్మాణానికి 1 లక్ష విరాళం

- స్వామివారి ఒక్క రోజు ఆదాయం రూ. 7.84, లక్షలు



**ఆత్రేయపురం , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
ప్రముఖ పుణ్యక్షేత్రం గా శోభి ల్లుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఏడువారాల పూర్తి అయిన భక్తులు స్వామివారికి అష్టోత్తరపూజలు, నిత్య కళ్యాణం లలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం మేలుకొలుపు ఐశ్వర్య లక్ష్మి హోమం గోపూజ అష్టోత్తర శతనామావళి నిత్య కళ్యాణం బాలభోగం నివేదన పవళింపు సేవ తదితర కార్యక్రమాలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి వారి దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మిస్తున్న వకుళమాత అన్నదాన భవనం నిర్మాణానికి. కైకలూరు జిల్లా, భైరవపట్నం చెందిన గాదిరాజు నారాయణరాజు , అరుణ దంపతులు వారి కుటుంబ సభ్యులు రూ. 1,01,116 లు, విరాళంగా అందించారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ డిప్యూటీ కమిషనర్ . కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు, ముదునూరి వెంకటరాజు, మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు, శ్రీ స్వామి వారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు. వివిధ సేవలద్వారా స్వామివారికి ఒక్కరోజు ఆదాయం రూ,7, 84,206 లు ఆదాయం వచ్చినట్లు దేవస్థానం అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా త్రాగునీరు, ఉచిత ప్రసాద వితరణ అన్నప్రసాదలను దేవస్థానం ఉప కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రధర రావు ఏర్పాట్లను చేశారు.



# ప్రజా హృదయాల్లో చిరస్మరణీయుడు పర్వత చిట్టిబాబు

**శంఖవరం , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
దివంగత నేత మాజీ శాసనసభ్యుడు టిడిపి జిల్లా అధ్యక్షుడు పర్వత సత్య నారాయణ మూర్తి (చిట్టిబాబు) నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమం కోసం పోరాడే వారని ప్రజా హృదయాల్లో చిరస్మరణీయ వ్యక్తి అని పర్వత సురేష్ పేర్కొన్నారు. చిట్టిబాబు జయంతిని పురస్కరించుకుని మండలం లోని కత్తిపూడి గ్రామంలో గల సితారామ జూనియర్ కళా శాల నందు చిట్టిబాబు విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా చిట్టిబాబు నిరంతరం ప్రజల కోసమే పోరాడే వారని నియోజక వర్గంలో ఎవరకి ఏ సమస్య వచ్చిన తమ సమస్య గా



తీసుకుని వెంటనే పరిష్కారానికి కృషి చేసే వారని, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి చిట్టిబాబు అని, నేటికి ఆయన చేసిన సేవలు నియోజక వర్గం అంతటా వ్యాపించి ఉన్నాయి అని కొనియాడారు. శాశన సభ్యుని స్థాయి నుండి జిల్లా అధ్యక్ష పదవి వరకు ఎదిగిన చిట్టిబాబు లేక పోవడం ప్రజలు జీర్ణించుకోలేనిదిని ,కల్మషం లేని వ్యక్తిగా నిస్వార్థ నాయకుడు గా ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి అని, నిరంతరం ప్రజా శ్రేయస్సే ధ్యేయం గా కృషి చేసే వారని తెలిపారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో , కత్తిపుడి టిడిపి నేతలు గాబు కృష్ణ, కేళంగి జనార్ధన్, కొయ్యా రమణ, తెలుగు యువత అధ్యక్షుడు గాబు శివ, సాధనాల లక్ష్మీబాబు, దేశలింక వెంకటరమణ, నక్కా శ్రీను, రౌతు శివ, దూది సూరిబాబు, శంఖవరం నేతలు బుర్రా వాసు, రౌతు శ్రీనివాస్ తదితరులు . పాల్గొన్నారు

# ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- సీనియర్ జర్నలిస్ట్ లకు సత్కారం



**అమలాపురం టౌన్ , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ 69వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు అమలాపురంలో ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా తొలుత ఏపీయూడబ్ల్యూజే పతాకాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.ఎన్.వి ప్రసాద్ ఎగురవేశారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు లను యూనియన్ సభ్యులు, నాయకులు ఘనంగా సత్కరించారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న బిజెపి నాయకులు పవన్



**అమలాపురం టౌన్ , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
అమలాపురం రూరల్ మండలం జనుపల్లి గ్రామంలో ఉన్న ఇస్కాన్ దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శనివారం ఉదయం నుంచి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ నేత నల్లా పవన్ ఆలయాన్ని సందర్శించి శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సామర్లకోట వ్యవసాయ మార్కెట్ కమిటీ బాధ్యతలు స్వీకరణ



**సామర్లకోట ,ఆగష్టు 17 , ( ప్రభాతవార్త )**
సామర్లకోట వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్త పాలకవర్గం ఆదివారం బాధ్యతలు చేపట్టింది. చైర్మన్ అందుగుల మణి కుమారి చక్రవర్తి, డైరెక్టర్ గా మల్లెపూడి గంగాధర్ బాధ్యతలు స్వీకరించారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప సహకారంతో ఈ పాలకవర్గం ఏర్పడింది. అందరి సహకారంతో మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని చైర్మన్ మణి కుమారి చక్రవర్తి తెలియజేశారు.

# రాజమండ్రిలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి లో ఏపీయూడబ్ల్యుజె 69వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఏపీయూడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు ఎం శ్రీరామ మూర్తి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా ప్రెస్ క్లబ్ వద్ద ఏపీయూడబ్ల్యూజే జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వర్ణాంధ్ర వృద్ధుల ఆశ్రమంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా వృద్ధులకు ఏపీయుడబ్ల్యుజే నాయకులు పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి స్వర్ణాంధ్ర వృద్ధుల ఆశ్రమం వ్యవస్థాపకులు గుబ్బల రాంబాబు మాట్లాడుతూ, జర్నలిస్టులు సమాజ శ్రేయస్సు కోరి పనిచేయాలని అన్నారు. శ్రీరామ్మూర్తి గారి ఆధ్వర్యంలో ఏపీయూడబ్ల్యూజే తరఫున ఇటువంటి సేవా కార్యక్రమాలు గతంలో అనేకం చేశారని గుర్తు చేశారు. సమాజంలో నిరాశ్రయులైన వారికి తమ సంస్థ అండగా నిలబడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు శ్రీరామమూర్తి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై ఏపీయూడబ్ల్యూజే నిత్యం పోరాడుతుందని చెప్పారు. జర్నలిస్టులు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించడంలో ఏపీయూడబ్ల్యూజే ఎప్పుడు ముందుంటుందని అన్నారు..
గత 68 ఏళ్ళు యూనియన్ అందిస్తున్న సేవలను శ్రీరామమూర్తి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు పాల్గొన్నారు.

# ఆలయ పునః ప్రతిష్ట శంఖుస్థాపన..పాల్గొన్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు



**కోనసీమ బ్యూరో (మండపేట ) ,ఆగష్టు 17 , ( ప్రభాతవార్త )**
మండపేట 12వ వార్డు సూర్యాపేటలో ఆదివారం ఉదయం శ్రీ బసవేశ్వర స్వామి ఆలయ పునః నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మెన్, మండపేట వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పాల్గొన్నారు. విశేష పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు శిరంగి శ్రీనివాస్, యంర్ర బుజ్జి, అముజూరి శ్రీను, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కపిలేశ్వరపురం గోదావరి లో వరద ఉధృతి..లంక గ్రామాల్లో ఆందోళన

**కోనసీమ బ్యూరో (కపిలేశ్వరపురం ) ,ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
కపిలేశ్వరపురం వద్ద గోదావరి వరద ఉధృతి పెరుగుతుంది. దీంతో లంక గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు పరిస్థితి నీ రామచంద్రపురం అర్ డి ఓ దేవరకొండ అఖిల, తహసిల్దార్ శ్రీనివాస్ లు పర్యవేక్షిస్తున్నారు. విఆర్ఓ లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు.

# కాకినాడలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 68వ వ్యవస్థాపక దినోత్సవం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఆగష్టు 17 , ( ప్రభాతవార్త ) :**
ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 68వ వ్యవస్థాపక దినోత్సవం కాకినాడలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం కాకినాడ రోడ్లు భవనాల అతిథి భవనంలోఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు అంజిబాబు, అధ్యక్షతన జరిగిన సమావేశంలోరాష్ట్ర ఉపాధ్యక్షులు స్వాతి ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సాంబశివరావు, శివన్నారాయణ హాజరయ్యారు. ముందుగా ఏపీయూడబ్ల్యూజే జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత్రికేయుల వృత్తి చాలా కష్టంతో కూడుకున్నదని అన్నారు. ఇలాంటి తరుణంలో ప్రస్తుతం కొత్తగా వచ్చిన పాత్రికేయుల వార్తల్లో స్పష్టతను కోల్పోతున్నారని తెలిపారు. ఇలాంటి వారికి సీనియర్ జర్నలిస్టుల ద్వారా శిక్షణ ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. దేశంలోనే అతిపెద్ద యూనియన్ గా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భవించి పాత్రికేయుల సమస్యలపై నిరంతర పోరాటం చేయడాన్ని అభినందించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వాతి ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ఎక్కువ సభ్యత్వం గల యూనియన్ ఏపీడబ్ల్యూజే అని తెలిపారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం చూపుతోందన్నారు. క్రమశిక్షణ గల ఈ యూనియన్ లో ఎంతోమంది సీనియర్లు యూనియన్ ద్వారా సేవలు అందిస్తున్నారని స్పష్టం చేశారు. ప్రింట్, ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు అంజిబాబు, సాంబశివరావు, శివన్నారాయణ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న జర్నలిస్టుల సమస్యలపై స్పందించి యూనియన్ అండగా నిలబడిందని తెలిపారు. త్వరలో యూనియన్ భవనాన్ని కూడా నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. యూనియన్ ద్వారా అక్రిడేషన్ కమిటీలో ఎలక్ట్రానిక్ మీడియా నుండి దుర్రాని, ప్రింట్ మీడియా నుండి శివన్నారాయణ రెడ్డిని జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ప్రకటించింది. అనంతరం నూతనంగా నియమితులైన రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వాతి ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు యాదగిరి పరశురామ్, యనమదల రాజేష్ లను అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చేతుల మీదుగాఘనంగా సత్కరించారు. అలాగే గాంధీ నగర్ లో ఉన్న జనావళి వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps